అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 8-10-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 277 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00

ఇదే మన తెలంగాణ



అన్ని వర్గాలకూ సమాన అవకాశాలతో మారుతున్న తెలంగాణ జీవన చిత్రం

ఇదే మన తెలంగాణ



మాతా, శిశు సంక్షేమమే ధ్యేయం

కేసీఆర్ కిట్ & కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

- రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం కోసం రూపొందించిన పథకాలు
- కేసీఆర్ కిట్ పథకం కింద శిశువుకు అవసరమైన 14 వస్తువులతో పాటు, ఆడబిడ్డ పుడితే రూ. 13 వేలు, మగబిడ్డ పుడితే రూ. 12 వేలు ఆర్థిక సాయం
- గర్భిణుల్లో రక్తహీనత నివారించేందుకు రూపొందించిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ద్వారా 6.84 లక్షల మంది గర్భిణులకు లబ్ధి
- కేసీఆర్ కిట్ పథకం ద్వారా 13.91 లక్షల మంది మహిళలకు లబ్ధి



దళితుల స్వావలంబన, సమగ్రాభివృద్ధి

దళితబంధు

- రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకం - దళితబంధు
- దళిత కుటుంబాలకు రూ. 10 లక్షల మూలధన సహాయం
- ఎరువులు, మెడికల్, మద్యం షాపుల లైసెన్సులలో దళితులకు 10% కేటాయింపు
- సరైన వ్యాపారాన్ని ఎంచుకోవడంలోనూ, వ్యాపార నిర్వహణలోనూ మార్గదర్శనం



నిస్సహాయులకు కనీస జీవన భద్రత

ఆసరా పెన్షన్లు

- నెలవారీ పెన్షన్లతో పేదలందరికి గౌరవప్రదంగా బ్రతికే అవకాశం
- దివ్యాంగులకు రూ. 4,016 పెన్షన్
- వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత, గీత కార్మికులు, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తులకు రూ. 2,016 పెన్షన్లు
- 43 లక్షల మందికి లబ్ధి చేకూర్చుతున్న ఆసరా పెన్షన్లు



పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ప్రభుత్వ కానుక

కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్


- నిరుపేద కుటుంబాలలోని ఆడబిడ్డల పెండ్లి ఖర్చులకు గాను రూ. 1,00,116 ఆర్థిక సాయం
- నేరుగా పెండ్లి కూతురు తల్లి బ్యాంక్ అకౌంట్లో జమ
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుతో తగ్గిన బాల్య వివాహాలు
- 12.7 లక్షల కుటుంబాలకు లబ్ధి



వైద్య విద్యలో విప్లవం

జిల్లాకో మెడికల్ కాలేజీ

- దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల
- రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మెడికల్ కాలేజీలు 26. వచ్చే విద్యా సంవత్సరానికి (2024) మరో 8 కాలేజీల మంజూరు
- 2014 సంవత్సరంతో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగిన మెడికల్ సీట్ల సంఖ్య
- ప్రతి సంవత్సరం పదివేల మంది కొత్త డాక్టర్లు
- ప్రతి లక్ష జనాభాకు దేశంలోనే అత్యధికంగా 22 ఎంబీబీఎస్ సీట్లు





భిన్నత్వంలో ఏకత్వం తెలంగాణ తత్వం

సమ్మిళిత సంస్కృతి

- సర్వమతాలకు సముచిత గౌరవం - బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భంగా ప్రభుత్వ కానుకలు
- ఆధ్యాత్మిక దివ్య క్షేత్రంగా యాదాద్రి పునర్నిర్మాణం
- రాష్ట్ర అధికారిక పండుగలుగా బోనాలు, సమ్మక్క-సారలమ్మ జాతర
- విశిష్టమైన తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, అభ్యున్నతే ధ్యేయంగా వివిధ కార్యక్రమాలు



అణగారిన వర్గాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

టీ ప్రైడ్ (తెలంగాణ స్టేట్ ప్రోగ్రాం ఫర్ ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్స్)

- షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలు, మహిళలు, దివ్యాంగుల నుంచి పారిశ్రామిక వేత్తల ప్రాతినిధ్యాన్ని పెంచడమే లక్ష్యం
- 28,184 SC యాజమాన్య యూనిట్లకు రూ. 1,381.8 కోట్లతో రాయితీలు
- 31,057 ST యాజమాన్య యూనిట్లకు రూ. 1,448.33 కోట్లతో రాయితీలు
- 2,104 దివ్యాంగ యాజమాన్య యూనిట్లకు రూ. 114.64 కోట్లతో రాయితీలు



నిరుపేదల చెంతకే మెరుగైన వైద్యసేవలు

కంటి వెలుగు
బస్తీ దవాఖానలు మరియు పల్లె దవాఖానాలు

- 1.5 కోట్ల మంది ప్రజలకు కంటి పరీక్షలు జరిపి 39 లక్షల కళ్లద్దాలు పంపిణీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- అన్ని ప్రాథమిక వైద్య సదుపాయాలతో 500 బస్తీ దవాఖానాలు మరియు 3,206 పల్లె దవాఖానాలు
- ఉచితంగా మందులు, డాక్టర్ కన్సల్టేషన్, 134 రోగనిర్ధారణ పరీక్షలు మరియు టెలిమెడిసిన్ సేవలు



బడుగు బలహీనవర్గాల సొంతింటి కల సాకారం

డబుల్ బెడ్‌రూం ఇండ్లు

- నిరుపేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- GHMC పరిధిలో లక్షకు పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం
- పారదర్శకంగా, నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక
- దేశంలోనే అతిపెద్ద మురికివాడల పునరాభివృద్ధి కార్యక్రమాలలో ఒకటి



సమున్నతంగా గిరిజనుల ఆత్మగౌరవం

గిరిజన సంక్షేమం

- దశాబ్దాల సమస్యకు పరిష్కారం కల్పిస్తూ పోడు భూములకు పట్టాలు
- ఎస్టీ రిజర్వేషన్ 10 శాతానికి పెంపు
- హైదరాబాద్ నడి బొడ్డున కుమ్రం భీం, సంత్ సేవాలాల్ భవనాల నిర్మాణం
- చారిత్రాత్మక జోడేఘాట్ గ్రామంలో కుమ్రం భీం మెమోరియల్ మరియు ట్రైబల్ మ్యూజియం
- ఎస్టీలకు కేటాయించిన 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో గిరిజన సంక్షేమ భవనాలు మంజూరు

జారీ చేసినవారు స్పెషల్ కమిషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 8-10-2023
సంపుటి : 9 | సంచిక : 277 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00

గాజాపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు
198 మంది పాలస్తీనీయుల మృతి



- 1675 మందికి గాయాలు
- దేశం యుద్ధంలో ఉంది : నెతన్యాహు
- తమను తాము రక్షించుకునే హక్కు పాలస్తీనీయులకు ఉంది : అబ్బాస్

రమల్లా: ఇజ్రాయిల్ పాలస్తీనాపై మరోసారి భీకర దాడులకు తెగబడింది. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ 'ఆపరేషన్ అల్ అక్సా' పేరుతో ...6లో



కమీషన్ ఇవ్వలేదని
రోడ్డు తవ్వేశాడు
- యూపీలో బీజేపీ ఎమ్మెల్యే అనుచరుడి నిర్వాకం

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో ప్రజా పనుల శాఖ వేసిన అర కిలోమీటరు రోడ్డును బీజేపీ ఎమ్మెల్యే అనుచరుడొకడు బుల్‌డోజర్లతో నామరూపాలు లేకుండా తవ్వించేశాడు. షాజహాన్‌పూర్-బుదౌన్‌లను కలిపే ఈ రోడ్డును కత్రా బీజేపీ ఎమ్మెల్యే వీర్ విక్రమ్ సింగ్ అనుచరుడు 15-20 మంది గుర్తు తెలియని వ్యక్తులు, బుల్‌డోజర్లతో వచ్చి ధ్వంసం ...15లో



బీహార్ తరహాలో
కులగణన
- రాజస్థాన్ సీఎం గెహ్లోట్ 15లో

23నే దసరా సెలవు
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
దసరా పండుగ సెలవును ఈనెల 24న కాకుండా 23వ తేదీకి రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. దసరా మరుసటి రోజు ఈనెల 24న సాధారణ ...15లో

పిల్లలను అడ్డంపెట్టుకుని
రాజకీయాలా?



- సీఎం అల్పాహారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి
- మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సీఎం కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని టీపీసీసీ చీఫ్, ఎంపీ రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ...15లో

భయంతో బతుకుతున్నారు
మోడీ పాలనలో మైనార్టీలపై వివక్ష

ప్రధాని మోడీ పాలనలో మైనార్టీలపై వివక్ష కొనసాగుతున్నదని కేంద్ర మాజీ మంత్రి పి చిదంబరం ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టియన్లు, ముస్లింలు, సిక్కులు భయాందోళనలలో బతుకుతున్నారని చెప్పారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై 2900 మతపరమైన ఘర్షణలు జరిగాయని తెలిపారు. వాటిని గురించి సీఎం కేసీఆర్ ఏనాడూ మాట్లాడలేదని విమర్శించారు. శనివారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో కాంగ్రెస్ క్రిస్టియన్ విభాగం నిర్వహించిన క్రిస్టియన్ హక్కుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



దేశంలో 2900 మత ఘర్షణలు
- సీఎం కేసీఆర్ మైనార్టీలపై దాడులను ఖండించలేదు
- కేంద్ర మాజీ మంత్రి చిదంబరం
- ప్రభుత్వాన్ని చూసి ప్రజలు భయపడే స్థితి దాపురించింది : రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్
తెలంగాణ రాష్ట్రంలో మార్పు రాబోతున్నదని కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ ప్రజల భాష తెలియకపోవచ్చుకానీ వారి బాధలు అర్థమవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. కానీ కాంగ్రెస్‌ను ఎన్నుకోకుండా వేరే పార్టీని ఎన్నుకున్నారని గుర్తు చేశారు. ఆనాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే, తెలంగాణ అభివృద్ధి మరోలా ఉండేదని చెప్పారు. చాలా మంది కాంగ్రెస్ రాలేదని బాధపడుతున్నారని చెప్పారు. ఇటీవల సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా నిర్వహించిన విజయభేరి సభే అందుకు నిదర్శనమన్నారు. ఆ ర్యాలీలో 40 నుంచి 45 శాతంమంది యువత పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగం 8శాతానికి పెరిగిపోయిందన్నారు. ఉన్నతస్థాయి విద్యనభ్యసించిన 40 శాతం మందికి ఉపాధి లేదన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా ధరలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆహారభద్రత కరువైందని చెప్పారు. ధరల పెరుగుదలతో పేదలు ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. సంపాదించినదంతా అప్పులు చెల్లించడానికే సరిపోతుందన్నారు. భారతదేశంలో మత స్వేచ్ఛ లేదంటూ అమెరికాకు చెందిన ఓ సంస్థ ఆందోళన వ్యక్తం చేసినట్టు పేర్కొన్నారు. క్రిస్టియన్ సంస్థలు పేద ప్రజల విద్య వైద్యం ...15లో



కామారెడ్డిలో
కేసీఆర్ గెలుపు ఖాయం
విభేదాలు పక్కన పెట్టి పనిచేయండి
- ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయండి : బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం

నవతెలంగాణ-కామారెడ్డి
రాష్ట్రంలో ఏ పార్టీ ప్రకటించక ముందే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిందని, ముఖ్యంగా కామారెడ్డి నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేస్తుండటంతో దేశం చూపు కామారెడ్డి వైపు నిలిచిందని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి శనివారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, విప్ గంపగోవర్ధన్, ఎంపీ బీబీపాటిల్‌తో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విభేదాలు పక్కన పెట్టి బీఆర్ఎస్ పథకాలపై ఇంటింటి ప్రచారం చేయాలని సూచించారు. ఇప్పటివరకు ప్రజలకు పంపిణీ చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, జీవన భృతి, రైతుబంధు తదితర పథకాలు తీసుకుంటున్న ప్రజలకు వాటిపై ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచి వారికి అర్థమయ్యే విధంగా చెప్పి లక్ష ఓట్ల మెజార్టీ సాధించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో 26 బూత్‌లు ఉన్నాయని, ఆయా బూత్‌లలో ప్రతి గ్రామంలో సోషల్ మీడియా గ్రామ కోఆర్డినేటర్‌ను నియమించాలని తెలిపారు. సీఎం కేసీఆర్ పంపించే వాయిస్ మెసేజ్‌లు సైతం ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తి వినేలా చూడాలన్నారు. విప్ గంపగోవర్ధన్ కోరిక మేరకే సీఎం కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నాయకుడైనా పదవుల కోసం కొట్లాడుతారని కానీ నియోజకవర్గ అభివృద్ధి కోసమే తన సీటును వదులుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో కేసీఆర్ గెలుపు ఖాయమని, కేవలం అత్యధిక మెజారిటీ కోసమే మనం పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. సీఎం కేసీఆర్ గెలుస్తారనడానికి వివిధ గ్రామాల్లో చేసిన ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనమన్నారు. ప్రస్తుతం కేసీఆర్‌పై విమర్శలు చేస్తున్న షబ్బీర్ అలీ.. 2004 ఎన్నికల ...15లో

కాంగ్రెస్ డకౌట్..బీజేపీ రనౌట్..
ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో



- నడ్డా నడ్డి విరిచే ప్రణాళిక ఉంది
- దానిపైనే సీఎం సుదీర్ఘ సమాలోచనలు
- మంచిర్యాల జిల్లా పర్యటనలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ- హాజీపూర్, చెన్నూర్
బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నడ్డి విరిచే ఎన్నికల ప్రణాళిక మా దగ్గర ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉంటుందని చెప్పారు. దానిపైనే సీఎం కేసీఆర్ సుదీర్ఘ ...15లో



బీజేపీ కూటమిని
ఓడించడమే లక్ష్యం
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ-ఖమ్మం
దేశవ్యాప్తంగా రానున్న ఎన్నికల్లో బీజేపీ దాని కూటమి పార్టీలను ఓడించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తమ వైఖరిని స్పష్టంచేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశానికి తమ్మినేని హాజరై మాట్లాడారు. దేశంలో కచ్చితంగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, దానికి కారణం బీజేపీ అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలేనని అన్నారు. రాష్ట్రంలో కూడా ఇండియా కూటమిగానే పని చేస్తామని, కలిసి వచ్చే పార్టీలతో ఎన్నికల్లో ముందుకు పోతామని తెలిపారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించిన ...15లో

న్యూస్‌క్లిక్ పారదర్శకం
అమెరికన్ సంస్థ డబ్ల్యూఎంహెచ్ స్పష్టం



న్యూఢిల్లీ :న్యూస్‌క్లిక్‌లో పెట్టుబడులు, లావాదేవీలన్నీ చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉన్నాయని అమెరికన్ సంస్థ వరల్డ్‌వైడ్ మీడియా హోల్డింగ్స్ (డబ్ల్యూఎంహెచ్) పేర్కొంది. డబ్ల్యూఎంహెచ్‌ని పీపుల్స్ సపోర్ట్ ఫౌండేషన్ నియంత్రిస్తుంది. పీపుల్-సెంట్రిక్ జర్నలిజాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో న్యూస్‌క్లిక్‌లో పెట్టుబడులు పెట్టినట్టు డబ్ల్యూఎంహెచ్ మేనేజర్, అమెరికన్ లాయర్ జాసన్ ఫెచర్ ఒక ప్రకటనలో తెలిపారు. న్యూస్‌క్లిక్ జర్నలిజం శైలిపై ఆసక్తి కనబరిచిన తర్వాత 2017లో పెట్టుబడి ప్రక్రియ ప్రారంభమైందని ఫెచర్ వివరించారు. న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థా 'ఆలోచనలు'తో ఏకీభవిస్తున్నామనీ, ఆయనతో చర్చించామని అన్నారు. ఒక సంవత్సరం పాటు సంప్రదింపులు, నియంత్రణ ప్రక్రియ తరువాత, పెట్టుబడిదారులు చివరకు అంగీకరించారని అన్నారు. న్యూస్‌క్లిక్‌కు మీడియా పనిపై ఎలాంటి సలహా ఇవ్వలేదని పేర్కొన్నారు. 2021లో ఈడీ, డీఆర్ఐ, ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగం న్యూస్‌క్లిక్ పై దాడులు నిర్వహించాయనీ, ఈ ఏజెన్సీలు కోరిన విధంగా డబ్ల్యూఎంహెచ్ పెట్టుబడి సమాచారాన్ని అందించిందని తెలిపారు. డబ్ల్యూఎంహెచ్ ఏ రాజకీయ పార్టీ, ప్రభుత్వం, వారి ప్రతినిధుల నుంచి ఎటువంటి డబ్బును స్వీకరించలేదని తెలిపారు. ఇప్పుడు 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన తప్పుడు ...15లో

చైనా నిధులు అబద్ధం
- ఢిల్లీ పోలీసుల ఆరోపణలు నిరాధారం
- ఎఫ్ఐఆర్ లోని అంశాలను ఖండించిన న్యూస్‌క్లిక్


NEWSCLICK

న్యూఢిల్లీ : భారత్ వ్యతిరేక ప్రచారం కోసం, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీ మొత్తాల్లో నిధులు వచ్చాయంటూ ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ ఖండించింది. ఢిల్లీ పోలీసుల నమోదు చేసిన ...6లో

తాండూర్ వార్
పట్నం వర్సెస్ పైలెట్
- బీఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు
- పట్టుకోసం పైలెట్ ప్రయత్నాలు
- పైలెట్‌కు చెక్ పెట్టేందుకు పట్నం వర్గీయుల వ్యూహాలు







నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో అంతర్గత వార్ కొనసాగుతోంది. గతంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మధ్య నిత్యం ఓ యుద్ధమే జరిగేది. అయితే దీనిపై అధిష్టానం జోక్యం చేసుకుని ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చింది. కానీ అంతర్గతంగా వీరి మధ్య వార్ కొనసాగుతూనే ఉంది. పైలెట్‌కు మళ్లీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో వారి మధ్య అంతర్గత విభేదాలు మళ్లీ మొదలయ్యాయి. అధిష్టానం జోక్యం చేసుకుని ఎమ్మెల్సీ పట్నంను బుజ్జగించేందుకు మంత్రి పదవి కట్టబెట్టింది. దాంతో ఇరువురు నేతలు కలిసిపోయి పార్టీ కోసం పనిచేస్తున్నట్టు బహిరంగంగా కనిపిస్తున్నా వాస్తవం మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. పైలెట్‌కు టికెట్ కేటాయించడాన్ని పట్నం అనుచరులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో పైలెట్ గెలిస్తే తమ నాయకుడు పట్నం రాజకీయ భవిష్యత్తు అంధకారమే అవుతుందని ఆందోళన చెందుతున్నారు. దాంతో అధిష్టానం ఆదేశాలను ధిక్కరిస్తూ పైలెట్‌ను ఓడించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.

ఉమ్మడి రంగారెడ్డి బీఆర్ఎస్‌లో రోజురోజుకు రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎలాంటి గ్రూపు రాజకీయాలు ఉండకుండా జాగ్రత్త పడాలని బీఆర్ఎస్ అధిష్టానం వేసిన ఎత్తుగడలు ఫలించడం లేదు. అధిష్టానం ఎన్నిచెప్పినా తమ రాజకీయ స్వావలంబన కోసమే లీడర్లు వెంపర్లాడుతున్నారు. తాండూరు నియోజకవర్గాన్ని మరోసారి కైవసం చేసుకోవడానికి బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకుంది. పట్నం మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి అసెంబ్లీ టికెట్ కేటాయించింది. దీనికి పట్నం సైతం సై అన్నప్పటికీ.. క్యాడర్ మాత్రం పట్నంకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మున్నాళ్ల ముచ్చటగా ఉన్న మంత్రి పదవి చూసుకుంటే.. రాజకీయ భవిష్యత్తు లేకుండా పోయే ప్రమాదం ఉందని పట్నం అనుచరులు ఆందోళన చెందుతున్నారు.

పట్నం మహేందర్‌రెడ్డి తాండూరు అసెంబ్లీ నుంచి మూడు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. ఆయనకు రాజకీయ బిక్షపెట్టింది తాండూరు ప్రజలే. 1994, 2009, 2014లో తాండూరుకు ప్రాతినిధ్యం వహించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నంపై కాంగ్రెస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి విజయం సాధించారు. తరువాత పైలెట్ గులాబీ గూటికి చేరారు. దాంతో పట్నం, పైలెట్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా వివాదాలు కొనసాగాయి. నిత్యం ఇరుగ్రూపుల మధ్య విభేధాలతో వార్తల్లో నిలిచేవారు. దీనికి చెక్ పెట్టేందుకు అధిష్టానం రంగంలోకి దిగి ...15లో

ఇక ఆర్‌బీఐలోనే
రూ.2వేల నోట్ల మార్పిడి
బ్యాంక్‌ల్లో ముగిసిన గడువు



న్యూఢిల్లీ : బ్యాంక్‌ల్లో రూ.2,000 నోట్ల మార్పిడికి శనివారంతో గడువు ముగిసింది. ఇకపై ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోనే పెద్ద నోట్ల మార్పిడికి అవకాశం ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. ఇంకా మార్కెట్‌లో రూ.12వేల కోట్ల విలువ చేసే రూ.2,000 నోట్లు చెలామణిలో ఉన్నాయి. అవి ఇంకా బ్యాంకులకు చేరలేదు. తొలుత సెప్టెంబర్ 30 వరకూ రూ.2000 నోట్ మార్పిడి లేదా డిపాజిట్‌కు అవకాశం ఇచ్చిన రిజర్వ్ బ్యాంక్ తర్వాత ఆ గడువును ఈ నెల అక్టోబర్ ఏడో తేది వరకు పొడిగించింది. సోమవారం నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద మాత్రమే మార్చుకునేందుకు వీలు ఉంది. దేశ వ్యాప్తంగా ఆర్‌బీఐకి 19 ప్రాంతీయ కార్యాలయాల్లో ఒకేసారి రూ.20 వేల వరకూ డిపాజిట్ లేదా మార్పిడి చేసుకోవచ్చు. వీలు కాని వారు పోస్టాఫీసుల ద్వారా కూడా ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు రూ.2000 నోట్లు పంపడానికి వీలు కల్పించింది. అనంతరం ఆ మొత్తం ఖాతాదారుల బ్యాంక్ ఎకౌంట్‌లో డిపాజిట్ అవుతుంది. ఇప్పటి వరకూ 96 శాతం రూ.2000 నోట్లు ఆర్‌బీఐకి తిరిగి వచ్చాయి.



ఏజెన్సీ విధానం
రద్దు చేయాలి
ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి
- ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి
- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
- నిరవధిక సమ్మెలోకి 104 ఉద్యోగులు
- మహాధర్నాలో నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
104 ఎఫ్‌డీహెచ్ఎస్ ఉద్యోగులకు వేతనాలను చెల్లించటంలో ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా చెల్లించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ-సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి వి.విజయ్ వర్ధన్ రాజు, ఆదిలాబాద్ 104 నాయకులు వెంకన్న అధ్యక్షతన శనివారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ డిమాండ్ల సాధనకు శాంతియుతంగా వినతిపత్రాల సమర్పణ, దశల వారీగా పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన కరువైందని ...15లో



'ఇంటి పనుల కోసమే ఇల్లాలు. భార్య భర్తను సుఖపెట్టాలి. ఆమె అవసరాలు భర్త తీర్చాలి.' అని ఈ దేశపు అరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ బహిరంగంగానే సెలవిచ్చారు. ఇక స్త్రీ, పురుషులు సమానం కాదు, దేవుడు ఇద్దర్నీ సమానంగా సృష్టించలేదని, స్త్రీ, పురుషుడు సృష్టించిన సమాజానికి లోబడి ఉండాలని అఫ్ఘనిస్తాన్ విద్యాశాఖ మంత్రి ప్రకటించినదీ భగవత్‌కు సరిపోలుతున్నది. ఇరాన్‌లోనూ అంతే. మహిళను పురుషులకు సేవచేసే బానిసగా చూడటమే మతవాదుల భావజాలం. మన ఏలికల భావజాలమూ ఆ కుదురు నుండి వచ్చినదే కావటం ఆందోళన కలిగించే అంశం. ఇలాంటి ఆలోచనాపరులు స్త్రీలకోసం అది చేశాం ఇది చేశాం అని ప్రచారాలు చేస్తుండటం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ కపట వ్యూహాలను పసికట్టవలసిన అవసరం వుంది.

ఆమె ఒక చైతన్యం!

సంపాదకీయం

ఆధునిక వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడయినా సరే, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కోరుకుంటుంది. అది పెట్టుబడి దారీ వ్యవస్థా విధానంలోనూ వ్యాపార స్వేచ్ఛతో పాటు మనుషులకు స్వేచ్ఛ ఉండాలనే అంటుంది. స్వేచ్ఛా సమానత్వాలు నేటి ప్రపంచపు నినాదాలు. సమస్యలు కూడా. ఇప్పటికీ ప్రపంచంలో మానవ హక్కు లకు, స్వేచ్ఛా సమానత్వాలకు బోలెడన్ని ఆటంకాలు, అవరోధాలు కలుగుతూనే వున్నాయి. మరీ ముఖ్యంగా స్త్రీల హక్కులను, సమానత్వాన్ని నిరాకరిస్తూనే వున్నారు. మతం ఆధారంగా వారిని అణిచివేయడం, హద్దులు గీయటం, ఆంక్షలు విధించడం కొనసాగుతూనే వుంది. అందుకు ప్రతిఘటనా వెల్లువెత్తుతూనే వుంది. ఇప్పుడా ప్రతిఘటనా పతాకకు ప్రపంచ శాంతి పురస్కారం అందింది. 'ఆధునిక స్త్రీ చరిత్రను పునర్లిఖిస్తుంది' అన్న గురజాడ భావాన్ని నిజం చేస్తూనే వున్నారు నేటి మహిళలు. కొరడాలతో కొట్టి శిక్షించినా, ఎన్నిసార్లు నిర్బంధాలకు గురిచేసినా, శిక్షలు పడినా, ముప్పయేండ్లుగా జైలులో గడిపినా, నేటికీ జైళ్లోనే వున్న నర్గిస్ మొహమ్మది మానవ హక్కుల కోసం, మహిళా హక్కుల కోసం నినదిస్తూనే వుంది. ఆమె విదేశీ ప్రయాణాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసినా తన సొంత దేశం ఇరాన్ భూభాగాన్నీ వదిలిపోనని ప్రకటించిన ఆ దేశభక్తి ఆమెది. ప్రపంచంలోని మతాలలో పితృస్వామిక రాజ్య నిర్బంధానికి గురవుతున్న మహిళలందరికీ ఆమె పోరాటం గొప్ప స్ఫూర్తి. చైతన్యపూరిత ప్రేరణ. ఆమెకు నోబెల్‌శాంతి బహుమతి రావడం మహిళా ఉద్యమాలకు కొండంత బలం.

'ప్రభుత్వం నన్ను ఎంత అణగదొక్కాలని చూస్తే, ఎంతగా శిక్షిస్తే నాలో పోరాటస్ఫూర్తి అంతకంతకూ పెరుగుతుంది. దేశంలో మహిళలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే వరకు ఈ పోరాటం ఆగదు' అని చెప్పే ఇరాన్ దేశ మహిళా ఉద్యమకారిణి నర్గిస్ అత్యంత సాహసవంతురాలు. 'వుమన్ లైఫ్ ఫ్రీడమ్' అనే ఆమె ఆలోచనని, 1979 నుండి అధికారంలో వున్న ఇరాన్ మత ప్రభుత్వం నియంత్రించలేకపోయింది. 2022లో కుర్దిష్ అమ్మాయి మసాజినా అమిని, ఇరాన్ మోరల్ పోలిసింగ్‌కు బలైపోయినప్పుడు, ఇరాన్ మహిళలు రోడ్డు మీదకు వచ్చి జుట్టు కత్తిరించుకుని చేసిన ఆందోళనకు నర్గిస్ పోరాటం ప్రేరణ. ఆ పోరాటంలో 500 మంది మహిళలు చనిపోగా ఇరవై వేల మంది జైలు పాలయ్యారు. అయినా పోరాడుతూనే వున్నారు. ప్రపంచవ్యాపితంగా ఏ మతంలో అయినా, ఆ మత నియమాల పేరుతో మహిళలపై చేసే అణిచివేతను ఎదిరించి పోరాడే మహిళలందరికీ దక్కిన గౌరవంగానే ఈ బహుమతిని భావించాలి. నర్గిస్ మొహమ్మది ఇంజనీరింగు చదివినా జర్నలిస్టుగా పనిచేస్తూ, మానవ హక్కుల కోసం పోరాడుతున్నారు. జైళ్లోంచే పత్రికలకు వ్యాసాలు రాశారు. ఇప్పుడు ఆమెను జైళ్లోనే పెట్టి ఉంచింది అక్కడి మితవాద ప్రభుత్వం. మన దేశంలో కూడా అదే జరుగుతోంది. నిజాలు వెలికితీస్తూ, ప్రభుత్వ అసంబద్ధ విధానాలను బయట పెట్టే ప్రయత్నం చేస్తున్న ప్రముఖ జర్నలిస్టు ప్రబీర్ పురకాయస్తతో పాటు అనేకమందిని తప్పుడు ఆరోపణలతో జైళ్లో పెట్టింది ఇక్కడి ప్రభుత్వం కూడా. హక్కుల కార్యకర్తలనూ నిర్బంధాలకు గురిచేస్తోంది. అందుకే స్వేచ్ఛ కోసం పోరాటం అనివార్యమవుతోంది.

ప్రపంచంలోని ఏ మతమయినా స్త్రీలకు సమానత్వాన్ని, స్వేచ్ఛను నిరాకరిస్తూనే వున్నది. అది ఇరాన్‌లో అయినా, ఇండియాలో అయినా, అఫ్ఘనిస్తాన్ అయినా వారి భావాలన్నీ మహిళను హీనంగా చూడటమే. 'ఇంటి పనుల కోసమే ఇల్లాలు. భార్య భర్తను సుఖపెట్టాలి. ఆమె అవసరాలు భర్త తీర్చాలి.' అని ఈ దేశపు అరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ బహిరంగంగానే సెలవిచ్చారు. ఇక స్త్రీ, పురుషులు సమానం కాదు, దేవుడు ఇద్దర్నీ సమానంగా సృష్టించలేదని, స్త్రీ, పురుషుడు సృష్టించిన సమాజానికి లోబడి ఉండాలని అఫ్ఘనిస్తాన్ విద్యాశాఖ మంత్రి ప్రకటించినదీ భగవత్‌కు సరిపోలుతున్నది. ఇరాన్‌లోనూ అంతే. మహిళను పురుషులకు సేవచేసే బానిసగా చూడటమే మతవాదుల భావజాలం. మన ఏలికల భావజాలమూ ఆ కుదురు నుండి వచ్చినదే కావటం ఆందోళన కలిగించే అంశం. ఇలాంటి ఆలోచనాపరులు స్త్రీలకోసం అది చేశాం ఇది చేశాం అని ప్రచారాలు చేస్తుండటం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ కపట వ్యూహాలను పసికట్టవలసిన అవసరం వుంది. ఎక్కడ తిరోగమనవాదులు అధికారంలోకి వస్తారో అక్కడల్లా హక్కులు, స్వేచ్ఛ హరించబడుతూనే వుంటుంది. ఇప్పుడు ఇరాన్‌లోనూ ఇండియాలోనూ ఈ రకమైన నిర్బంధమే కొనసాగుతున్నది. ఇలాంటి సంకెళ్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడాల్సిందేనని నర్గిస్ మొహమ్మది చెప్పిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. ఆమె పోరాటానికి జేజేలు. ■

తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ చెలగాటాలు

ఉదర పోషణార్థం బహుకృత వేషధారణం అన్నట్టుగానే రాజకీయాధికారం ఆధిపత్యం కోసం కేంద్రంలోని బీజేపీ ఎన్‌డిఎ ప్రభుత్వ అధినేత మోడీ, ఆయన మద్దతుదారులు వేస్తున్న వేషాలు తెలుగు రాష్ట్రాల్లో రసవత్తర ఘట్టానికి తెరతీశాయి. వచ్చే ఎన్నికల నాటికి ఎలాగోలా ప్రత్యక్ష పరోక్ష మద్దతుదారులను పెంచుకోవాలన్న బీజేపీ కూట మిలో ఇంతవరకూ ఒక్కరైనా చెప్పుకోదగిన భాగస్వాములు చేరింది లేదు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనలో దాన్నే తిరగేసి చెబుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్‌డిఎలో చేరతానన్నా, తాను నిరాకరించానని సెలవిచ్చారు. ఒకదశలో మోడీ విధానాలపై విరుచుకుపడిన కేసీఆర్ ఇటీవల మౌనం దాల్చడంతో బీజేపీ బీఆర్‌ఎస్‌లు మళ్లీ దగ్గరయ్యాయా? అనే సందేహాలు పెరిగిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు మరింత గజిబిజికి కారణమైనాయి. మోడీ మాటలను మంత్రి కేటీఆర్ తీవ్రంగా ఖండించగా ఆ రెండు పార్టీలదీ ఫెవికాల్ బంధమని టీపీపీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నిజానికి టీబీజేపీ మాజీ అధ్యక్షుడు ప్రస్తుత ఎంపీ కె.లక్ష్మణ్ 2018లో స్వయంగా తమతో పొత్తు కోసం వచ్చారని కేటీఆర్ వెల్లడించారు. ఏది ఎంత నిజమైనా ఈ రెండూ బయటవారికి తెలియని విషయాలే. పార దర్శకత లేని పాలకపార్టీల వ్యూహాలు, అవకాశవాదాలు ఎలా వుంటాయో ఈ ఉదంతాలు వెల్లడి చేశాయి. మోడీ ఒకనాటి రహస్యాన్ని బయటపెట్టి కేసీఆర్‌ను ఇరకాటంలో నెట్టారని ఒక కథనమైతే కేవలం అభూత కల్పనలతో గందరగోళం కోసం విఫలయత్నం చేశారని మరో అభిప్రాయం వినిపిస్తున్నది. బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య లేదా ఎన్‌డిఎ ఇండియాల మధ్య సమదూరం పాటిస్తామని కేసీఆర్ చెప్పిన సంగతి తెలిసిందే. బీఆర్‌ఎస్‌గా మార్చిన తర్వాత దేశవ్యాపితంగా ప్రత్యామ్నాయం తీసుకొస్తామని కూడా ఆయన అన్నారు. అయితే తాము ప్రస్తుతానికి మహారాష్ట్రలో మాత్రమే పోటీ చేస్తామని ఇటీవల కేటీఆర్ స్పష్టీకరించారు. బీఆర్‌ఎస్ నేస్తంగా వున్న మజ్లిస్ ఒవైసీ కూడా మూడో ఫ్రంట్ కేసీఆర్ నాయకత్వాన ఏర్పడాలని పిలుపు నిచ్చారు. ఇలాంటి తరుణంలో మోడీ మాటలు మరింత వేడిని పెంచాయి. ప్రస్తుతం ఛాతీలో సెకండరీ ఇన్‌ఫెక్షన్‌తో అస్వస్థులుగా వున్న కేసీఆర్ తర్వాతనైనా సమాధానం ఇస్తారేమో చూడ వలసి వుంటుంది. ఈ లోగా వచ్చిన ఎన్నికల సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వుండగా బీజేపీ నేతలు మాత్రం తమకు అనుకూలంగా వుంటాయనీ హంగ్ సభలో బీజేపీనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రక టించారు. బీజేపీకి సంబంధించిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా కొందరు ప్రధాని సభనే బహిష్క రించారు. దాంతో అలిగిన వారికి పదవులు ఇచ్చి మరీ నిలుపుకోవలసిన అగత్యమేర్పడింది.

> బీజేపీతో ప్రత్యక్ష, పరోక్ష అవగాహన అనుబంధం వున్న వారెవరితోనూ కలిసే అవకాశమే లేదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు ఆయా సందర్భాల్లో వెల్లడించారు. పవన్‌కు స్పష్టత లేకుండా పరిపరివిధాల మాట్లాడుతున్నారని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కూడా విశాఖ పర్యటనలో వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి దూరం కావాలని తాము కోరుతున్నా మని రామకృష్ణ చెప్పారు గానీ ఆ పార్టీల కీలకనేతల మాటలు అందుకు పూర్తి విరుద్ధంగా వున్నాయి.

తెలంగాణలో పరిణామాలు, మోడీ మాటలు


తెలకపల్లి రవి

ఇంచుమించు ఈ కాలంలోనే చంద్రబాబు అరెస్టు జరగడంతో దానిపై ఐటిసిటీలో నిరసనలు వద్దని కేటీఆర్ స్పష్టంగా ప్రకటించారు. మరోవైపున ఆ పార్టీ మంత్రులూ ప్రముఖులే దానిపై విమర్శలు చేశారు. టీడీపీ అనుకూల ఓటర్లు ఆంధ్ర ప్రాంత ఓటర్ల కోసం ఇదంతా చేస్తున్నారనే భావన బల పడింది. బీజేపీ కూడా రకరకాలుగా స్పందించింది. ఎన్టీఆర్‌తో సహా సినిమా పరిశ్రమ స్పందన లేదనే మాటవచ్చినా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సినిమా వారి సమస్యలు అర్థం చేసుకోవాలని వాదించారు. మరోవైపున గత రెండుసార్లు బరిలో దిగని జనసేన ఈసారి 32 స్థానాల్లో పోటీ చేస్తానని ప్రకటించింది. తెలంగాణలో బీజేపీకి మద్దతునిస్తామనే ప్రతిపాదనతో ఏపీలో వారి అండదండలు పొందాలనే ఆలోచనతో టీడీపి తెచ్చిన ప్రతిపాదనను బీజేపీ తోసిపుచ్చింది. ఎన్‌డిఎలో భాగస్వామినంటూనే పవన్ కళ్యాణ్ 32 స్థానాల్లో పోటీ ప్రకటించినా వీరు స్పందించలేదు. ఒక విధంగా ఇది వ్యూహాత్మకమేనని, తెలంగాణలో బీఆర్‌ఎస్ వ్యతిరేక ఓట్లలో చీలిక తేవడానికే ఇలా చేస్తున్నారని అనేకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో అనేక సమస్యలు అనైక్యతలు వున్నా బీఆర్‌ఎస్‌కు అదే ప్రధాన ప్రత్యర్థి అని కేసీఆర్ కూడా అంగీకరించి వున్నారు. అందువల్లనే బహుశా దానికి అవకాశం లేకుండా చేయడం కోసం మోడీ రంగంలోకి దిగారనుకోవాల్సి వుంటుంది. దక్షిణాదిన అసలే టికానా లేని బీజేపీ కాంగ్రెస్‌కు ఏ విధంగానూ అవకాశం ఇవ్వకూడదనే గట్టి వైఖరితో వుంది.

ఏపిలో ఎన్ని మెలికలు?



చంద్రబాబు అరెస్టు కేంద్ర బీజేపీ అండదండలు కనీసం ఆమోదం లేకుండా జరిగి వుండదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలుగుదేశంలోనూ చాలా మందిలో ఇదే భావం వుంది. అయినా సరే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్, బాలకృష్ణ, అచ్చెంనాయుడు వంటివారు బీజేపీకి సంబంధం లేదని పదేపదే చెబుతున్నారు. ఆ బీజేపీ నేతలతో కలసి మాట్లాడితే ఏదో ఉపశమనం దొరుకుతుందని ఢిల్లీలో మకాం వేసినా ఒకరైనా కలుసుకోవడానికి సిద్ధం కాలేదు. అయినా సరే వారికి సంబంధం లేదని లోకేశ్ కితాబునిస్తూనే వున్నారు. పవన్‌కళ్యాణ్ మరింత గట్టిగా చెబుతున్నారు. ఏపీ బీజేపీ నాయకులు పరిపరి విధాల మాట మారుస్తున్నారు.అరెస్టు తర్వాత టీడీపీతో పొత్తు వుంటుందని ప్రకటించిన పవన్‌కళ్యాణ్ తాను ఎన్‌డిఎ తోనే వున్నానని పునరుద్ఘాటించారు. సనాతన ధర్మం కాపాడాలని కూడా మరోసారి పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు, ఇప్పుడు పవన్ కళ్యాణ్ మోడీ సర్కారును పోటీపడి పొగుడుతూనే వున్నారు. కేంద్రంలో మోడీని రాష్ట్రంలో జగన్‌ను ఓడించడం కోసం టీడీపీ జన సేనలతో కలసి వెళ్తామని సీపీఐ కార్యదర్శి రామకృష్ణ ప్రకటించారు. బీజేపీతో ప్రత్యక్ష, పరోక్ష అవగాహన అనుబంధం వున్న వారెవరితోనూ కలిసే అవకాశమే లేదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు ఆయా సందర్భాల్లో వెల్లడించారు. పవన్‌కు స్పష్టత లేకుండా పరిపరివిధాల మాట్లాడుతున్నారని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కూడా విశాఖ పర్యటనలో వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి దూరం కావాలని తాము కోరుతున్నా మని రామకృష్ణ చెప్పారు గానీ ఆ పార్టీల కీలకనేతల మాటలు అందుకు పూర్తి విరుద్ధంగా వున్నాయి. ఈ సమయంలోనూ బీజేపీ మాత్రం తము జనసేనతోనే పొత్తులో వున్నామనీ, టీడీపీ సంగతి పవన్ కళ్యాణ్ చెప్పాలని అంటూ వచ్చారు. మొన్న కోర్‌కమిటీ చర్చ లంటూ జరిపి అధిష్టానానికి నివేదిస్తామన్నారు. ఇక్కడ గమనించాల్సిందేమంటే ఈ సమయంలోనే ముఖ్య మంత్రి జగన్ ఢిల్లీలో నెంబర్ టూ అమిత్‌షాను కలిసి మాట్లాడి వచ్చారు. ఆయన అక్కడ కలుస్తున్న రోజునే ఇక్కడ హైదరాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు జెపి నడ్డా, మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌లు అనుకూల పత్రికాధిపతులను ప్రత్యేకంగా కలుసుకోవడం చూశాం. జగన్ కుటుంబం సాక్షి పత్రిక యజమాని కూడానని గుర్తుంచుకోవాలి. ఢిల్లీలో న్యూస్ క్లిక్‌పై దారుణమైన దాడి చేస్తూ పత్రికాస్వాతంత్ర్యం కాలరాస్తున్న బీజేపీ పెద్దలు ఇక్కడ మాత్రం ముఖ్యమైన మీడియాతో మంతనాలు జరుపుతున్నారు. ఆ ఘటనపై సంపాదకీయాలు రాస్తూ తెలుగు రాష్ట్రాలలో మీడియాపై దాడిని కూడా ప్రస్తావించిన ఆ రెండు పత్రికలు అదే ఆందోళన వారి ముందుగానీ తర్వాత గానీ వెలిబుచ్చిన దాఖలాలు లేవు. మీడియాను 'మోడి'యాగా మార్చేస్తున్నారనే ఆరోపణల మధ్య ఏకకాలంలో పరస్పర విరుద్ధమైన వైసీపీ, టీడీపీ, జనసేన మూడింటినీ లోబచ్చుకోవడమే గాక బీఆర్‌ఎస్‌పైనా ఒత్తిడి పెంచడం కుటిల నీతికి దర్పణం. తమలో తాము కలహించుకుంటూ రాష్ట్రానికి అన్యాయం చేసే ఈ పార్టీలు బీజేపీని మాత్రం ప్రశ్నించడం లేదు. పైపెచ్చు పరస్పర కలహాలతో జుట్టు దాని చేతులోనే పెడు తున్నారు. తొమ్మిదన్నరేళ్లుగా పేరబెట్టిన కృష్ణా జలాల పంపిణీ సమస్యపై ఆదరాబాదరగా కొత్త ట్రిబ్యునల్ ప్రకటించడం ద్వారా తెలంగాణ ఎన్నికల్లో అవకాశాలు పెంచుకోవాలన్న బీజేపీ తాపత్రయం స్పష్టమైంది. అయిదు రాష్ట్రాల మధ్య పున:పంపిణీ కాకుండా రెండు రాష్ట్రాల మధ్యనే విభజన, అది కూడా ఏకపక్షంగా నిర్ణయించిన షరతుల మీద జరగడం ఏపీకి ఆమోదయోగ్యం కాదు. తెలంగాణకూ బలమైన అభిప్రాయాలున్నాయి. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డుకు ఉమ్మడి ఏపీ కూడా అభ్యంత రాలు చెప్పి సవాలు చేసింది. ఇప్పుడు ఆ పరిధిలోనే పున:పంపిణీ ఎలా న్యాయమవుతుంది? ఈ విషయంలో కూడా ప్రాంతీయ పార్టీలు ఒకరినొకరు అను కోవడం తప్ప ఢిల్లీలోని మోడీ కౌటిల్యాన్ని ప్రశ్నిస్తున్నది లేదు. ఈ తరుణంలోనే మోడీకి అస్మదీయుడైన అదానీ మహాశయుడు వచ్చి ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ కావడం, రేవులు సంస్థలు, విశాఖ భూములు ఆయనకు అప్పగించేందుకు రంగం సిద్ధం కావడం యాదృచ్ఛికం కాదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని జిందాల్‌కు కట్టబెట్టడానికి పన్నాగాలు పన్నుతూనే మరో వంక ఎంపీ జీవిఎల్‌తో ప్రయివేటీకరణ నిల్చిపోయిందని చెప్పించడం బీజేపీకే చెల్లింది. ఈ అంశంలో ప్రభుత్వం, ప్రాంతీయ పార్టీలు పోరాడింది లేదు. ఇవన్నీ చాలనట్టు మత రాజకీయాలు కూడా తరచూ తలెత్తుతున్నాయి. మత రాజకీయాలను ఎదుర్కొనే బదులు తాము మరింతగా మతోద్ధారకులమన్నట్టు వైసీపీ, టీడీపీ, జనసేన వ్యవహరిస్తున్నాయి.

> కేంద్ర రాష్ట్రాల హానికర విధానాలపై పోరాడవలసిన తరుణమిది. ముందు తెలంగాణలోనూ తర్వాత ఏపీలోనూ ఎన్నికలు రాబోతున్నాయి గనక పొత్తుల ఎత్తులే ఇప్పుడు మొత్తం నిండిపోతున్నాయి, ఏ సర్వేలో నూ బీజేపీకి అనుకూలత లేకున్నా ప్రాంతీయ పార్టీల వూగిస లాటలూ అవకాశవాదాలే అంతిమంగా దానికి తాళాలు అప్పగిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. విజయవాడలో జరిగిన సమగ్రాభివృద్ధి చర్చ, విశాఖ ఉక్కు యాత్ర, తెలంగాణలో ప్రజాఉద్యమాల వంటి కార్యాచరణలే దానికి విరుగుడు. ప్రజల హక్కులనూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఐక్య పోరాటాలే ఇప్పుడు మార్గం చూపాలి.

కార్యాచరణే సమాధానం

అందుకే మోడీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేయడమే గాక స్వంతంగా పునాది లేని చోట చెలగాట మాడగలుగుతున్నది. అన్నిచోట్ల ఆధిపత్య రాజకీయాలు నడుస్తున్నట్లు అర్థమవుతుంది. దీన్ని తరచూ అప్రకటిత ఎమర్జెన్సీ అంటున్నారు కానీ దొడ్డిదోవన తెచ్చిన ఈ నియంతృత్వం అప్పటికంటే దారుణంగా తయారైంది. లౌకిక ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్యతత్వాన్ని కాలరాసే బీజేపీ రాజకీయ దాడులకూ, కుయుక్తులకూ తెలుగు రాష్ట్రాల పరిణామాలే అద్దం పడుతున్నాయి. ఈ దశలో పాలక పార్టీలు మనుగడ కోసం మోడీకి తలవంచుతున్న తీరు, పిల్లిమొగ్గలు వేస్తున్నవైనం అత్యంత నష్టదాయకం. బడామీడియా మోడీయాగా మారిపోవడంతో వాస్తవాలు పాక్షికంగానే అందుతున్నాయి. కేంద్ర రాష్ట్రాల హానికర విధానాలపై పోరాడవలసిన తరుణమిది. ముందు తెలంగాణలోనూ తర్వాత ఏపీలోనూ ఎన్నికలు రాబోతున్నాయి గనక పొత్తుల ఎత్తులే ఇప్పుడు మొత్తం నిండిపోతున్నాయి, ఏ సర్వేలో నూ బీజేపీకి అనుకూలత లేకున్నా ప్రాంతీయ పార్టీల వూగిస లాటలూ అవకాశవాదాలే అంతిమంగా దానికి తాళాలు అప్పగిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. విజయవాడలో జరిగిన సమగ్రాభివృద్ధి చర్చ, విశాఖ ఉక్కు యాత్ర, తెలంగాణలో ప్రజాఉద్యమాల వంటి కార్యాచరణలే దానికి విరుగుడు. ప్రజల హక్కులనూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఐక్య పోరాటాలే ఇప్పుడు మార్గం చూపాలి. బీజేపీ వినాశక విధానాలతో చేతులు కలపని శక్తులను కూడగట్టాలి. ■

నెత్తుటి బాకు

ఎగిరెళ్లిపోయిన పక్షిపాటలాంటి
అతని సెలయేటి పిలుపులు
అడవికి తిరుగుబాటు గేయం నేర్పిన
ఆ ధిక్కార స్వరపు జాడ తెలియక

ఎర్రెర్రని అగ్గిపూలన్నీ నల్లకంబలి కప్పేసుకుంటే
తుడిచే ఓదార్పు చేతుల్లేక నిద్రించని
కొండ కన్నీళ్లు జలపాత ధార కట్టాయి
కోనలోని ప్రతి చెట్టు కీచురాళ్ల సాయంతో
అదేపనిగా రోదిస్తుంటే
మిణుగురుసైన్యం దీపాలు ఆర్పేసి
రహస్య రాస్తాల్లో గస్తీకాస్తున్నాయి

మోదుగపూగుత్తుల ముందు
అడవి ఈగలన్నీ దీక్ష చేస్తుంటే
తంగేడు గుబురుల్లో చీమలదండుకు
సమ్మెమేఘం కమ్మింది చుక్కల దుప్పటి కప్పి

అడవికి కాపుగాసే ఆకాశం
దిగులురంగు పులుముకుంది

నీలమంతా రెక్కల్లో దాచుకున్న పాలపిట్ట
రంగు ఈకలను సమాధి చేస్తూ
మొక్కులు తీర్చుకుంటుంటే
తండాలోని దండేలన్నీ గుత్తగా
ఎర్రజెండాలను పూస్తున్నాయి
గుడిసెలోని మట్టిగుండెలు
ఎదురుచూపుల పగుళ్లను
కన్నీళ్లతో మెత్తుకుంటున్నాయి

దిక్కులు దాటి అస్తమించిన
ఆ నెత్తుటిబాకు ఏనాటికైనా ఏదొక దిక్కున
వెలుగుతీరమై కానొస్తాడని
లెక్కలేని చుక్కల దివిటీలు చేతబట్టి
చెరబట్టిన చీకటిని తగలబెట్టేస్తాడని

అణచివేత గాయాలకు
ప్రేరణవాక్యాల లేపనం పూసి
గుంపుగట్టిన దోపిడీ రాబందుల
గొంతులు మూకుమ్మడిగా కోసి

వసివాడిన అడవికొమ్మకు
ఉపశమన తోరణాలు కట్టి
విరిగి రాలిన అమాయక రెక్కలకు
వొబ్బిడిగా అంటుకట్టి
నిత్యం కన్నీటి తైలంతో వెలిగే
గుప్పెడు బ్రతుకు ప్రమిదలకు
తన శ్వాశతెరలు ఆసరాగా
ఎర్రగజ్జె కట్టిన ఆటపాటలతో

ఇక ఎప్పటికీ పహారా స్థూపమై
నిలిచిపోతాడనే పడిగాపులతో
చీకటి తీరాలను తడుముతున్న
కొండకోనల కళ్ళు ధీమాగా మెరిసేదెప్పుడో ..!
అడవంతా తలయెత్తుకు నిలిచేదెప్పుడో...!!

- మిరప మహేష్, 9948039026

దర్జాగా.. యమ దర్జాగా...

'దొరికితే దొంగ.. దొరక్కపోతే దొర...' ఇది పాత ముచ్చట. 'దొరికినా కూడా దొరే...' ఇది సరికొత్త ట్రెండ్. అవును మరి... పాలక పార్టీలకు నచ్చితే ఒకలాగా.. నచ్చకపోతే మరోలాగా ఉంటుంది పరిస్థితి. మునుగోడు ఉప ఎన్నికల ముందు రాష్ట్రంలో జరిగిన ఓ సంఘటన మనందరికీ గుర్తుండే ఉంటుంది. అదే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం. హైదరాబాద్ నగర శివార్లలోని ఓ ఫామ్‌హౌస్‌లో నడిచిన ఈ బాగోతం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. కాషాయ పార్టీకి చెందిన ఢిల్లీ పెద్ద తలకాయలకు ఈ కేసులో ప్రమేయముందంటూ పోలీసులు అరెస్టు చేసి.. జైలుకు పం పారు. కోర్టులో వాదనలు, ప్రతి వాదనలు, రిమాండ్లు, విచారణలు యమ సీరియస్‌గా నడిచాయి. ఇవి కొనసాగుతుండగానే కాలం గిర్రున తిరిగి ఏడాది గడిచి పోయింది. ఇప్పుడు ఎన్నికల సీజన్ మొదలైంది. హస్తినాపురి నుంచి హైదరాబాద్‌కు జాతీయ నేతల రాక మొదలైంది. సభలు, సమా వేశాలు, సమాలోచనలు, మంతనాలు జోరందుకున్నాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం కమలం పార్టీ నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావే శానికి ఢిల్లీ నుంచి నాయకగణం దిగింది. షరా మామూలుగా ఎన్నికల గురించి మాట్లాడుకున్నారు. అయితే దేశ రాజధాని నుంచి ఇక్కడకు వచ్చిన నేతల్లో ఒకరిని చూసి మీడియా మిత్రులు ముక్కున వేలేసుకున్నారు. గతంలో ఎమ్మెల్యేల కేసులో కీలక పాత్ర, సూత్రధారిగా ఉన్న ఆ నాయకుడు దర్జాగా.. యమ దర్జాగా... కాలరెగరేసుకుంటూ ఆ మీటింగుకు వచ్చాడు. సమావేశం ఆసాంతం పాల్గొని నేతలకు కీలక సూచనలు చేశాడు. 'అరే.. లోపల ఉండాల్సిన వాడు బయటకొచ్చి తెగ ఫోజులు కొడుతున్నాడు.. రాజకీయమంటే ఇదేనేమో...' అనుకుంటూ పాత్రికేయులు అక్కడి నుంచి ముందుకు కదిలారు.

- బి.వి.యన్.పద్మరాజు

మేమేంగావాలె...

'ముందొచ్చిన చెవుల కంటే వెనుకొచ్చిన కొమ్ములు వాడి...' అధికార బీఆర్‌ఎస్ వైఖరి ఇప్పుడు ఇలాగే ఉంది. ఆ పార్టీ పుట్టి దాదాపు ఇరవై రెండేండ్లు కావస్తోంది. అప్పటి నుంచి ఇప్పటి దాకా గులాబీ బాస్ కేసీఆర్ వెంట ఉద్యమంలోను, ప్రభుత్వంలోనూ నడిచిన నాయకులు వందల మంది ఉన్నారు. సరే.. ఉద్యమం ముగిసి కారు పార్టీ అధికారంలోకి వచ్చింది. 2014 నుంచి 2018 వరకూ ఉన్న కేసీఆర్ మొదటి గవర్నమెంటులో పదవుల కోసం చూసి చూసి ఆ పాతకాపుల ముఖాలు వాడిపోయాయి. సర్లే... అందరికీ ఒకేసారి పదవులు ఇవ్వలేరు కదా..? అని అప్పటికి వారు సరిపెట్టుకుని సర్దుకుపోయారు. ఆ తర్వాత 2018 నుంచి ఇప్పటివరకూ రెండో గవర్నమెంటు కొనసాగింది. ఈ సారి కూడా సారు వారిని కనికరించలేదు. అలా ఆయన కనికరానికి దూరమైన వారిలో కొంతమంది కాలం చేశారు, మరికొంత మంది వయసు మీద పడి వృద్ధాప్యంలో ఉన్నారు. ఇంకొంత మంది నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. వీరి దీనస్థితి ఇట్లుంటే.. ఇటీవల కాంగ్రెస్ నుంచి, బీజేపీ నుంచి జంప్ అయి... కారెక్కిన నేతలకు మాత్రం పదవులు తన్నుకుని వస్తుం డటం గమనార్హం. ఈ ఘోరాన్ని కారు పార్టీలోని పాతతరం నేతలు అస్సలు జీర్ణించుకోలేక పోతున్నారట పాపం.. 'కొత్తగొచ్చినోళ్లకు పదవులు ఇచ్చుకుంటా పోతే.. ఎన్నో ఏండ్ల నుంచి పార్టీలో ఉండి, సేవచేస్తున్న మేమేం గావాలి...?' అంటూ వారు తెగ ఆవేదన పడిపోతున్నారు.

- కె.నరహరి

కేటీఆర్‌కు రూట్ క్లియర్!

రానున్న కాలంలో కాబోయే ముఖ్యమంత్రి కేటీఆర్ అని ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే. అయితే అది కేవలం కిందిస్థాయి క్యాడర్, నాయకుల వద్ద మాత్రమే చర్చలు జరుగుతున్నా.. మంత్రుల స్థాయిలో ఎవరూ స్పందించలేదు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్‌లో నిర్వహించిన సభలో కేటీఆర్‌కు సీఎం పోస్టు కోసం రూట్ క్లియర్ చేశారు. 'ఎప్పుడు, ఎక్కడా చెప్పనిది మీకు చెప్తున్నా' అంటూ తన కొడుకును ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని సీఎం కేసీఆర్ తనను కోరినట్టు ప్రధాని మోడీ కుండబద్దలు కొట్టారు. ఇప్పటివరకు కిందిస్థాయిలో ప్రచారంలో ఉండగా.. మోడీ మాటలతో కేటీఆర్‌కు రూట్ క్లియర్ చేసినట్టు అయింది. దీన్నే అవకాశంగా భావించిన మంత్రులు.. వచ్చిందే అవకాశంగా కేటీఆర్ నెక్ట్స్ సీఎం అన్నట్టు ప్రచారం చేస్తుండటం గమనార్హం.

- మీసాల మధు

అన్నగారి కుటుంబం

సురుకు

'కుటుంబం అన్నగారి కుటుంబం విరబూసిన మమతలకు కలబోసిన మనసులకు, మచ్చలేని మనుషులకు అచ్చమైన ప్రతిబింబం' అని సినారె గారు పాట రాశారు. అన్నా అని ఎంతో ఆప్యాయతతో పిలుస్తారు తెలంగాణలో. మనిషి చిన్నవాడైనా మర్యాదపూర్వకంగా అన్నా అనడం కొందరి అలవాటు కూడా. ఒక అనకొండ వచ్చి వాన పాముతో మనిద్దరం అన్నదమ్ములమంటే ఆ వానపాము నమ్ముతుందా!! మనసంతా స్ఫోటకపు మచ్చలు పెట్టుకొని భాయిభాయి అంటే వినడానికే ఎబ్బెట్టుగా, భయంగా ఉంటుంది. నీవు నిజంగా భాయిలా ఎవరిని చూశావు అని ఎదురుప్రశ్న వేస్తే సమాధానం హుళక్కి. అప్పుడెప్పుడో ఓ పిన్ని వచ్చి మీకు తల్లి మాత్రమే కాదు ఓ చిన్నమ్మ కూడా ఉందని గుర్తు పెట్టుకోండి, కొన్ని సీట్లయినా ఇవ్వండని మొరపెట్టుకోవడం చూశాము. తరువాతది గతం.

కుటుంబం నిర్వచనం మారిపోతున్న రోజులివి. కొద్దిమంది సభ్యులు అదీ రక్త సంబంధీకులు కలిస్తే కుటుంబం అవుతుంది. అదే విధంగా ఒకే ఆలోచనలున్న మనుషులు, సమూహాలు కూడా తమది కుటుంబమనే అంటుంటాయి. అది మంచి కుటుంబమా ప్రజల్ని ముంచే కుటుంబమా అన్నది వేరే సంగతి. ఏమైనా ఈ మంచి, చెడు అన్నీ సంబంధితమైన అర్థాలున్నవి అంటే ఒకదానితో ఒకటి పోల్చి వీటి అర్థాన్ని వెదకాలి మరి. రాజు గారి పెద్ద భార్య మంచిది అంటే వెంటనే చిన్న భార్య చెడ్డదా? అని అడుగుతారు. ఈ రాజ్యంలో మంత్రి వర్యులు మంచి వారు అంటే రాజు కథ ఏమైనట్టు? అదే భార్యాభర్తల విషయంలో కూడా అంతే, ఆయనా చాలా మంచోడబ్బా అంటే తరువాతి విషయం అర్థం చేసుకోవాలి.

అన్నయ్య, పెద్దన్నయ్య అంటె కొన్ని అధికారాలే కాదు ఎక్కువ బాధ్యతలుంటాయి. విజయబాపినీడు సినిమాలోలా ఇంట్లో పెద్దన్నయ్య మంచోడైతే ఒక తమ్ముడు చెడు తిరుగుళ్ల తిరిగి పాడైపోతున్నోడు ఉంటాడు. వాడిని అలా చూపిస్తేనే పెద్దోడు మంచోడయ్యేది. అంతా చెడ్డోళ్ళయినా కష్టమే, అంతా మంచోళ్ళయినా కష్టమే కథ రాసేవాళ్ళకు. ఏమన్నా అంటే చేతిలో అన్ని వేళ్లూ ఒకటే ఉన్నాయా, అయినా పిడికిలి బిగిస్తే అన్నీ ఒకే సైజుకు వస్తాయి అంటారే కాని మానవుడి పరిణామ క్రమంలో అవి అలా తయారయ్యాయని ఎంత చెప్పినా వినరు. ఇది దేవుడి సృష్టి అని ఆయనకే ఎక్కువ మార్కులు వేసుకొని మనిషి శ్రమను తక్కువ చేసి చూపుతారు. ఏమన్నా అంటే దశావతారాలు పరిణామ క్రమంలో భాగమని, అసలు డార్విన్ ఎవరు అనే స్థాయికి చేరారు. డార్విన్ కూడా దేవుడి సృష్టిలో భాగమే అంటే సరి!


జంధ్యాల రఘుబాబు
9849753298



ఇక మాటలకు అవకాశమే లేదు, ఉండదు కూడా.

పాండవుల సంగతే తీసుకొండి, అన్న ధర్మరాజు ఎంత చెబితే అంత. చివరికి జూదంలో మొత్తం పోగొట్టుకునేవరకు జరిగిందేమో అందరికీ తెలుసు. అందుకే ఎంత అన్నగారైనా సరే ఆయన ఏది చెబితే అదంతా నమ్మడం, చేసెయ్యడం చేయకూడదు ఈ కాలంలో. ఆయనపై ఓ కన్ను వేసి ఉంచాలి. అవసరమైతే ప్రశ్నించాలి. ఒక్కోసారి ఆయన తప్పుడు సలహా ఇస్తాడు. అది పాటిస్తే నీకు ఓ జీవితకాల నష్టం కలగొచ్చు. అందుకే తస్మాత్ జాగ్రత్త. అన్న, అది ధర్మరాజైనా, రావణుడైనా, దుర్యోధనుడైనా సరే ఏమి చెబుతున్నాడు, ఎలా చెబుతున్నాడో బేరీజు వేసుకోవాలి. అన్నగా మాట్లాడుతున్నా అనుకుంటూ శకుని డైలాగులు చెప్పే అన్నగార్లూ ఉన్న ప్రపంచమిది.

అన్నగారి కుటుంబం అంటే ఏమిటో దాని పరిస్థితి ఏమిటో చాలా దగ్గరగా గమనించాలని ముందే అను కున్నాం. ఆ కుటుంబంలో మంచి సలహాలు ఇచ్చేవాళ్లు, చెడు చెప్పేవాళ్లు, సీరియస్సుగా ఉండేవాళ్లూ, అందరినీ నవ్విస్తూ సాగిపోయేవాళ్లూ ఇలా అన్నిరకాల మనుషులతో నిండి ఉండాలి. అప్పుడే అది ఉగాది పచ్చడిలా రుచిగా, శుచిగా ఉంటుంది. కల్మషాలు ఉండకూడదు. పరమానందయ్య శిష్యుల లాంటివాళ్ల దొరికే కాలం కాదిది. తమ పనికోసం ప్రత్యేకమైన యూనివర్సిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రజల మనసుల్లోకి తెలీకుండా దూరి ఆట చూస్తున్న రోజులివి. వాటికి సమాధానాలిస్తూ కూచోవడం కొందరు చేసినా, ఇంకొందరు వారికి, వాళ్ల ఆలోచనలకి దీటుగా తామే కొన్ని ప్రశ్నల్ని తయారు చేసి వదలాలి. అప్పుడే ఎన్ని తప్పుడు సమాధానాలిస్తారో ప్రజలకు, భక్తులకు తెలిసేది.

చెప్పేది ఏదైనా ప్రతిదీ ఒక క్లైమాక్సులా ఉండేలా చెప్పాలి. అప్పుడే జనాలు ఇటువైపు చూస్తారు. ఒకాయన ఓ మంచి విషయం చెబితే దానికి విరుద్ధంగా వెంటనే కామెంట్లచ్చి దానికి వేరే రంగు పూసి ఒక విధంగా మసి పూసి మారేడుకాయ చేసి అంటుంటారు కదా, అలా చేసేవాళ్లు మాంచి ట్రైనింగు తీసుకొంది సిద్ధంగా ఉన్నారు. ప్రవాహానికి ఎదురీదాలనుకోవడం ఏమంతా తమాషా విషయం కాదు. మొదట కొట్టుకుపోకుండా జాగ్రత్త పడి తరువాత ముందుకుపోతూ ఉండాలి. ఒకరి కంటే ఓ సమూహం ఎప్పుడూ గొప్పది, దాని ఉద్దేశ్యాలు మంచివైనప్పుడు. చేయిచేయి పట్టుకొని ఎంతటి వరదనైనా సులభంగా దాటచ్చు.

> పాండవుల సంగతే తీసుకొండి, అన్న ధర్మరాజు ఎంత చెబితే అంత. చివరికి జూదంలో మొత్తం పోగొట్టుకునేవరకు జరిగిందేమో అందరికీ తెలుసు. అందుకే ఎంత అన్నగారైనా సరే ఆయన ఏది చెబితే అదంతా నమ్మడం, చేసెయ్యడం చేయకూడదు ఈ కాలంలో. ఆయనపై ఓ కన్ను వేసి ఉంచాలి. అవసరమైతే ప్రశ్నించాలి. ఒక్కోసారి ఆయన తప్పుడు సలహా ఇస్తాడు. అది పాటిస్తే నీకు ఓ జీవితకాల నష్టం కలగొచ్చు. అందుకే తస్మాత్ జాగ్రత్త. అన్న, అది ధర్మరాజైనా, రావణుడైనా, దుర్యోధనుడైనా సరే ఏమి చెబుతున్నాడు, ఎలా చెబుతున్నాడో బేరీజు వేసుకోవాలి.

అందుకే మొదట మంచి గ్రూపులను తయారు చేసుకోవాలి. అల్లోపతి మందులు వేసుకుంటే చెడు సూక్ష్మ జీవులతో పాటు మంచివి కూడా కొన్ని దూరమవుతాయి. అప్పుడే జాగ్రత్తగా ఉండాలి. ఒక్కో కణం పెరిగి పెరిగి క్యాన్సరు గడ్డలా మారకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. అలా పెరిగిన క్యాన్సరు గడ్డను తీసెయ్యాలి, అది అన్నగారైనా సరే. అన్నగారి కుటుంబంలో తమ్ముళ్లు కూడా ఉంటారని గమనించాలి. ఎవరి బాగోగులు వాళ్లు చూసుకుంటూ ఉంటారు, ఉండాలి కూడా. నిజమైన అన్నగారైతే తానే ఆ పనిచేస్తాడు. యూజ్ అండ్ త్రో అన్నగారైతే తన పని అయ్యేవరకే, తరువాత తన దారి తాను పోతాడు. అందుకే అన్నగారి కుటుంబమంటే అందరూ బాగుండాలి అనుకునే కుటుంబమని తెలుసుకోవాలి మొదట. ఆ విషయం బోధపడ్డాక ఏ అన్నగారు ఎలాంటివాడో సులభంగా అర్థమైపోతుంది. అర్థం చేసుకోవాలి కూడా. అప్పుడే జనాలు అర్థమవుతారు, అర్థవంతంగా... ■



టీడీపీ కాంతితో క్రాంతి

నవతెలంగాణ-హైదరాబాద్

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు , జైలుకు తరలింపుకు నిరసనగా నారా లోకేష్ పిలుపు మేరకు సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం జెక్ కాలనిలో శనివారం కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా క్యాండిళ్లు వెలిగించి నిరసన తెలిపారు తెలుగుదేశం తెలంగాణ శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, నాయకులు నందమూరి రామకష్ణ, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ ప్రసూన, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు శ్రీపతి సతీష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు మేకల బిక్షపతి, రవీంద్రాచారి పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



స్పౌజ్ బదిలీలు చేపట్టండి

- సబిత, వినోద్‌కుమార్‌కు స్పౌజ్ ఫోరం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో స్పౌజ్ బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని స్పౌజ్ ఫోరం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సంచాలకులు శ్రీదేవసేనను శనివారం హైదరాబాద్‌లో ఆ సంఘం అధ్యక్షులు వివేక్, కో కన్వీనర్ నరేష్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల కోడ్ కంటే ముందే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం అవకాశం ఉన్న మేరకు స్పౌజ్ బదిలీలు చేపట్టాలనీ, మిగిలిన వారికి డిప్యూటేషన్ సౌకర్యం కల్పించాలని సూచించారు. గతేడాది జనవరిలో ప్రభుత్వం కేవలం 615 స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్ బదిలీలను మాత్రమే చేపట్టిందని గుర్తు చేశారు. ఇంకా 1500 మంది ఎస్జీటీ, భాషాపండితులు, పీఈటీల స్పౌజ్ బదిలీలు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా జరిపించాలని కోరారు. ప్రతిరోజూ కుటుంబాన్ని వదిలిపెట్టి వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ తీవ్ర శారీరక, మానసిక ఆందోళనకు లోనవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పౌజ్ ఫోరం నాయకులు రాజేశ్వరి, ప్రీతి, సరస్వతి, కృష్ణ, బాలస్వామి, రాజసింహ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు తగిన కృషి చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాలడుగు భాస్కర్, అధ్యక్షులు గ్యార పాండు, ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, కార్యదర్శి పి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రెండో పీఆర్సీ చైర్మెన్‌గా ప్రభుత్వం నియమించిన ఎన్ శివశంకర్‌కు ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు మల్టీపర్పస్ వర్కర్ పద్ధతిపై పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల వేతనాల పెంపు, ఇతర ముఖ్యమైన అంశాలను పీఆర్సీ కమిటీకి తెలియజేసేందుకు యూనియన్‌కు తగిన సమయం ఇవ్వాలని కోరారు.

రాహుల్‌పై బీజేపీ అనుచిత పోస్ట్‌కు కాంగ్రెస్ అందోళన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై బీజేపీ పెట్టిన అనుచిత పోస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది. శనివారం గాంధీభవన్ నుంచి నాంపల్లి చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, నాంపల్లి ఇంచార్జి ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.

సీపీఎస్‌ను రద్దు చేయండి

3 లక్షల ఉద్యోగుల కుటుంబాల ఎదురుచూపు

- మంత్రి కేటీఆర్‌కు టీఎస్‌సీపీఎస్‌ఈయూ నివేదిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో మూడు లక్షల మంది ఉద్యోగుల కుటుంబాలు దీనికోసం ఎదురుచూస్తున్నాయని తెలిపింది.

రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే నిర్ణయం తీసుకోవాలని కోరింది. శనివారం హైదరాబాదులో ఐటీ, పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ కలిసి సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలుపై సంపూర్ణ నివేదికను అందించారు.



సీపీఎస్ రద్దు చేసిన రాష్ట్రాల్లో పాత పెన్షన్ అమలవుతున్న తీరును మంత్రి వారిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు ముఖ్యమంత్రి కేసీఆర్ సీపీఎస్‌పై సత్వర నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ప్రతి ఏటా రూ.రెండు వేల కోట్లు షేర్ మార్కెట్‌లోకి వెళ్తున్నాయని వివరించారు. పాత పెన్షన్ అమలు వల్ల ఇప్పటికిప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి నయా పైసా భారం ఉండబోదని స్పష్టం చేశారు. సీపీఎస్ రద్దుపై ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ కోశాధికారి నరేష్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

10న హాజరు కావాలి

- నటుడు నవదీప్‌కు ఈడీ సమన్లు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

మాదక పదార్థాల కేసులో 10వ తేదీన తమ ఎదుటన హాజరు కావాలంటూ నటుడు నవదీప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సమన్లు జారీ చేశారు. ఇటీవలన సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్‌లో డ్రగ్స్‌తో కొందరు పోలీసులకు చిక్కారు. అందులో పట్టుబడ్డ రామ్‌దత్ అనే వైజాగ్ నివాసి ఈ డ్రగ్స్ తన స్నేహితుడైన నటుడు నవదీప్‌కు ఇచ్చినట్టు కేసు దర్యాప్తు జరిపిన సిట్ అధికారులకు వెల్లడించాడు. దాంతో నవదీప్‌ను సిట్ అధికారులు పిలిచి విచారించారు. తాజాగా ఈ కేసును దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు నవదీప్‌ను విచారించటానికి నిర్ణయించారు.

విప్లవాన్ని సృష్టించిన కేసీఆర్ కోలేటి దామోదర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో సీఎం కేసీఆర్ విప్లవం సృష్టించారని తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మెన్ కోలేటి దామోదర్ కొనియాడారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కండ్లుండి చూడలేని కబోదులని ఆయన విమర్శించారు. కేసీఆర్ హ్యాట్రిక్ విజయం కోసం ఊరూ, వాడ జనం నినదిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనపై అసత్య ఆరోపణలు చేస్తున్న విపక్షా లకు గుణపాఠం ప్రజలే చెబుతారని హెచ్చరించారు.

బిజినెస్

కొత్త లోగోతో ఎయిరిండియా విమానాలు..



ముంబయి: ఎయిరిండియాను కొనుగోలు చేసినప్పటి నుంచి టాటా గ్రూపు ఆ సంస్థలో వరుస మార్పులను చేపడుతోంది. ఇటీవల సంస్థ లోగో, విమానాల రూపులో మార్పులు చేయగా.. తాజాగా కొత్త లోగోతో విమానాలను విడుదల చేసింది. వీటిని శనివారం సోషల్ మీడియా వేదికల్లో పంచుకుంది. ఫ్రాన్స్‌లోని టౌలోసి వర్క్‌షాప్‌లో కొత్త లోగో, డిజైన్‌తో కొత్తగా డిజైన్ చేసిన ఎ350 విమానం చిత్రాలను విడుదల చేసింది. త్వరలోనే ఈ విమానాన్ని భారత్‌కు తీసుకు రానున్నట్లు పేర్కొంది. 2023 డిసెంబరు నుంచి కొత్త లోగోతో కొన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయని... 2025 నాటికి ఎయిరిండియాలోని అన్ని విమానాలను కొత్త లోగోలోకి మార్చనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది.

నేటి నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియా ఫెస్టివల్



బెంగళూరు : ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ తన గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 అక్టోబర్ 8నుంచి ప్రారంభం కానుంది. ప్రైమ్ సభ్యులకు 24 గంటల ముందే ఈ సౌలభ్యం కల్పిస్తున్నట్లు పేర్కొంది. 5,000పైగా ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్లను అందిస్తున్నట్లు తెలిపింది. సామ్‌సంగ్ ఉత్పత్తులపై, ఇంటెల్ ల్యాప్‌ట్యాప్‌లు, సోనీ ప్లే స్టేషన్5, ల్యాక్‌మీ, హైసెన్స్ టివిలు, ఎల్‌జి ఉత్పత్తులు తదితర వాటిపై ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. అమెజాన్ పే వ్యాలెట్‌తో షాపింగ్ చేయడం ద్వారా రూ.1000 గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది.

పార్సిల్ సేవల్లోకి ఓలా ప్రవేశం

బెంగళూరు : క్యాబ్ అగ్రిగేటర్ సేవలనందించే ఓలా కొత్తగా పార్సిల్ డెలివరీ సేవల్లోకి ప్రవేశించినట్లు వెల్లడించింది. ఓలా పార్సిల్ పేరిట ఇకపై డెలివరీ సేవలను కూడా అందించనున్నామని పేర్కొంది. ఈ సేవలను తొలుత బెంగళూరులో ప్రారంభించినట్లు తెలిపింది. ఇందుకోసం ఓలా ఇవి స్కూటర్లను మాత్రమే ఉపయోగిస్తామని ఓలా ఫౌండర్ భవీష్ అగర్వాల్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. 5 కిలోమీటర్ల లోపు దూరానికి రూ.25, 15 కిలోమీటర్ల దూరానికి రూ.75, 20 కిలోమీటర్ల దూరానికి రూ.100 ఛార్జీలు వసూలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు ఈ సేవలను విస్తరించనున్నామన్నారు.

రూ.17,999కే లావా అగ్ని2 స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ లావా ఇంటర్నేషనల్ తన లావా అగ్ని 2ను డిస్కౌంట్‌పై రూ.17,999కే అందిస్తున్నట్లు తెలిపింది. అమెజాన్ పండగ సీజన్ డీల్స్‌లో ఇది లభ్యమవుతుందని ఆ సంస్థ తెలిపింది. అగ్ని 2 ఉత్తమమైన 256జిబి స్టోరేజ్, 16జిబి ర్యామ్ వరకు విస్తరించుకునే సౌలభ్యం ఉందని తెలిపింది. పరిమిత స్టాక్ కొరకు ఈ ఆఫర్ అక్టోబరు 8 నుండి ప్రారంభం అయ్యే గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయములో కొనసాగుతుందని తెలిపింది.

ఎంజి జడ్‌ఎస్ ఇవిపై రూ.2.30 లక్షల తగ్గింపు

న్యూఢిల్లీ : ఎంజి మోటార్ ఇండియా పండగ సీజన్‌లో తన జడ్‌ఎస్ విద్యుత్ కార్‌పై భారీ డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ఎస్‌యువి జడ్‌ఎస్ ఇవిపై తగ్గింపుతో కొత్త ధరలను నిర్ణయించినట్లు పేర్కొంది. ఇందులోని ఎక్సైట్ వేరియంట్ ధరను రూ.22.89 లక్షలు, ఎక్స్‌ప్లోజివ్, ఎక్స్‌క్లూజివ్ ప్రో వేరియంట్ ధరలను వరుసగా రూ.24.99 లక్షలు, రూ.25.89 లక్షలుగా పేర్కొంది. ఇంతక్రితం ధరలతో పోల్చితే దాదాపు రూ.2.30 లక్షల మేర ఆదా చేసుకోవడానికి వీలుందని అంచనా. జడ్‌ఎస్ ఇవిలో ఇటీవల ఎడిఎఎస్ లెవల్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. ఈ మోడల్‌పై రూ.50వేల వరకు ఎక్సేంజ్ బోనస్ ప్రారంభమవుతుందని పేర్కొంది.

నగరంలో డిబి 12 కూపే విడుదల



హైదరాబాద్ : బ్రిటీష్ అల్ట్రా లగ్జరీ స్పోర్ట్స్ కార్ దిగ్గజం ఆస్టన్ మార్టిన్ శనివారం హైదరాబాద్‌లో తన డిబి 12 కుపేను విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.4.59 కోట్లుగా ఉంటుందని ఆస్టన్ మార్టిన్ సేల్స్, బ్రాండ్ మేనేజర్ జై మెహ్రా తెలిపారు. 2023లో ఆస్టన్ మార్టిన్ డిబి12, మార్పును కలిగించే నిజమైన మోడల్ రాకతో ఇంతకు ముందు కంటే మెరుగ్గా ఉంటుందని అన్నారు. 1928లో తొలిసారి తమ కారు భారత్‌కు దిగుమతయ్యిందని పేర్కొన్నారు.

ముస్సిపల్ కార్మికుల సమ్మె 10కి వాయిదా

- తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మున్సిపల్ కార్మికుల సమ్మె ఈనెల 10వ తేదీకి వాయిదా వేసినట్టు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) తెలిపింది. శనివారం యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ప్రభుత్వం చర్చలకు సిద్ధమైన నేపథ్యంలో ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను చర్చల అనంతరం సమస్యలు పరిష్కారం కాకపోతే 10 నుంచి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించినట్టు వెల్లడించింది. ఈ మేరకు శనివారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రా నర్సింహులు, ఉపాధ్యక్షులు పి.సుధాకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ 8, 9 తేదీల్లో మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలనీ, ఆంధ్రప్రదేశ్ లో చెల్లిస్తున్నట్టుగా నెలకు రూ.21 వేలు చెల్లించాలనీ, కొత్తగా నియామకం చేసిన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలనీ, ఇన్సూరెన్స్ కల్పించాలనీ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, తదితర సమస్యలను పరిష్కరించాలని యూనియన్ సెప్టెంబర్ 25న ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం నుంచి సమ్మె ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పేషీ నుంచి డీఎంఏకు ఆదేశాలొచ్చాయి. దీంతో అక్టోబర్ 9న యూనియన్‌తో డీఎంఏ చర్చలు జరపనున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు తగిన కృషి చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు పాలడుగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి రాజమల్లు, ఎర్రా నర్సింహులు, కార్యదర్శి పి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రెండో పీఆర్సీ చైర్మెన్‌గా ప్రభుత్వం నియమించిన ఎన్ శివశంకర్‌కు వారు అభినందనలు తెలిపారు. రకరకాల క్యాటగిరీలలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత లేదనీ, వేతనాలు అమలు కావటం లేదని తెలిపారు. ఒకటో పీఆర్సీ సిఫారసుల ప్రకారం కేటగిరీల వారిగా వేతనాలు చెల్లించటం లేదని పేర్కొన్నారు. వీటిని పరిష్కరించేందుకు తగిన కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.తమ సమస్యలను పీఆర్సీ కమిటీకి తెలియజేసేందుకు యూనియన్‌కు తగిన సమయం ఇవ్వాలని కోరారు.

పారదర్శకత...తటస్థత ఎండమావులేనా?

ఎన్నికల కమిషన్ స్వతంత్రతపై నీలినీడలు

- మితిమీరుతున్న పాలకుల జోక్యం
- మన్మోహన్ నుండి మోడీ వరకూ అదే తీరు



న్యూఢిల్లీ : భారత ఎన్నికల కమిషన్ (ఈసీ) స్వతంత్రత, పారదర్శకత రోజురోజుకూ మసకబారుతోంది. ఈసీ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం పెరిగిపోతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర అధికారుల నియామక ప్రక్రియ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తప్పించడం, ఈ వ్యవహారాన్ని పాలకులు పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకోవడం దేనికి సంకేతం?. ఎన్నికల సంఘంలోని వారు తమ అడుగులకు మడుగులొత్తాలని కేంద్రంలోని పెద్దలు కోరుకుంటారు. వాస్తవానికి ఎన్నికల కమిషన్ అనేది పూర్తి స్వతంత్ర సంస్థ. అయితే కొద్ది మంది మినహా మిగిలిన ఎన్నికల అధికారులందరూ పాలకుల తాబేదారులుగా వ్యవహరిస్తూ ఈసీ స్వతంత్రతను నీరుకారుస్తున్నారు.

రాజ్యాంగం ఇచ్చిన బహుమతి

ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తి ప్రధాని ఇష్టానికి అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది. అదే వ్యక్తి ఎన్నికల అధికారిగా నియమితుడైతే సర్వ స్వతంత్రుడు. తటస్థుడు. ప్రధాని ఇష్టాఇష్టాలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం లేదు. తనను కలవాల్సిందిగా ప్రధాని ఆయనను పిలవకూడదు. ఎన్నికల కమిషనర్‌ను ప్రధాని నియమించవచ్చు. కానీ ఆదేశాలు జారీ చేయకూడదు. ఆయనను తొలగించకూడదు. స్వతంత్ర ఎన్నికల కమిషన్ అనేది దేశానికి రాజ్యాంగం ఇచ్చిన బహుమతి. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం దాని విధి. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు సైతం అనేక సందర్భాలలో నొక్కి చెప్పింది. కానీ నేడు జరుగుతున్నదేమిటి?

రాజ్యాంగ ఉల్లంఘనే...

2021 డిసెంబర్‌లో ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శితో సమావేశం కావాలంటూ ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు, మిగిలిన ఇద్దరు కమిషనర్లకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) కబురు పెట్టింది. ఇది కచ్చితంగా రాజ్యాంగ ఉల్లంఘనే. విషయం ఎంత అత్యవసరమైనది అయినా, ఎంత ముఖ్యమైనది అయినా ఇలా పిలవడం తప్పు. గతంలోకి వెళితే...2006 జూన్‌లో ఖురేషీకి అప్పటి ప్రధాని ముఖ్య కార్యదర్శి పులోక్ ఛటర్జీ ఫోన్ చేశారు.

ఖురేషీని ఎన్నికల కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వం భావిస్తోందని, అయితే ఐఏఎస్‌కు ఆయన రాజీనామా చేయాల్సి ఉంటుందని దాని సారాంశం. ఈ షరతు ఎందుకు విధించారో ఖురేషీకి అర్థం కాలేదు. ఎన్నికల కమిషన్‌ను ప్రభుత్వానికి, పాలకులకు దూరంగా ఉంచాలన్న రాజ్యాంగ నిబంధనను ఇది ఉల్లంఘించడం కాదా? ఆ తర్వాత ఖురేషీ ఎన్నికల కమిషనర్‌గా నియమితులు కావడం, ఆయనకు, ప్రధానికి మధ్య అడ్డుగోడలు ఏర్పడడం వేరే విషయం.

సీజేను పిలవగలరా?

సీఈసీని, ఇతర ఎన్నికల కమిషనర్లను ప్రధాని పిలవడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. ఇది ఆమోదయోగ్యం కాని చర్య. న్యాయ సంస్కరణలపై చర్చించేందుకు ధర్మాసనంలోని ఇతర న్యాయమూర్తులతో సహా హాజరు కావాల్సిందిగా భారత ప్రధాన న్యాయమూర్తిని ప్రధాని ముఖ్య కార్యదర్శి పిలవగలరా? ఒకవేళ అలా చేస్తే ఆయన కోర్టు ధిక్కరణ కేసును ఎదుర్కోవాల్సి వస్తుంది. తటస్థత, స్వతంత్రత విషయాలలో సుప్రీంకోర్టుకు, ఎన్నికల కమిషన్‌కు మధ్య తేడా ఏమీ ఉండదు. ఈ రెండూ స్వతంత్ర, రాజ్యాంగ సంస్థలే. కార్యనిర్వాహక వ్యవస్థతో సంబంధం లేనివే. సమావేశం ఎందుకు నిర్వహిస్తున్నారో, దానిలో ఏమి చర్చిస్తారో తెలియకుండా ప్రధాని ముఖ్య కార్యదర్శి ఈసీకి కనీసం ఫోన్ కూడా చేయకూడదు. రాజకీయ నాయకులు ప్రతిరోజూ పిటిషన్లు, ఫిర్యాదులు, సూచనలతో ఎన్నికల కమిషన్‌ను కలుస్తుంటారు. అయితే అదంతా పారదర్శకంగా జరుగుతుంది.

ప్రొటోకాల్ విషయానికి వస్తే ప్రధాన ఎన్నికల కమిషనర్ తొమ్మిదో స్థానంలో ఉండగా, ప్రధాని ముఖ్య కార్యదర్శి 23వ స్థానంలో ఉన్నారు. మరి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఉన్నత స్థాయి వ్యక్తిని ఓ అధికారితో జరిగే సమావేశానికి హాజరు కావాలని ఎలా పిలుస్తారు? చట్టపరమైన, రాజ్యాంగ పరమైన వ్యవహారాలలో ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే న్యాయ మంత్రిత్వ శాఖకు ఈ విషయం తెలియదా?

ముందుకు సాగని సంస్కరణల ప్రక్రియ

మన్మోహన్ ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన వీరప్ప మొయిలీ ఒక రోజు ఖురేషీకి ఫోన్ చేశారు. 'మీరు ఎన్నికల సంస్కరణల గురించి ప్రస్తావిస్తున్నారు. మీరు నా కార్యాలయానికి టీ తాగడానికి ఎందుకు రాకూడదు? వస్తే సంస్కరణలపై చర్చిద్దాము' అని సూచించారు. ఈ ఆహ్వానాన్ని ఖురేషీ తోసిపుచ్చారు. పైగా ఈసీ కార్యాలయానికి రావాల్సిందిగా మొయిలీనే ఆహ్వానించారు. దీనికి ఓకే చెప్పిన మొయిలీ ఆ మర్నాడు నలుగురు అధికారులతో కలిసి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి వెళ్లారు. అయితే కేవలం మూడు గంటలు చర్చిస్తే ఒరిగేదేముంటుంది? ఆ తర్వాత కూడా సంప్రదింపులు కొనసాగాయి. సంస్కరణలు కార్యరూపం దాల్చే సమయానికి మొయిలీని వేరే మంత్రిత్వ శాఖకు మార్చారు. జాతీయ ఏకాభిప్రాయం కోసం మొయిలీ ప్రయత్నిస్తున్న తరుణంలో ఆయనను మార్చి సల్మాన్ ఖుర్షీద్‌ను న్యాయ శాఖ మంత్రిగా నియమించడంపై నిరసన తెలుపుతూ ప్రధానికి ఖురేషీ ఫోన్ చేశారు. అయితే దీనిని మన్మోహన్ తేలికగా తీసుకున్నారు. ఆందోళన చెందవద్దని, మొయిలీ మొదలు పెట్టిన పనిని ఖుర్షీద్ ముందుకు తీసికెళతారని చెప్పారు. ఆ తర్వాత ఖుర్షీద్ ఎన్నికల కమిషన్ కార్యాలయానికి వెళ్లి చర్చలు జరిపినప్పటికీ సంస్కరణల ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఇవన్నీ స్వయంగా ఎలక్షన్ కమిషన్ మాజీ చీఫ్ ఎస్‌వై ఖురేషీయే చెప్పడం గమనార్హం. ఆయన రాసిన "ఇండియాస్ ఎక్స్‌పర్మెంట్ విత్ డెమోక్రసీ : ది లైఫ్ ఆఫ్ ఏ నేషన్ త్రూ ఇట్స్ ఎలక్షన్స్" అనే పుస్తకంలో ఇలాంటి విషయాలనేకం చెప్పారు. ఎన్నికలకు ముందు ప్రధాని కార్యాలయ ముఖ్య కార్యదర్శితో పీఎంఓలో కానీ, ఈసీ కార్యాలయంలో కానీ సమావేశం కావడం అనేక అనవసరపు అనుమానాలకు తావిస్తుంది. దేనిపై చర్చించారో ఎవరికి తెలుసు? ఎన్నికల తేదీలపైనా లేదా మరే విషయంపైనా? ఇలాంటి ఉదంతాలు పునరావృతం కావడం మంచిది కాదు.

చైనా నిధులు అబద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఎఫ్‌ఎస్‌ఐఆర్ కాపీ తాజాగా వెలుగుచూసిన నేపథ్యంలో న్యూస్ క్లిక్ పోర్టల్ స్పందించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. తమకెలాంటి నిధులూ రాలేదని, ఢిల్లీ పోలీసులు చేస్తున్నవన్నీ నిరాధార ఆరోపణలని కొట్టిపారేసింది. మీడియా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించే కుట్రగా దీన్ని అభివర్ణించింది. చైనా నుంచి గానీ, ఆ దేశానికి చెందిన సంస్థల నుంచి గానీ తమకు ఎలాంటి నిధులూ అందలేదని న్యూస్ క్లిక్ పేర్కొంది. హింసను ప్రేరేపించడం, ప్రోత్సహించడం వంటి చర్యలకు తాము పూర్తిగా వ్యతిరేకమని తెలిపింది. వాస్తవిక అంశాలను అందించడమే తమ ఉద్దేశమని, న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ కవరేజీ చూస్తేనే ఆ విషయం అవగతమవుతుందని స్పష్టం చేసింది.న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థ, ఆ సంస్థ మానవ వనరుల విభాగాధిపతి అమిత్ చక్రవర్తిపై ఢిల్లీ పోలీసులు ఉపా కింద కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందాయని, కొంత మంది వ్యక్తులతో కలిసి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు వీరు ప్రయత్నించారని ఎఫ్ఐఆర్‌లో ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారు.

న్యూస్‌క్లిక్‌కు మద్దతుగా కొనసాగుతున్న ఆందోళనలు

పత్రికా సంఘాలు, మానవ హక్కుల సంస్థలు, విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన ర్యాలీలు, ప్రదర్శనలు దేశ వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ), డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డీవైఎఫ్ఐ), సీఐటీయూ, ఏఐకేఎస్, ఐలు, ఐద్వా, ఏఐఏడబ్ల్యూయూ, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు జరుగుతున్నాయి. బీహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో ఆందోళనలు పెద్ద ఎత్తున జరిగాయి.వందలాది మంది జర్నలిస్టులు, హక్కుల కార్యకర్తలు, రాజకీయ నేతలు సంఘీభావం తెలిపారు.

30 దేశాల నుంచి సంఘీభావం
ప్రబీర్, చక్రవర్తిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్

న్యూస్‌క్లిక్‌కి అంతర్జాతీయ మద్దతు లభించింది. న్యూస్‌క్లిక్ జర్నలిస్టులపై దాడి, అరెస్టును, అణచివేతను ఖండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, కళాకారులు, విద్యావేత్తలు న్యూస్‌క్లిక్‌కు మద్దతు తెలిపారు. ఈ మేరకు సంతకాలు చేసి ప్రకటన విడుదల చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం కింద అరెస్టై, పోలీసు కస్టడీలో ఉన్న న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థ, నిర్వాహకుడు అమిత్ చక్రవర్తిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ లేఖపై రాజకీయ నేతలు ఎస్ప జికోడ్, మాక్యఫిలి, దక్షిణాఫ్రికాలోని కుటీర నివాసితుల ఉద్యమ నేతలు మొహపి, సిన్ ఫెయిన్ ఎంపి క్రిస్ హజార్డ్, దక్షిణాఫ్రికా కమ్యూనిస్ట్ పార్టీ సెక్రటరీ జనరల్ సోలీ మపైలా, బ్రియాన్ బెకర్, ఎగ్జిక్యూటివ్ సంతకం చేశారు. జాకోబిన్ మ్యాగజైన్ వ్యవస్థాపకుడు, ది నేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ సుంకర, ది ఎంపైర్ ఫైల్స్‌కు చెందిన అబ్బీ మార్టిన్, మైక్ ప్రిస్నర్, ది ఇన్‌సైట్ వార్తాపత్రిక మేనేజింగ్ ఎడిటర్, పాన్ ఆఫ్రికన్ టెలివిజన్ వ్యవస్థాపకుడు క్వేసి ప్రాట్ జూనియర్ వంటి ప్రఖ్యాత పాత్రికేయులు, రచయితలు సంతకం చేశారు. లాస్ ఏంజెల్స్‌లోని చరిత్రకారుడు, జర్నలిస్ట్, ది మార్నింగ్ స్టార్ సంపాదకులు బెన్ చాకో, రోజర్ మెకెంజీ, హాస్యనటుడు, జర్నలిస్ట్ లీ క్యాంప్ ఆఫ్ డేంజరస్ మైండ్స్, రానియా ఖాలెక్, యూజీస్ పురియర్ ఆఫ్ బ్రేక్‌త్రూ న్యూస్ సంతకాలు చేశారు. వికీలీక్స్ జూలియన్ అసాంజే సహ వ్యవస్థాపకుడు గాబ్రియేల్ షిప్టన్ కూడా భారతదేశంలో పత్రికా స్వేచ్ఛపై దాడులను తిరస్కరిస్తూ లేఖపై సంతకం చేశారు.

అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెనిన్, బొలీవియా, బ్రెజిల్, కెనడా, చిలీ, చైనా, క్రొయేషియా, క్యూబా, ఈక్వెడార్, ఈజిప్ట్, జర్మనీ, గ్వాటెమాల, హైతీ, ఇండియా, ఐర్లాండ్, ఇటలీ, జమైకా, కెన్యా, లెబనాన్, మలేషియా, మెక్సికో, పెరూ, ప్యూర్టో రికో, రష్యా దక్షిణాఫ్రికా, స్వీడన్, ట్రినిడాడ్ మరియు టొబాగో, యూకె, యూఎస్, వెనిజులాతో సహా 30 దేశాల నుండి సంతకం చేసినవారు ఉన్నారు. అక్టోబర్ 3న న్యూస్‌క్లిక్, వేధింపులకు గురైన, నిర్బంధానికి గురైన వారికి మద్దతు, సంఘీభావం వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మద్దతు రావడం గమనార్హం. న్యూస్‌క్లిక్ ప్రజాస్వామ్యాన్ని బలపరిచే మీడియా ఔట్‌లెట్, ఇది వెలుగును ప్రకాశిస్తుందని పేర్కొన్నారు. గౌరవం, మార్పు కోసం నినదిస్తుందని, సమాజంలోని అట్టడుగు, అణచివేతకు గురవుతున్న రంగాలవారి వాణిని వినిపిస్తున్నదని తెలిపారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కేరళలో న్యూస్‌క్లిక్ మాజీ జర్నలిస్ట్ ల్యాప్‌టాప్, ఫోన్ స్వాధీనం చేసుకున్న ఢిల్లీ పోలీసులు
సీపీఐ(ఎం) ఢిల్లీ కార్యదర్శి తెలుసా? అంటూ ప్రశ్నలు

కేరళలో న్యూస్‌క్లిక్ మాజీ జర్నలిస్ట్ ల్యాప్‌టాప్, ఫోన్‌ను ఢిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్ బృందం పత్తనంతిట్టలోని న్యూస్‌క్లిక్ మాజీ జర్నలిస్ట్ అనూషా పాల్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. న్యూస్‌క్లిక్‌కు ఫండింగ్ గురించి, సంస్థతో ఉన్న సమయంలో ఆమె రిపోర్టింగ్ అసైన్‌మెంట్‌ల గురించి వారు ప్రశ్నించారు. సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కె.ఎం తివారీ తెలుసా? అని పోలీసులు అడిగారని ఆమె మీడియాకు తెలిపారు.

పోలీసులు తన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను కూడా తీసుకువెళ్లారని, వీలైనంత త్వరగా న్యూఢిల్లీలోని తమ కార్యాలయానికి హాజరు కావాలన్నారని ఆమె చెప్పారు. ఆమె 2018 నుంచి 2022 వరకు న్యూస్‌క్లిక్ కోసం పనిచేశారు. ప్రస్తుతం వికలాంగుల హక్కుల కోసం జాతీయ వేదిక రిసెర్చర్‌గా ఉన్నారు. న్యూస్‌క్లిక్‌పై దాడిని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఖండించారు. ఇది స్వతంత్ర పత్రికలను ఇబ్బంది పెట్టడానికి ఉద్దేశించిన ఫాసిస్ట్ చర్య అని విమర్శించారు.

గాజాపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు

(మొదటిపేజీ తరువాయి)

జరిపిన ఆకస్మిక రాకెట్ దాడులకు ప్రతీకారంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఏకంగా యుద్ధం ప్రకటించింది. ఇజ్రాయిలీ వైమానిక దళాలు జరిపిన బాంబు దాడుల్లో 198 మంది మరణించారని, మరో 61600మందికి పైగా గాయపడ్డారని పాలస్తీనా వార్తా సంస్థ వాఫా తెలియజేసింది. ఇరు పక్షాల మధ్య ఈ స్థాయిలో భీకర దాడులు జరగడం గత యాభై ఏళ్లలో ఇదే మొదటిసారి. గాజాలో హెల్త్ ఎమర్జెన్సీని విధిస్తున్నట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ తన మంత్రివర్గ సహచరులతోను, పిఎల్ఓ కార్యవర్గ సభ్యులతోను, రక్షణ దళాల ఉన్నతాధికారులతోను శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. పాలస్తీనీయుల ప్రాణాలను రక్షించేందుకు, వారిలో దృఢత్వాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. హమాస్ రాకెట్ దాడి గురించి ప్రస్తావిస్తూ పాలస్తీనీయులకు తమను తాము రక్షించుకునే హక్కు ఉందని అన్నారు. హమాస్ చర్యను ఇరాన్ ప్రశంసించింది.

అల్‌అక్సా మసీదును ఇజ్రాయిలీ సైన్యం అపవిత్రం చేసినందుకు ప్రతీకారంగా ఇజ్రాయిలీ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని శనివారం ఉదయం హమాస్ జరిపిన రాకెట్ దాడిలో 22 మంది చనిపోయారని,హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయిల్ భూ భాగంలోకి చొరబడి కొంతమంది సైనికులను బందీలుగావించారని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. ఇజ్రాయిల్ రక్షణక్షణ మంత్రి కూడా దీనిని ధ్రువీకరించారు. . ఇందుకు శత్రువులు భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన ప్రకటించారు. న్యాయ వ్యవస్థ అధికారాలను హరించే చట్టాన్ని తీసుకువచ్చి, రాజకీయంగా తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు' దేశం యుద్ధంలో ఉంది' అని ప్రకటించారు. హమాస్ గతంలో ఎన్నడూ లేనంత భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఇటీవల కాలంలో పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ ఆర్మీ, సెటిలర్ గ్యాంగ్‌ల దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి. పాలస్తీనా భూ భాగాల ఆక్రమణను అవి కొనసాగిస్తూనే ఉన్నాయి. దీనిపై పాలస్తీనీయుల్లో ఉన్న ఆగ్రహం, నెతన్యాహు తన అధికారాన్ని సుస్థిర పరచుకునేందుకు న్యాయ వ్యవస్థ అధికారాలను కబళించడంపై సైన్యంతో సహా ఇజ్రాయిలీయులు పెద్ద యెత్తున వీధుల్లోకి వస్తుండడం,,అలాగే ఇజ్రాయిల్-సౌదీ అరేబియా మధ్య సయోధ్యకు అమెరికా యత్నాలు ఒక కొలిక్కి వస్తున్న దశలో హమాస్ ఈ ఆకస్మిక దాడికి దిగడం గమనార్హం.

తొక్కి చంపేసిన ఏనుగు

- జూపార్కులో ఏనుగు దాడిలో యానిమల్ కీపర్ మృతి

నవతెలంగాణ - ధూల్‌పేట్

హైదరాబాద్ జూపార్కులో యానిమల్ కీపర్‌పై ఓ ఏనుగు దాడిచేసి తొక్కి చంపేసింది. మూడేండ్ల కిందటే ఉద్యోగంలో చేరిన ఆ యానిమల్ కీపర్ ప్రాణం కోల్పోయాడు. వివరాలిలా ఉన్నాయి.. తాడ్బన్ ప్రాంతానికి చెందిన షెహబాజ్(23) జూపార్కులోని ఏనుగుల వద్ద కీపర్‌గా పని చేసేవాడు. శనివారం సాయంత్రం సమయంలో ఏనుగుల మోట్ వద్దకు వెళ్లగా విజయ్ అనే ఏనుగు అతన్ని తొండంతో లాగి కిందపడేసి తొక్కింది. అతనితోపాటు పనిచేస్తున్నవారు తేరుకునే లోగానే కాళ్లతో బలంగా తొక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. షెహబాజ్ తండ్రి మహ్మద్ ఎజాజ్ కూడా జూపార్కులో పనిచేసేవాడు. నాలుగేండ్ల కిందట గుండెపోటుతో మృతిచెందడంతో తండ్రి స్థానంలో కారుణ్య నియామకంలో భాగంగా షెహబాజ్‌కు ఉద్యోగం లభించింది. అతను ఇలా ఏనుగు దాడిలో ప్రాణం కోల్పోడంతో కుటుంబం వీధినపడే పరిస్థితి వచ్చింది. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. జూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబం..

ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో అతని కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. అతనికి తల్లి, నలుగురు సోదరీలు ఉన్నారు. ఇంటికి ఆసరాగా ఉన్న కుమారుడు చనిపోవడంతో వారు కన్నీరుమున్నీరవుతున్నారు. షెహబాజ్‌కు ఇటీవలే నిశ్చితార్థం జరిగినట్టు తెలిసింది.

మా ప్రతినిధి బృందానికి సమయం కేటాయించండి

- పీఆర్సీ చైర్మెన్‌కు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రెండో పీఆర్సీ చైర్మెన్‌గా నియమించడం పట్ల ఎన్ శివశంకర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి జె కృష్ణారెడ్డి నేతృత్వంలో శనివారం హైదరాబాద్‌లో కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 1.30 లక్షల మందికి సంబంధించిన వేతనాలు, ఇతర అంశాలను పీఆర్సీ కమిటీకి తెలియజేసేందుకు తగిన సమయం కేటాయించాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 25 ఏండ్లకుపైగా పనిచేస్తూ అతితక్కువ వేతనాలతో, తీవ్రమైన పనిభారంతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగ భద్రత వస్తుందనీ, కుటుంబాలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉద్యమంలో భాగస్వాములయ్యారని వివరించారు. రాష్ట్రంలో మండల కార్యాలయాల నుంచి సచివాలయం వరకు ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నాలుగు కోట్ల మంది ప్రజలకు అనేక సేవలందిస్తున్నారని తెలిపారు. తొలి పీఆర్సీ కమిటీకి వారి సమస్యలను వివరించడంతో కమిషన్ వాటిని పరిగణనలోకి తీసుకుందని గుర్తు చేశారు. రెండో పీఆర్సీ కమిటీ దృష్టికి సమస్యలను తెచ్చేందుకు తగిన సమయం కేటాయించాలని కోరారు.

బకాయిలు చెల్లిస్తాం



ఉద్యోగులు ఆందోళన చెందొద్దు

- 15 నుంచి 'గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్' :'ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవంలో టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"టీఎస్ఆర్టీసీ ఆర్థిక కష్టాల్లో ఉన్నా, 2017 నుంచి విడతల వారీగా పెండింగ్‌లో ఉన్న 9 డీఏలు చెల్లించాం. బకాయిల విషయంలో ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారికి ఇవ్వాల్సిన వాటితో పాటు సీసీఎస్ సొమ్ము, బాండ్లకు సంబంధించిన ప్రతి రూపాయిని చెల్లిస్తాం. దానికోసం ప్రత్యేకంగా ఒక ప్రణాళికను రూపొందించాం. త్వరలోనే ఆర్టీసీ కార్మికులకు రావల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలను అందిస్తాం" అని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని టీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో శ్రావణమాసం, రాఖీ పౌర్ణమి ఛాలెంజ్‌లు, జోనల్ స్థాయి ఉత్తమ ఉద్యోగులు, ఎక్స్ ట్రా మైల్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. దీనికాయన ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. సంస్థ ప్రకటించిన 'ఛాలెంజ్'ల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రీజియన్లకు ట్రోఫీలను అందజేసి, మాట్లాడారు. ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తూనే, సిబ్బంది సంక్షేమానికి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ మాసాల్లో సంస్థలోకి కొత్తగా వెయ్యి డీజిల్ వస్తున్నాయని చెప్పారు. కొద్దిరోజుల్లోనే హైదరాబాద్‌లో పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు.

ప్రయాణీకుల ఆదరణ, ఉద్యోగుల సమిష్టి కృషి, అధికారుల ప్రణాళిక వల్లే సంస్థకు సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. రాబోయే వంద రోజులు సంస్థకు ఎంతో కీలకమని తెలిపారు. దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతితో పాటు శుభముహూర్తాలు కూడా ఎక్కువగా ఉన్నాయనీ, ఈ నేపథ్యంలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలను అందించా ల్సి ఉంటుందన్నారు. దానికోసమే ఈనెల 15 నుంచి జనవరి 22 వరకు వంద రోజుల 'గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్' నిర్వహిస్తున్నట్టు వివరించారు. పండుగల కు సిబ్బంది చేస్తోన్న త్యాగం గొప్పదని, ఇంట్లో కుటు ంబ సభ్యులను, బంధుమిత్రులను విడిచి విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. పండుగ సమయాల్లో పోలీసు, రవాణా శాఖలు సంస్థకు సహకరిస్తున్నాయని చెప్పారు. 286 మందికి అవార్డులు అందచేశారు. అవార్డు గ్రహీతల్లో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, హెల్పర్లు, శ్రామిక్‌లు, సూపర్‌వైజర్లు, డిపో మేనేజర్లు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు, రీజినల్ మేనేజర్లు ఉన్నారు. టీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్, సీఎంఈ రఘునాథరావు, సీఎఫ్ఎం విజయ పుష్ప, సీసీవోఎస్ విజయ భాస్కర్, సీసీఈ రాంప్రసాద్, సీటీఎం (కమర్షియల్) సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకుల కాంట్రాక్టు ఉద్యోగుల కొనసాగింపు

- వేతనాలు 30 శాతం పెంపు
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 29 మినీ గురుకులాల్లో పని చేస్తున్న 418 మంది కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ సహాయ కార్యదర్శి హరిత శనివారం (జీవోనెంబర్ 1407) ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు వారి సర్వీసులను కొనసాగిస్తున్నట్టు తెలిపారు. 418 మంది వేతనాలను 30 శాతం పెంచుతున్నట్టు పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల తెలంగాణ మినీగురుకులం ఉద్యోగుల సంఘం (టీఎస్‌యూటీఎఫ్ అనుబంధం) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమావత్ జ్యోతి, బాణోత్ లక్ష్మి, ఉపాధ్యక్షులు కవిత, అనూష హర్షం ప్రకటించారు. వేతనాలను పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, కార్యదర్శి నవీన్ నికోలస్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవికి కృతజ్ఞతలు తెలిపారు.

రుణమాఫీ అయ్యేదెప్పుడో..!

ఇంకా సగానికి పైగా దక్కని మాఫీ

- పలు బ్యాంకులు, బ్రాంచీల్లో పైసా మాఫీ కాలేదు..
- డీఏవో ఆఫీస్ హెల్ప్‌సెంటర్‌కు రైతుల క్యూ..
- ప్రాసెస్‌లో ఉందని ఏవోల సమాధానం
- ఎన్నికలు సమీపిస్తుండటంతో రైతుల్లో ఆందోళన



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:
రూ.లక్షలోపు పంట రుణాల మాఫీ విషయంలో ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. 2018 ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు రూ.లక్షలోపు రుణమాఫీ అన్న ప్రభుత్వం మళ్లీ ఎన్నికలు వచ్చేంత వరకు దీన్ని సాగదీసింది. రైతును పరిగణలోకి తీసుకోకుండా కుటుంబం మొత్తానికి రూ.లక్ష మాఫీ చేసింది. అగ్రిగోల్డ్‌లోన్స్‌ను సైతం మాఫీ చేస్తామని నాడు ప్రకటించినా నేడు దాని ఊసే లేదు. కుటుంబం ప్రాతిపదికన సెప్టెంబర్ 16వ తేదీలోపు వందశాతం రుణమాఫీ ఇస్తామని గడువు పెట్టింది. కానీ నిర్దేశిత తేదీలోపు 25శాతం మంది రైతుల రుణాలు కూడా మాఫీ చేయలేకపోయింది. జాప్యానికి సాంకేతిక కారణాలను సాకుగా చూపుతోంది. వారం, పది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆధార్‌కార్డు, బ్యాంకు పుస్తకాలు పట్టుకుని జిల్లా సమీకృత భవన సముదాయాల్లోని జిల్లా వ్యవసాయశాఖ అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అక్కడి హెల్ప్‌డెస్క్‌లో వాకబు చేస్తే ప్రాసెస్‌లో ఉందనే సమాధానం వస్తుంది తప్ప.. మాఫీ కావడం లేదు. బ్యాంకులకు వెళ్లినా ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదని రైతులు వాపోతున్నారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ ప్రకటనలకు క్షేత్రస్థాయి పరిణామాలకు పొంతన లేకుండా ఉందని మండిపడుతున్నారు. ప్రభుత్వ గణాంకాలకు వాస్తవ పరిస్థితులకు కూడా పోలిక లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

సాంకేతిక సాకులు..

సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు అందాల్సిన డబ్బులు బ్యాంకుల నుంచి వెనక్కి వచ్చాయని మంగళవారం వ్యవసాయశాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి ప్రకటన విడుదల చేశారు. రుణమాఫీ సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు. రుణమాఫీపై సందేహాలుంటే 040-23243667 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.12,617 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసినట్టు ప్రభుత్వం పేర్కొంది. తద్వారా 22.46 లక్షల మంది రైతులు లబ్ది పొందారంటోంది. ఇంకా 7.15 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,400 కోట్లు మాత్రమే జమ చేయాల్సి ఉందంటోంది. అర్హులైన ప్రతిరైతుకూ రుణమాఫీ అందుతుందని చెబుతోంది. గణాంకాలు బాగానే ఉన్నా క్షేత్రస్థాయి పరిశీలనలో దీనికి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. ఒకే వ్యక్తికి ఒకటికి మించి బ్యాంకుల్లో రుణాలు ఉంటే ఏ బ్యాంకులోది పరిగణలోకి తీసుకోవాలో ఇంత వరకూ స్పష్టం కాని పరిస్థితి. అర్బన్ బ్యాంకుల్లో క్రాప్‌లోన్ తీసుకున్న రైతుల పరిస్థితి కూడా గందరగోళంగా ఉంది. ఫ్యామిలీ గ్రూపింగ్ కూడా కష్టతరంగా మారింది. ఒక కుటుంబంలో నలుగురికి లోన్లు ఉంటే ఎవరి రుణాన్ని పరిగణలోకి తీసుకోవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. సహకార సంఘాల్లో పంటరుణాలు తీసుకున్న కొందరు రైతుల లోన్ అకౌంట్ నంబర్లతో పాటు ఆల్ఫాబెట్స్‌ను కూడా జత చేశారు. అలా అంకెలకు ఇంగ్లీష్ అక్షరాలను జోడించి లోన్‌అకౌంట్ నంబర్ ఇచ్చినా మాఫీ వర్తించలేదు. ఖమ్మం జిల్లాలో పదికి పైగా సహకార సంఘాల్లో ఇంత వరకూ ఒక్కపైసా కూడా జమకాలేదు.

ఖమ్మం జిల్లాలో మాఫీ కటకట..

ఖమ్మం జిల్లాలో రుణమాఫీ కష్టంగా సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా 3.21 లక్షల మంది రైతులకు గాను ఇప్పటి వరకు 89,093 మంది రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయి. అంటే నూటికి 29 మంది రుణాలు మాత్రమే మాఫీ కాగా ఇంకా 70శాతం మందికి పైగా ఎదురుచూస్తున్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం రూ.2,430 కోట్లు మాఫీ కావాల్సి ఉండగా రూ.374 కోట్లు మాత్రమే సోమవారం నాటికి మాఫీ అయ్యాయి. ఇంకా రూ.2,056 కోట్ల రుణాల మాఫీ కోసం 2.31 లక్షల మందికి పైగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు రూ.50వేల నుంచి రూ.1.22 లక్షల మధ్య ఉన్న రైతుల రుణాల్లో రూ.లక్ష లోపు మాఫీ చేశారు.

మంత్రి ఇలాకాలో 'గ్రామీణ బ్యాంకు' రైతుల ఇక్కట్లు..
ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నియోజకవర్గంలోని పాపటపల్లి, జీకే బంజర, వీఆర్ బంజర, చిమ్మపూడి గ్రామాల్లోని 1821 మంది రైతులు ఖమ్మం నగరంలోని ఏపీజీవీబీ బురహాన్‌పురం బ్రాంచీలో రూ.లక్షకు పైగా రుణం తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం 411 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయింది. వారంరోజుల్లో ఎన్నికల కోడ్ వస్తే పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఒక్క బ్యాంకులోనే ఉన్నా మాఫీ చేయలేదు..



నాకు ఏపీజీవీబీ బ్యాంకులో రుణం ఉంది. రూ.లక్ష తీసుకుంటే అది రూ.2 లక్షలయింది. బ్యాంకు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవట్లేదు. వ్యవసాయాధికారి కార్యాలయానికి వెళ్లమంటే కలెక్టరేట్‌కు వచ్చా. ప్రాసెస్‌లో ఉందని చెప్పారు. ఇప్పటి వరకు రూ.1.25 లక్షల లోపు ఉన్న రుణాల్లో రూ.లక్ష మాఫీ అయ్యాయంటున్నారు. రూ.2 లక్షల వరకు మరికొంత సమయం పడుతుందంటున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. మాఫీ అవుతుందో లేదోనని భయంగా ఉంది.

- బాణోత్ లింగా, ఆరెకోడుతండా



టీపీసీసీ కల్లుగీత కార్మిక విభాగం చైర్మెన్‌గా నాగరాజుగౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్
టీపీసీసీ కల్లుగీత కార్మిక విభాగం నూతన చైర్మెన్‌గా నాగరాజు గౌడ్‌ను నియమించింది. ఈమేరకు శనివారం టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశమేరకు మహేష్ కుమార్ గౌడ్ ఆయన్ను నియమించించారు. కాంగ్రెస్ పార్టీ కల్లు గీత విభాగాన్ని కొత్త ఏర్పాటు చేసింది.

పోలీసు ఉద్యోగాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్స్ హవా : డైరెక్టర్ శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
పోలీసు ఉద్యోగాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్స్‌లో హవా చాటాయని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా బ్రాంచీల నుంచి శిక్షణ పొందిన 2, 260 మంది అభ్యర్థుల్లో 381 మంది పోలీసు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, కార్యదర్శి రాహుల్‌బొజ్జా అభినందించారు. కృషి పట్టుదల ఉంటే తమ లక్ష్యాన్ని సాధించగలరని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీ రాథోడ్ సోనియాసంతోష్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్
నిర్మల్ నియోజకవర్గానికి చెందిన జెడ్పీటీసీ రాథోడ్ సోనియా సంతోష్ కాంగ్రెస్‌లో చేరారు. వారికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంతోష్‌తోపాటు డీసీసీబీ మాజీ డైరెక్టర్ గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, రాంపూర్ గ్రామ సర్పంచ్ గోవింద్‌రెడ్డి, జేఏసీ నాయకులు కొట్టే శేఖర్, ఇతర నేతలు చేరారు.

తొలి తరం వాగ్గేయకారుడు సుద్దాల ..

- అరుణోదయ విమలక్కకు 2023 హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారం
- బ్రోచర్ అవిష్కరణలో అశోక్‌తేజ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
'తొలితరం వాగ్గేయకారుడు సుద్దాల హనుమంతు. కాలుకు గజ్జెకట్టి.. భుజాన గొంగడి వేసుకొని.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పల్లెపల్లెకు పాటయి ప్రవహించిన గెరిల్లా. తన గొంతుకను పాటల తూటాగా మలచి ప్రజాశక్తులను ఉద్యమాల బాట పట్టించిన కంచు కంఠం. జానపదుల భాష, యాసలను బాణీలుగా మలచి పాటలో బతుకు పరిష్కారం చూపిన గాయకుడు సుద్దాల హనుమంతు' అని సుద్దాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దాల అశోక్ తేజ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కార ప్రదానోత్సవ' బ్రోచర్‌ను మోదుగుపూలు పత్రిక సంపాదకులు భూపతి వెంకటేశ్వర్లు, సుద్దాల విమల, ఐత విజయ్‌లతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 11మందికి హనుమంతు పురస్కార అవార్డులు ఇచ్చామని చెప్పారు. ఈ నెల 13న అరుణోదయ విమలక్కకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 12వ జాతీయ పురస్కారాన్ని ఇవ్వనున్నట్టు తెలిపారు. విమలక్క జీవితం, కృషి, లక్ష్యం హనుమంతు ఆశయ సాధనకు కొనసాగింపుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జి రాధారాణి, ప్రజానటులు, సినీ నిర్మాత, దర్శకులు ఆర్ నారాయణమూర్తి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ చింతకింది కాశీం, ప్రముఖ రచయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి, ప్రముఖ నటులు ఉత్తేజ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.



దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీస్

- హోం మంత్రి మహమూద్ అలీ
- కడ్తాల్‌లో పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం

నవతెలంగాణ-ఆమనగల్
విధి నిర్వహణలో తెలంగాణ పోలీస్ శాఖ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో ఫార్చ్యూన్ బటర్ ఫ్లై సిటీ సీఎస్‌ఆర్ ఫండ్ కింద రూ.1.50 కోట్లతో నూతనంగా నిర్మించిన అత్యాధునిక పోలీస్ స్టేషన్ భవనాన్ని డీజీపీ అంజనీకుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, కల్వకుర్తి శాసనసభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ తదితరులతో కలిసి మంత్రి శనివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పోలీస్ వ్యవస్థకు, ప్రస్తుతమున్న పోలీస్ వ్యవస్థకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేసి దేశానికే ఆదర్శంగా నిలిపారని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థతో ప్రజల్లో భద్రతాభావం నెలకొందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సీసీ కెమెరాల్లో 64 శాతం కెమెరాలు రాష్ట్రంలోనే ఉన్నాయని, శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా ఇవి ఏర్పాటుచేసినట్టు చెప్పారు. డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో కృత నిశ్చయంతో ఉందన్నారు. రెండు మూడు రోజుల్లో జరిగే ఆమనగల్ పట్టణంలో ఏసీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తగిన ప్రభుత్వ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్‌కు నూతన సీఐని నియమించినట్టు తెలిపారు. కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహరెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్, కడ్తాల్ సీఐ శివ ప్రసాద్, ఎస్ఐ హరిశంకర్‌గౌడ్, ఫార్చ్యూన్ బటర్ ఫ్లై సిటీ ఎండీ శేషగిరి రావు, చైర్మెన్ రమేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య, పాల్గొన్నారు.

పథకాల అర్హతపై పక్షపాతం

మంత్రి పువ్వాడ తీరుపై నిరసన వెల్లువ

- రఘునాథపాలెం ఎంపీడీవో కార్యాలయం ముట్టడి, ఉద్రిక్తత
- అనర్హులకు పథకాల కేటాయింపుపై ఆగ్రహం
- పోలీసులు, నిరసనకారులకు మధ్య తోపులాట
- ఎంపీడీవో చాంబర్ ఎదుట నిరసన



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి
పథకాల అర్హుల విషయంలో ప్రభుత్వ పక్షపాత ధోరణిని నిరసిస్తూ... అధికార పార్టీయే అర్హతగా పథకాలు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయాన్ని విపక్షాలు శనివారం ముట్టడించాయి. సీపీఐ(ఎం), కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, బీఎస్పీ, జనసేన ఆధ్వర్యంలో సుమారు 3000 మంది ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు బలవంతంగా నిరసనకారులను లాగే ప్రయత్నంలో ఇరువురి మధ్య తోపులాట జరిగింది. పోలీసులు ఎంపీడీవో కార్యాలయం గేట్లు మూసివేయడంతో కొందరు వాటి మీద నుంచి లోనికి దిగారు. నిరసనకారులు బలవంతంగా గేట్లు నెట్టుకొని లోపలికి ప్రవేశించి.. ఎంపీడీవో చాంబర్ ఎదుట ధర్నా చేశారు. ఆ సమయంలో ఎంపీడీవో రామకృష్ణ లేకపోవడంతో సూపరింటెండెంట్ జానీమియాకు వినతిపత్రం ఇచ్చారు. సుమారు మూడు గంటల పాటు ఈ ముట్టడి కొనసాగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రఘునాథపాలెంతో పాటు ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్ నుంచి 50 మందికి పైగా పోలీసులు వచ్చి భద్రతా చర్యలు చేపట్టారు. రఘునాథపాలెం సీఐ, ఎస్ఐ శ్రీధర్, కొండ్రావు, మరో ఇద్దరు సీఐలు కూడా విధులు నిర్వహించారు.

మంత్రి చెబితేనే పథకాలు: విపక్ష నేతలు
గృహలక్ష్మి, దళిత బంధు, రూ. లక్ష బీసీ ఆర్థిక సహాయం అర్హులకు దక్కకపోవడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. రీ సర్వే చేసి అర్హులైన పేదలకు పార్టీలకతీతంగా పథకాలు కేటాయించాలని అఖిలపక్ష నేతలు కోరారు. గృహలక్ష్మి పథకానికి మండలంలో ఏడు వేల మంది దరఖాస్తు చేసుకుంటే అధికారపార్టీకి చెందిన 1000 మందికి మంజూరు చేశారని విపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ భవనాలు, పది, పదిహేను ఎకరాల భూములు ఉన్న వారిని సైతం గృహలక్ష్మి పథకానికి ఎంపిక చేయడంపై మండిపడ్డారు. గ్రామ సభలు నిర్వహించకుండా లబ్దిదారులను ఎంపిక చేశారని ఆరోపించారు. జిల్లా మంత్రి ఆదేశాలతో అధికారులు ఎలాంటి విచారణ చేయకుండా అధికార పార్టీ కార్యకర్తల పేర్లను లబ్దిదారులుగా ఎంపిక చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 దళిత వాడల్లో వేలాది మంది దళితులు ఉంటే వారిలో ఊరికి 20 నుంచి 30 మందిని మాత్రమే దళిత బంధుకు ఎంపిక చేశారని, పువ్వాడ కాలనీ చెందిన సర్పంచ్ బంధువులు ఏడుగురికి దళిత బంధు యూనిట్లు మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామానికి ఒకటి చొప్పున రూ. లక్ష బీసీ ఆర్థిక సహాయం ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇలా ఏ పథకమైనా అధికార పార్టీ వాళ్లకు ఇవ్వడం, లేదంటే తమ పార్టీలోకి వస్తేనే ఇస్తామనడంపై విపక్షనేతలు మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, నాయకులు యర్రా శ్రీనివాస్, నందిపాటి మనోహర్, మెరుగు సత్యనారాయణ, చింతల రమేష్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయ్ బాబు, నగర అధ్యక్షులు జావీద్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు మంగతాయి, కేలోత్ లక్ష్మణ్, బీఎస్పీ నాయకులు అయితగాని శ్రీనివాస్, టీడీపీ నాయకులు లక్ష్మణ్, జనసేన నాయకులు స్రవంత్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించండి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో
వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నాడాయన హైదరాబాద్‌లో కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి కుమారి ప్రతిమ భౌమికను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీ, మహిళా కమిషన్ల తరహాలోనే వికలాంగులకు కూడా రాజ్యాంగ ప్రతిపత్తితో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా వికలాంగుల కోటాలోని ఉద్యోగాలను భర్తీ చేయాలనీ, ప్రతి వికలాంగుడికీ రూ.10 లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో వికలాంగుల సంఘాల సలహాదారులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, డెఫ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి తదితరులు ఉన్నారు.

'విలీనం' ప్రక్రియలో కార్మికుల భాగస్వామ్యం ఉండాలి

టీఎస్ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ రాజిరెడ్డి

- ఇందిరాపార్కు వద్ద మహాధర్నా



నవతెలంగాణ-ముషీరాబాద్
ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ విధి విధానాలలో కార్మికులను భాగస్వామ్యం చేయాలని టీఎస్ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ రాజిరెడ్డి అన్నారు. టీఎస్ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులందరికీ పీఆర్సీ ఇచ్చామని చెబుతున్న ప్రభుత్వం 2017 నుంచి 2021 వరకు రావాల్సిన పేస్కేల్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్టీసీ కార్మికులకు వేతనంలో ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చేలా ఫిట్‌మెంట్ ప్రకటించాలన్నారు. 2017 నుంచి వేతన ఒప్పందాన్ని అమలు చేసి ఏరియర్స్ చెల్లించాలన్నారు. అదే విధంగా 2021 ఏప్రిల్ 1 నుంచి రావాల్సిన వేతన ఒప్పందంపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. జేఏసీ కన్వీనర్ వి.ఎస్.రావు మాట్లాడుతూ.. సీసీఎస్‌కు డబ్బులు చెల్లించాలని కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నారు. 9 డీఏలను అమలు చేసినప్పటికీ 173 నెలల డీఏ ఏరియర్స్‌ను ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టత ఇవ్వాలన్నారు. దసరా పండుగ అడ్వాన్స్‌ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. హయ్యర్ పెన్షన్ సమస్యలో కార్మికులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. జేఏసీ కో కన్వీనర్ కె.యాదయ్య మాట్లాడుతూ.. విలీన ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాల రూపకల్పనలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఎస్ఆర్ బీఎస్‌కు చెల్లించాల్సిన రూ.540 కోట్లు, ఎస్‌బీటీకి చెల్లించాల్సిన రూ.140 కోట్లు చెల్లించాలన్నారు. సంస్థ విలీనం కంటే ముందే సమస్యలు పరిష్కరించకపోతే ప్రతి కార్మిక కుటుంబం రూ.10 లక్షలకు పైగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్ల నుంచి కార్మికులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- ఆశాలకు పారితోషికం వద్దు.. కనీస వేతనం ఇవ్వాలి
- పనికి తగ్గ పారితోషికాలు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు తీసుకోండి : సీఐటీయూ రాష్ట్ర శ్రామిక మహిళా కన్వీనర్ ఎస్.రమ
- హైదరాబాద్ డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష ప్రారంభం
- మేడ్చల్, రంగారెడ్డిలో వంటావార్పు



నవతెలంగాణ-బేగంపేట్
ఆశావర్కర్లు, సీఐటీయూ మీద మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర శ్రామిక మహిళా కన్వీనర్ ఎస్.రమ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమ్మె 13వ రోజు తెలంగాణ వాలంటీర్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్, సౌత్ కమిటీల ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్‌లోని హైదరాబాద్ డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారించాలని కోరుతూ హన్మకొండలో మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన సీఐటీయూ నాయకత్వాన్ని, ఆశా వర్కర్లను 'పనిలేని సంఘాలు, యూనియన్లు పెట్టి రెచ్చగొడితే సమ్మెలు చేస్తారా' అంటూ ఆశాలను కించపరుస్తూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఆశా వర్కర్లకు రూ 9,750/- పారితోషకం ఇస్తున్నామని గొప్పలు చెప్పడాన్ని తప్పుబట్టారు. హర్యానా రాష్ట్రంలో ఆశా వర్కర్లకు రూ.14 వేల పారితోషికం, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో రూ.10,000 ఫిక్స్‌డ్ వేతనం, పాండిచ్చేరిలో రూ.10 వేలు ఇస్తున్నారని తెలిపారు. దీనికి కేటీఆర్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పనికి తగ్గ పారితోషికం విధానాన్ని వెంటనే రద్దు చేసి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గ పారితోషికం విధానాన్ని ముందుగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు అమలు చేయాలని సూచించారు. ఆరు నెలల పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆశా వర్కర్లకు జాబ్ చార్ట్ ప్రకటించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, హెల్త్ ఇన్సూరెన్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆశాల యూనియన్‌తో చర్చలు జరిపి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తామని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగ్గిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, సౌత్ సిటి కమిటీ అధ్యక్షురాలు ఎం.మీనా, ఆశా వర్కర్స్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి.యాదమ్మ, ఎం.అనిత, కోశాధికారి యం.రాణి, ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, నాయకులు శ్రీదేవి, రమామని, నికత్, అరుణ పాల్గొన్నారు. ఒడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బాలానగర్ చౌరస్తాలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు వంటావార్పు చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కందుకూరులో వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. కడ్తాల్‌లో దీక్ష చేశారు.

ఐఏఎంసీతో టీఎస్‌రెరా ఒప్పందం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో
ఇంటర్నేషనల్ అర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)తో తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీఎస్‌రెరా) ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లోని వివాదాలను కోర్టుల ద్వారా కాకుండా సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడంలో భాగస్వామ్యం కోరుకుంటూ ఈ ఒప్పందం జరిగినట్టు 'రెరా' చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. ఐఏఎంసీ ద్వితీయ వార్షికోత్సవం శనివారంనాడిక్కడి గచ్చిబౌలి ప్రధాన కార్యాలయంలో జరిగింది. దీనికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమాకోహ్లీ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, ఐఏఎంసీ న్యాయమూర్తులు షమ్లాన్ అల్ సవల్చి, ఆర్వీ రవీంద్రన్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టే ఎన్‌ఆర్‌ఐల సమస్యల్ని ఈ కేంద్రం ద్వారా పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునీ, దీనివల్ల రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగంలో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నదని రెరా చైర్మెన్ వివరించారు. ఈ ఒప్పందంలో క్రెడాయ్, నారెడ్కో వంటి సంస్థలు కూడా భాగస్వాములుగా ఉంటాయని తెలిపారు.

కానరాని ఆహార భద్రత



డబ్ల్యూటీఓ ఒప్పందాలే కారణం

న్యూఢిల్లీ : ప్రపంచంలో 80 కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 42% మందికి ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో ఉండడం లేదు. దీనినిబట్టి చూస్తే ఆహార అభద్రత ఆందోళనకరమైన స్థాయికి చేరుకున్నదని అర్థమవుతుంది. మన దేశం విషయానికి వస్తే ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) సమాచారం ప్రకారం జనాభాలో 74% మందికి ఆరోగ్యకరమైన ఆహారం లభించడం లేదు. జనాభాలో 16% మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ధరల నుండి పేద కుటుంబాలను, అంతర్జాతీయ ఆహార ధరలలో అస్థిరత నుండి అన్నదాతలను కాపాడేందుకు సామాజిక కార్యక్రమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నదని ఐరాస సదస్సు వాణిజ్య, అభివృద్ధి నివేదిక అభిప్రాయపడింది.

సమస్యను దేశీయ ప్రయత్నాలతోనే పరిష్కరించలేమని నివేదిక తెలిపింది. డబ్ల్యూటీఓతో కుదుర్చుకున్న కొన్ని ఒప్పందాల కారణంగా భారత్ సహా పలు వర్ధమాన దేశాలు విధాన రూపకల్పనలో చొరవ చూపలేకపోతున్నాయని వివరించింది. సంపన్న దేశాలలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. అమెరికా, యూరోపియన్ యూనియన్, జపాన్ వంటి దేశాలు తమ రైతులకు ఆర్థికపరంగా చేయూత అందిస్తుంటే 104 వర్ధమాన దేశాలు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేకపోతున్నాయి.

సంపన్న దేశాలు తమ రైతులకు పెద్ద మొత్తంలో సబ్సిడీలు అందిస్తుండగా భారత్ సహా పలు వర్ధమాన దేశాలు కనీసం ఆహార సేకరణ కార్యక్రమాలను కూడా రూపొందించుకోవడం లేదు. అనేక సందర్భాలలో ప్రభుత్వాలు మార్కెట్ ధర కంటే ఎక్కువగా కనీస మద్దతు ధరను చెల్లించి ఆహార ధాన్యాలు కొనుగోలు చేస్తున్నాయి. డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం ఈ రెండింటి మధ్య వ్యత్యాసాన్ని సబ్సిడీగా పరిగణిస్తున్నారు.

పైగా డబ్ల్యూటీఓతో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు వర్ధమాన దేశాలలో ఆహార ధాన్యాల సేకరణపై పరిమితులు ఉన్నాయి. ఉత్పత్తి విలువలో కేవలం 10% మాత్రమే ప్రభుత్వాలు సేకరించగలవు. అయితే డబ్ల్యూటీఓ ఒప్పందాలను భారత్ సహా పలు వర్ధమాన దేశాలు బేఖాతరు చేస్తుండడం గమనార్హం.

ఒప్పందపు నిబంధనల్లో మార్పులు చేయాలని 2013 బాలీ సదస్సులో భారత్ గట్టిగా కోరింది. ఇప్పటికి దశాబ్దం గడిచినా ఈ విషయంలో ఎలాంటి పురోగతి లేదు. మరోవైపు అంతర్జాతీయ ఆహార ధరలలో అస్థిరత, పెరుగుతున్న ఆహార అభద్రత నేపథ్యంలో ప్రస్తుత నిబంధనలను సరళతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో చిన్నకారు రైతులకు మెరుగైన ప్రవేశాన్ని కల్పించాల్సిన అవసరం ఉన్నదని నివేదిక తెలిపింది. దీనివల్ల వారు తమ ఉత్పత్తులకు మరింత ధరను పొందే అవకాశం ఉంటుంది.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 57,540	▲ 310
22 క్యారెట్లు	- 52,750	▲ 250
కిలో వెండి	- 75,000	▲ 2000



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 126
రిటైల్ (లైవ్)	రూ. 148
స్కిన్‌తో	రూ. 215
స్కిన్‌లెస్	రూ. 244

బీహార్ కుల గణనపై బీజేపీ లొల్లి

- నితీశ్ సర్కారు టార్గెట్‌గా ఆరోపణలు

పాట్నా : ఇటీవల విడుదలైన బీహార్ కులాల సర్వే నివేదికలో గుర్తించబడిన వెనుకబడిన తరగతులలో 10 శాతం మంది మైనారిటీ వర్గానికి చెందినవారు ఉన్నారు. కర్పూరీ ఠాకూర్ ప్రభుత్వం 1978లో ముంగేరి లాల్ కమిషన్ సిఫారసులను అమలు చేసి ఈబీసీలకు ప్రత్యేక కోటాను ప్రవేశపెట్టినప్పటింది. అప్పటి నుంచి కొన్ని ముస్లిం సమూహాలు ఈబీసీ (ఓబీసీలలో అత్యంత వెనుకబడిన తరగతి వర్గం)గా గుర్తించబడ్డాయి.

తాజాగా బీహార్‌లో చేపట్టిన కుల గణనపై బీజేపీ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నది. ముస్లింలను టార్గెట్ చేస్తూ నితీశ్ సర్కారుపై ఆరోపణలు గుప్పిస్తున్నది. నితీష్ కుమార్ ప్రభుత్వం ఈబీసీల సంఖ్యలను జనాభాలో 36 శాతానికి తీసుకువెళ్లిందని కాషాయ పార్టీ ఆరోపిస్తున్నది. జేడీ(యూ) మాజీ రాజ్యసభ ఎంపీ, ఆలిండియా పస్మండ ముస్లిం అధిపతి మహాజ్ అలీ అన్వర్ అన్సారీ మాట్లాడుతూ.. కొత్త ఈబీసీ గణాంకాలను బట్టి చూస్తే గణనీయంగా వెనుకబడిన ముస్లింలు ఉన్నారని చూపుతున్నాయన్నారు.

ఈబీసీలు నితీష్ ద్వారా రాజకీయంగా పోషించబడిన వర్గంమనీ, అతని స్వంత సామాజికవర్గం కుర్మీలు రాష్ట్రంలో కేవలం మూడు శాతం మాత్రమే ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. "బీహార్ కులాల సర్వే మేము ఇంతకాలం చెబుతున్నదానిని రుజువు చేసింది. 1931 జనాభా లెక్కల వరకు ముస్లింలను కులాల వారీగా లెక్కించినప్పటికీ, మండల్ కమిషన్ నివేదికలో పేర్కొన్నప్పటికీ, ముస్లింలను ఒక కూటమిగా చూపుతూ రాజకీయాలు ఆడుతున్నారు. కులం హిందువులలో ఎంత వాస్తవమో ముస్లింలలో కూడా అంతే వాస్తవం" అని అన్సారీ అన్నారు.

రాష్ట్రంలో రెండు ముస్లిం గ్రూపులు నల్‌బండ్‌లు, మాలిక్‌లు ఓబీసీలుగా గుర్తించబడగా, 24 ఈబీసీల కింద జాబితా చేయబడ్డాయి. మొత్తంగా, ముస్లిం ఓబీసీ సమూహాలు జనాభాలో 10 శాతానికి పైగా ఉన్నాయి. కర్పూరీ ఠాకూర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఈబీసీలకు 12 శాతం, ఓబీసీలకు 8 శాతం, సాధారణ కేటగిరీలోని మహిళలు, వెనుకబడిన వారికి మూడు శాతం కోటాను పక్కన పెట్టింది. అన్సారీ చెప్పినట్టుగా రాష్ట్రంలో ముస్లింలను ఒక మతపరమైన కూటమిగా కాకుండా వారి ఆర్థిక స్థితి పరంగా చూడడానికి సర్వే దారి తీస్తుంది. బీహార్ సీఎం నితీష్ పస్మండ ముస్లింలపై దృష్టి పెట్టాలని భావిస్తున్నారు.

మహిళలపై నేర విచారణలో వాస్తవికంగా వ్యవహరించండి

- సుప్రీం సూచన

న్యూఢిల్లీ : మహిళలపై జరిగే నేరాలకు సంబంధించిన కేసులను విచారించే సమయంలో వాస్తవిక పద్ధతిలో వ్యవహరించాలని సుప్రీంకోర్టు శుక్రవారం సూచించింది. సాంకేతిక పద్ధతులను, అంశాలను కారణంగా చూపి లేదా పనికిమాలిన విచారణ లేదా సాక్ష్యాధారాల్లో గణనీయమైన లోసుగులతో నేరస్తులు తప్పించుకోవడానికి అనుమతించవద్దని కోరింది. విష ప్రయోగం వల్ల భార్య మరణించిన కేసులో దోషిగా తనను నిర్ధారించడంపై ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చుతూ జస్టిస్ జె.బి.పరిద్వాలా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది.

తన భార్య అస్వస్థతతో పడిపోగానే తాను ఢిల్లీలోని సంజయ్ గాంధీ మెమోరియల్ ఆస్పత్రికి తీసుకెళ్లానని ఆ భర్త చెబుతున్నాడని, కానీ అందుకు సంబంధించి ఎలాంటి సాక్ష్యా ధారాలు లేవని బెంచ్ పేర్కొంది. క్రిమినల్ కేసుల్లో సాక్ష్యాధారాల చట్టంలోని సెక్షన్ 106ని అత్యం త జాగ్రత్తగా కోర్టు వర్తింపు జేయాలని బెంచ్ పేర్కొంది.

ఇందుకు సంబంధించి అనేక కేసులను బెంచ్ ఉదహరిం చింది. ఇక్కడ కేసులో ఆస్పత్రిలో ఏం జరిగిందనేది ఆ వ్యక్తి చెప్పడం లేదని, పూర్తిగా మౌనం పాటిస్తున్నాడని బెంచ్ పేర్కొంది. ఒకవేళ తన భార్యను ఆస్పత్రికి తీసుకువచ్చేసరికే ఆమె మరణించి వుంటే ఎలాంటి న్యాయపరమైన పద్ధతులు పాటించకుండా ఆస్పత్రి అధికారులు అలా మృతదేహాన్ని వెనక్కి పంపించివేస్తారని ఊహించడమే కష్టంగా వుందని బెంచ్ వ్యాఖ్యానించింది.

ప్యాకేజీ స్టార్లు

- బల్క్‌గా టికెట్ల కొనుగోలు
- పార్టీలు సైతం 'సై'
- అప్పుడే జోరుగా కప్పదాట్లు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ప్యాకేజీ స్టార్ల జోరు పెరుగతున్నది. వ్యక్తులుగా, కుటుంబాలుగా ఆయా పార్టీల టికెట్ల కోసం నేతలు ఎగబడుతున్నారు. వామపక్ష పార్టీలు మినహా మిగతా అన్నీ పార్టీల్లో ఈ తంతు ఇప్పటికే నడుస్తున్నది. పార్టీలో నిబద్ధతల గల కార్యకర్తగానో, చోటా, మోటా నాయకుడిగా ఉండి పనిచేసేటోళ్లకు కాలం చెల్లే పరిస్థితి ఇది. ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఉన్న వారికే ఛాన్స్ అనే తరహాలో రాష్ట్ర రాజకీయాలు మారిపోయాయి. కాదు..కాదు అలా మార్చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఇలా ఆయా పార్టీలు వచ్చే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఎలాగైనా తమ జెండా ఎగరవేయాలని భావిస్తున్నాయి. హ్యాట్రిక్ కోసం బీఆర్ఎస్, అధికారంలోకి రావాలని కాంగ్రెస్, దక్షిణాదిలో పాగా వేయాలని బీజేపీ పావులు కదుపుతున్నాయి. ఇందుకోసం ఇటు బీఆర్ఎస్, అటు బీజేపీ తమ అధికారాన్ని వినియోగించుకుంటున్నాయి. దుర్వినియోగపరుస్తున్నాయి. హామీల మీద హామీలు గుప్పిస్తూ ప్రజలను అయోమయంలోకి నెట్టేస్తున్నాయి. ఈ రెండు పార్టీలను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ ఢీకోనే ప్రయత్నం చేస్తున్నది. రాత్రికి రాత్రి పార్టీలు మారడం, టికెట్లు కొనుగోలు చేయడం ఈ రోజుల్లో సాధారణమైంది. కనీసం రూ. 10 కోట్లు ఖర్చుపెడితేగాని ఎన్నికల్లో ప్రభావం చూపించే పరిస్థితి లేదు. గెలవాలంటే ఎంతలేదన్నా రూ. 50 కోట్ల వరకు అవసరమవుతుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఒకవేళ బలమైన అభ్యర్థులు బరిలో ఉంటే మాత్రం ఆ ఖర్చు రూ. 100 కోట్లకు చేరినా ఆశ్చర్యం లేదు.



ఈ పరిస్థితుల్లో రాజకీయాల్లో ప్యాకేజీ స్టార్ల హవా ఇటీవల పెరిగిపోతున్నది.

ఉదాహరణకు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మైనంపల్లి హనుమంతరావు తనకు మూడు టికెట్లు ఇవ్వాలంటూ బల్క్‌గా కాంగ్రెస్‌తో బేరసారాలు దిగారు. తనకు ,తన కుమారుడికి, తన స్నేహితుడికి కచ్చితంగా టికెట్లు కావాలని పట్టుబట్టారు. రెండు టికెట్లకు ఓకే చెప్పిన కాంగ్రెస్, మూడో టికెట్‌పై ఆలోచిస్తామన్నట్టుగా వ్యవహరిస్తున్నది. అలాగే మరికొన్ని కుటుంబాలు సైతం ఇలాగే ఉన్నాయి. కొండా సురేఖ కుటుంబం, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫ్యామిలీ ఈ తరహాలోనివే. కుందూరు జానారెడ్డి, దామోదర రాజనర్సింహ్మ, జగ్గారెడ్డి తదితరులు సైతం ప్యాకేజీ టికెట్ల కోసం పోటీపడుతున్నారు. బీఆర్ఎస్‌లో మంత్రి సబితాఇంద్రారెడ్డి తన కుమారుడు కార్తీక్‌రెడ్డి కోసం టికెట్ ఆశిస్తున్నారు. నిజానికి అదే ఒప్పందంపై ఆమె గతంలో బీఆర్ఎస్‌లో చేరినట్టు అప్పట్లో చర్చ జరిగింది. సీఎం కేసీఆర్ ఫ్యామిలీలో ఎమ్మెల్యేలు, ఎంపీలు చాలా మందే ఉన్నారు. ఈ ముచ్చట అందరికి తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఎలాగూ బరిలో ఉంటారు. నిబంధనలు ఎన్ని పెట్టుకున్నా, చివరకు వచ్చేసరికి డబ్బుకు, ఎన్నికల్లో గెలుపుపై గట్టి నమ్మకమున్నవారికే టికెట్ల పందేరం జరగనుంది. గెలుపు గుర్రాలకే టికెట్లు అంటూ బహిరంగంగానే అన్నీ పార్టీలు చెబుతూనే ఉన్నాయి. నిజాయితీగా పార్టీ కోసం ఏండ్ల తరబడి పనిచేసినా, కాసుల్లేకపోతే టికెట్‌పై ఆశలు వదులుకోవాల్సిందే. ఇంట్లో కూర్చోవాల్సిందే. ఇది నేటి రాజకీయాల్లో నెలకొన్న దుస్థితి. ప్రస్తుత నేతలకు విలువలు, వలువలూ రెండూ లేకపోవడం దురదృష్టకరం. ఈ పరిస్థితుల్లో మైనంపల్లి కాంగ్రెస్‌లోకి వెళ్లడం మూలాన స్థానికంగా నిప్పురాజుకుంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ఆ పార్టీకి రాజీనామాచేసి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మైనంపల్లి ఓటమే లక్ష్యమంటున్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక్క ఇంటికి ఒక్కటే టికెట్ ఇస్తామన్న కాంగ్రెస్, ఇప్పుడు డిక్లరేషన్‌ను ఉల్లంఘిస్తారా అని ఆయన పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇదిలావుండగా ఎమ్మెల్యే టికెట్ దక్కలేదనే పేరుతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆపార్టీని వదిలేశారు. టికెట్ ఇస్తామంటేనే, పార్టీ తీర్థం పుచ్చుకుంటామంటూ కుండబద్దలు కొడుతుండటం గమనార్హం. వస్తువుల మాదరిగానే టికెట్ల విషయంలోనూ 'షరతులు' వర్తిస్తాయని మొహమాటం లేకుండా చేబుతుండటం గమనార్హం.

తృణ ధాన్యాల పిండిపై 5శాతం జీఎస్టీ

- మొలాసిస్‌పైనా తగ్గింపు
- జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం



న్యూఢిల్లీ : చిరు ధాన్యాల (మిల్లెట్ల) పిండిపై పన్ను రేట్లను తగ్గిస్తూ జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్పత్తులను ప్రీ ప్యాకేజ్డ్ లేదా లేబుల్ వేసి విక్రయించిన ఇకపై 5 శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. విడిగా విక్రయించే మిల్లెట్స్ పిండిపై జిఎస్‌టిని పూర్తిగా మినహాయించారు. ఎక్కువ పౌష్టికహారం కలిగిన ఈ ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసే ఉద్దేశ్యంతో జీఎస్టీ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుంది. శనివారం జరిగిన 52వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయాలను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాకు వెల్లడించారు. తృణ ధాన్యాల పిండిపై ప్రస్తుతం 18 శాతంగా ఉన్న జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించామన్నారు. మిల్లెట్లను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. చిన్న గింజ కలిగిన గడ్డి జాతి పంటలను చిరు లేదా తృణ ధాన్యాలుగా పిలుస్తారు. ఇందులో జొన్నలు, సజ్జలు, కొర్రలు, వరిగెలు, రాగులు, కుసుములు తదితర ధాన్యాలు వస్తాయి. మొలాసిస్‌పై కూడా జిఎస్‌టిని 28 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. దీనివల్ల చెరకు రైతులకు మేలు చేకూరుతుందన్నారు. త్వరగా బకాయిల చెల్లింపులకు వీలుంటుందన్నారు. మానవ అవసరాల కోసం వినియోగించే డిస్టిల్ ఆల్కహాల్‌ను జిఎస్‌టి నుంచి మినహాయిస్తున్నామన్నారు. పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించే ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (ఈఎన్ఏ)పై మాత్రం జీఎస్టీ యధావిధిగా కొనసాగుతుందన్నారు. భారతీయ రైల్వేస్ సరఫరా చేసే వస్తు సేవలపైనా పన్ను విధించాలని ప్రతిపాదించింది. వాటర్ సప్లయ్, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ తదితర సర్వీసులపై పన్ను మినహాయించారు. జిఎస్‌టి అప్పిలేట్ ట్రిబ్యునల్ అధ్యక్షుడి పదవీ విరమణ వయస్సును 67 ఏళ్ల నుంచి 70 ఏళ్లకు, ట్రిబ్యునల్ సభ్యుల పదవీ కాలం 65 ఏండ్ల నుంచి 67 ఏళ్లకు పెంచుతూ కౌన్సిల్ తీర్మాణం చేసింది. కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి, రాష్ట్రాలు,, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్బంధం విలువ రూ. 50 వేలు

- బాధిత వ్యక్తికి పరిహారం
- ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ : గతేడాది సెప్టెంబర్ 2న ఢిల్లీలోని బదర్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు లాకప్‌లో అక్రమంగా నిర్బంధించబడిన వ్యక్తికి ఢిల్లీ హైకోర్టు రూ. 50 వేలు నష్టపరిహారాన్ని అందించింది. పోలీసు అధికారులు తమకు తాముగా చట్టం కాకూడదనే అర్థవంతమైన సందేశాన్ని అధికారులకు పంపాలని జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఈ నష్ట పరిహారాన్ని ఇద్దరు తప్పు చేసిన పోలీసు సిబ్బంది జీతాల నుంచి వసూలు చేయాలని జస్టిస్ ప్రసాద్ ఆదేశించారు. పంకజ్ కుమార్ శర్మ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ప్రసాద్ తీర్పు చెప్పారు. అతన్ని పోలీసులు అరెస్టు చేసి అరగంట పాటు అక్రమ నిర్బంధంలో ఉంచారు. గతేడాది 2న బదర్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో ఈ ఘటన జరిగింది. ఎలాంటి అధికారిక అరెస్టు, ఎఫ్ఐఆర్ లేదా రోజువారీ డైరీ నమోదు లేకుండా పిటిషనర్‌ను లాకప్ లోపల ఉంచారని జస్టిస్ ప్రసాద్ గుర్తించారు. పోలీసుల ప్రవర్తనను జస్టిస్ ప్రసాద్ తప్పుబట్టారు. ఆర్టికల్ 21ను పోలీసులు ఉల్లంఘించారని కనుగొన్నారు. పౌరుని రాజ్యాంగ, ప్రాథమిక హక్కులను గాలికి విసిరేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ప్రవర్తించిన తీరు భయానకమని ఆయన అన్నారు. చట్టానికి అతీతంగా ప్రవర్తించే పోలీసు అధికారులు పౌరుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల జస్టిస్ ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు.

భారత్‌లో 'ముందస్తు జననాలు' ఎక్కువే

న్యూఢిల్లీ : నెలలు నిండకుండానే జన్మించే (ముందస్తు జననాలు) పసికూనల సంఖ్యను తగ్గించే విషయంలో మన దేశం గత దశాబ్ద కాలంలో ఎలాంటి పురోగతి సాధించలేకపోయింది. గర్భిణులు, శిశువుల మరణాలను నివారించే విషయంలో మాత్రం దేశం కొంత మెరుగుదల కనబరచింది. తల్లి గర్భంలో ఉన్న శిశువు 37 వారాల కంటే ముందే భూమి మీదకు వస్తే దానిని ముందస్తు జననంగా పరిగణిస్తారు. 2010-2020 మధ్యకాలంలో 119 దేశాలలో జరిగిన ముందస్తు జననాలను ది లాన్సెట్ జర్నల్ విశ్లేషించి, దానికి సంబంధించి శుక్రవారం ఓ పత్రాన్ని ప్రచురించింది.

ఈ పత్రం ప్రకారం 2020లో ప్రతి వెయ్యి జననాల్లో ముందస్తు జననాల రేటు 13.0గా ఉండగా 2019లో అది 13.1గా నమోదైంది. అంటే గత పది సంవత్సరాలలో ఎలాంటి పురోగతి కన్పించలేదు. సర్వే చేసిన 119 దేశాల్లో మన దేశంలోనే అత్యధికంగా అంటే 20% (3.02 మిలియన్లు) ముందస్తు జననాలు జరుగుతున్నాయి. జనాభా అధికంగా ఉండడం, శిశు జననాలు కూడా ఎక్కువగా జరుగుతుండడమే దీనికి కారణమని జర్నల్ తెలిపింది. సాధారణంగా నెలలు నిండకముందే జన్మించే శిశువులు నెల రోజుల వ్యవధిలోనే చనిపోయే అవకాశం ఉంది. అయితే భారత్ ఇలాంటి మరణాలను గణనీయంగా తగ్గించగలిగింది. నెలలు నిండకముందే జన్మించే ప్రతి వెయ్యి మంది శిశువుల్లో 24.9% మంది మాత్రమే ప్రాణాలు కోల్పోతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 తెలిపింది. అయినప్పటికీ ప్రపంచ దేశాలలో ఇది అత్యధికమే. ముందుగానే జన్మించే పిల్లల బరువు చాలా తక్కువగా ఉంటుందని, వారిని కాపాడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు ఆర్. సుందరరామన్ చెప్పారు.

మన దేశంలోని 4,474 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో పిల్లల వైద్యులు ఒక్కరు కూడా లేరు. పారామెడికల్ సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది. ముందుగా జన్మించే పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆస్పత్రులలో ప్రత్యేక కేర్ యూనిట్లు అవసరం కాగా అవి కూడా అరకొరగానే ఉన్నాయి. గర్భిణుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ముందస్తు జననాలను నివారించవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ఎన్నికల్లో లబ్ధికోసం

- కృష్ణాజలాలపై వడివడి అడుగులు
- తొమ్మిదేండ్లుగా పట్టించుకోని మోడీ సర్కారు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాల పున:పంపిణీపై కేంద్రం వేగం పెంచింది. ఎన్నికల తరుణంలో రెండు రోజుల క్రితమే కృష్ణాజలాల పంపిణీ అంశాన్ని బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పగించిన మోడీ సర్కారు, మరో ముందడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలను తోసిరాజంటూ వెంటనే పున:పంపిణీకి చర్యలు తీసుకోవాలని కేంద్ర జలశక్తి శాఖ శుక్రవారం రాత్రి హడావిడిగా నోటిఫికేషన్ జారీచేయడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేటాయించిన 811 టీఎంసీలు, అదనపు జలాలు, పోలవరం ద్వారా కృష్ణాకు తరలించే నీటిని రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ట్రిబ్యునల్‌కు కేంద్రం ప్రతిపాదించింది. కాగా ఏపీ సీఎం జగన్ చేసిన ఫిర్యాదును కేంద్రం పట్టించుకోకుండా పంపిణీని వేగవంతం చేయాలని బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌ను ఆదేశిస్తూ గెజిట్ జారీ చేయడం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమవుతున్నది. కాగా తెలంగాణ ఆవిర్భావం తొలినాళ్లల్లో సీఎం కేసీఆర్ రాసిన లేఖను పరిగణనలోకి తీసుకున్నట్టు రాష్ట్ర సాగునీటి శాఖ అధికారులు చెబుతున్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పట్టించుకోని కేంద్రం, త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉండటం, వచ్చే సంవత్సరంలో ఏపీలోనూ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వడివడిగా అడుగులు వేస్తున్నది. పునర్విభజన చట్టం పరిధిలో ఇప్పటిదాకా పెండింగ్‌లో పెట్టిన ఫైళ్ల దుమ్ము దులుపుతున్నది. కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాల నేపథ్యంలో కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సైతం తాగునీటి కేటాయింపుల కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఏపీకి 45 టీఎంసీలు, తెలంగాణకు 35 టీఎంసీలు ఇస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. కృష్ణా జలాల పున:పంపిణీ కోసం కేంద్రం పంపిన పలు ప్రతిపాదనలు ట్రిబ్యునల్ పరిశీలించనుంది. రెండు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు, నీటి లభ్యత, పంపిణీ అంశంపై దృష్టిపెట్టనుంది. ఉమ్మడి రాష్ట్రంలో కేటాయింపులను కూడా పరిశీలించి రెండు రాష్ట్రాలకు పున:పంపిణీ చేయాల్సి ఉంటుంది. రెండు, మూడు రోజుల్లో తెలంగాణలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో కేంద్రం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడానికి ప్రధాన కారణం ఎన్నికలేనని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ప్రధాన ఎజెండాగా కేంద్ర జలశక్తి శాఖ పావులు కదుపుతున్నది. ఇందుకోసం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌పై ఒత్తిడి పెంచి వేగంగా చర్యలు తీసుకోవాలంటూ మార్గదర్శకాలు జారీచేసింది.

విద్యార్థుల ప్రతిభ సూపర్ : గవర్నర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు చేసే విద్యార్థుల ప్రతిభ బాగుందని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ప్రశంసించారు. శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో రాజ్‌భవన్ స్కూల్ నుంచి టీఐఇ యంగ్ ఎంటర్ ప్రిన్యూర్‌షిప్‌కు ఎంపికైన 10 మంది విద్యార్థుల ఆవిష్కరణల ప్రదర్శనను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి జీవితంలో ఉన్నతంగా ఎదిగిన వారికి సంబంధించిన విషయాలు తెలుసుకోవడం విజయానికి దోహదం చేస్తాయని సూచించారు ఈ కార్యక్రమంలో టీఐఇ హైదరాబాద్ ఛార్టర్ మెంబర్లు ఎస్.వెంకటేష్, భాను ప్రకాష్ వర్మ, రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ వి.ఏ.ఎస్.కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఇంట్లో నలుగురికి పోలీస్ ఉద్యోగాలు

నవతెలంగాణ-సిర్గాపూర్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలంలో జామల తండాకు చెందిన ఒకే కుటుంబంలో నలుగురికి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడం తో ఆ కుటుంబం ఆనందంతో ఉప్పొంగిపోతుంది. జమ్లాతండా కు చెందిన మెగావత్ నెహ్రూ నా యక్, మారోని భాయ్ దంప తులకు ఇద్దరు కుమారులు మెగా వత్ రమేష్, సంతోష్, కూతురు రేణుక, కోడలు మాలో త్ రోజా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. స్థానిక సర్పంచ్ దివ్యభారతి చరణ, గ్రామస్తులు తాండవాసు లు వారిని అభినందించారు.

ఆశాలపై కేటీఆర్ వ్యాఖ్యలకు సీపీఐ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశా వర్కర్ సంఘాలను ఉద్దేశించి పనికిమాలిన వాళ్లు, పనికిమాలిన సంఘాలంటూ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సీపీఐ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వ్యాఖ్యలు దురదృష్టకరమని తెలిపారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సూచించారు. లేనిపక్షంలో కారణం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందు చూసుకుని ప్రభుత్వం మెడపై కత్తి పెడతారా?అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించడం సరైంది కాదని తెలిపారు. ఎన్నికల కోసమే తాయిలాలు ప్రకటిస్తూ, శంకుస్థాపనలు చేస్తున్నపుడు సమస్యలపై ఆశాలు ఆందోళన చేయడంలో తప్పేమిటని ప్రశ్నించారు. గన్‌మెన్‌పై హోంమంత్రి మహమూద్ అలీ చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేలకు అనుమతి లేని సచివాలయం ఎందుకు : చాడ

సచివాలయంలోకి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను అనుమతివ్వని దానికి కొత్తగా కట్టడం ఎందుకని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే సీతక్కను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. 'మా ప్రభుత్వం మా ఇష్టం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుంది'అని విమర్శించారు. సచివాలయంలోకి పాత పద్ధతి ప్రకారమే అనుమతించాలని కోరారు. సచివాలయంలోకి ఎమ్మెల్యేల అనుమతిపై సీఎం కేసీఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. గన్‌మెన్‌పై హోంమంత్రి మహమూద్ అలీ చేయిచేసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఆయన ప్రవర్తించారని విమర్శించారు.

ఇక మహిళా లోకానికి మంచిరోజులు

మహిళా బిల్లుకు కృషి చేసిన దేవే గౌడ, సోనియా, మోడీకి కృతజ్ఞతలు

- ఓబీసీ మహిళలకు కోటా కోసం పోరాటం కొనసాగుతుంది
- మహిళా బిల్లు పోరాటంలో సీపీఐ(ఎం), సీపీఐ, ఐద్వాలది కీలకపాత్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



దేశంలో మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చిన నేపథ్యంలో భవిష్యత్తులో మహిళలకు మంచి రోజులు వస్తాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మహిళా బిల్లు కోసం కృషి చేసిన మాజీ ప్రధాని దేవే గౌడ, సోనియా గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి ఆమె కృతజ్ఞతలు చెప్పారు. లండన్‌లోని పబ్లిక్ పాలసీకి సంబంధించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ బ్రిడ్జ్ ఇండియా "మహిళా రిజర్వేషన్లు - ప్రజాస్వామ్య ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం" అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల కోటా కోసం తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ కోసం సాగిన పోరాటంలో సీపీఐ(ఎం), సీపీఐ, ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) కీలక పాత్ర పోషించాయని కవిత గుర్తుచేశారు.

మహిళా బిల్లు కోసం 1990ల్లోనే తన నియోజకవర్గం నిజామాబాద్‌లోనే కాకుండా అనేక ప్రాంతాల్లో ధర్నాలు జరిగినా అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలిపారు. 1996లో దేవేగౌడ ప్రభుత్వం నుంచి మహిళా బిల్లు కోసం ప్రయత్నాలు జరిగాయనీ, 2010లో సోనియా గాంధీ, 2023లో ప్రధాని నరేంద్ర మోడీ కీలకంగా వ్యవహరించారని చెప్పారు. ఈ బిల్లు ఆమోదంలో సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారనీ, రాష్ట్రం ఏర్పడిన తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళా బిల్లు పార్లమెంటు ఆమోదించాలని తీర్మానం చేయించి కేంద్రానికి పంపించారని గుర్తుచేశారు.

పురుషాధిపత్యం ఎందుకు పెరిగింది?

మానవ సమాజంలో పురుషుల ఆధిపత్యం ఎందుకు పెరిగింది ? ఎందుకు మహిళలను అణచివేయాలన్న ఆలోచనలు వచ్చాయి ? కేవలం మానవుల్లోనే ఎందుకు ఇలా జరిగింది ? సహచర మనిషిని ఎలా అణగదొక్కుతారు ? ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మహిళల నుంచి ఎన్నో ఎలా ఆశిస్తారు ? వంటి సీరియస్ ప్రశ్నల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. సమస్య లోతుల్లోకి వెళ్లి పరిష్కారాలు కనుక్కోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా ఆరోగ్యంపై పరిశోధనలు పెరగాలనీ, స్టార్టప్ కంపెనీల్లో మహిళలకు ఆర్థిక సాయం అందడం లేదనీ, ఈ పరిస్థితి రాజకీయవేత్తలందరూ దోషులేనని విమర్శించారు.

ప్రశంసలు

దేశ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లను సాధించడంలో కీలక పాత్ర పోషించిన కల్వకుంట్ల కవితకు లండన్‌లో ప్రశంసలు వెల్లువెత్తాయి. చట్టసభల్లో అత్యల్పంగా ఉన్న మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచడానికి కవిత కృషి చేశారని వక్తలు కొనియాడారు. మహిళా రిజర్వేషన్లపై కల్వకుంట్ల కవిత చేసిన కృషిపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ ప్రదర్శించిన వీడియో సభికులను ఆకట్టుకుంది. 2014లో మొట్టమొదటి సారిగా కొత్తగా ఏర్పడిన తెలంగాణ నుంచి పార్లమెంటుకు ఎన్నికైన కవిత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో మహిళా సాధికారత కోసం పనిచేశారని ఆ సంస్థ తెలిపింది.

బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్



నవతెలంగాణ - నాగోల్

బతుకమ్మ పండుగ సందర్భంగా నాగోల్ డివిజన్‌లోని పలు కాలనీల్లో బతుకమ్మ చీరను శనివారం కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ పంపిణీలో డీపీవో బలరాం, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, శానిటేషన్ సిబ్బంది, మహిళలు, కార్యకర్తలు, మురళీకృష్ణ, కోటయ్య యాదవ్, యాదగిరి, శివకుమార్ యాదవ్ గురవయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా కమిటీ చైర్మన్‌గా రాజు గుప్త



నవతెలంగాణ - చైతన్యపురి

సరూర్ మండల ఆర్య వైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్‌గా శ్రీకాకొల్ల రాజు గుప్త నియామకం అయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తా, సరూర్నగర్ మండల అధ్యక్షుడు పద్మారాము గుప్తలు శనివారం రాజు గుప్తకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు గుప్త మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలకు తగిన న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

హామీలను నిలబెట్టుకుంటున్న బీఆర్ఎస్



● ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని బీఆర్ఎస్ పార్టీ నిలబెట్టుకుంటుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లో దాదాపు రూ.9 కోట్ల 21లక్షల 30 వేల నిధులతో పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయత్రీ నగర్ ఫేస్ 2, ఫేస్3, ఫేస్4, కాలనీలలో డ్రైనేజీ లైన్లు, శ్రీగాయత్రి నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్లు, భవానీ ఎన్మేవ్ కాలనీలో డ్రైనేజీ లైన్లు, గాయత్రీ నగర్ - బ్యాంక్ కాలనీ డ్రైనేజీ లైన్లు, గాయత్రీ నగర్ - మారుతీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్లు, వెంకటేశ్వరా కాలనీలో డ్రైనేజీ లైన్లు, బృందావన్ మిడౌస్ (జక్కిడి నగర్ -జక్కిడి రాంచంద్రా రెడ్డి) కాలనీలో డ్రైనేజీ లైన్లు, శ్రీసిద్ధి వినాయక హిల్స్ కాలనీలో డ్రైనేజీ లైన్లు, సామ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్లు, ఆఫీసర్స్ కాలనీలో డ్రైనేజీ లైన్లు, గౌతమి నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్లు, గాంధీ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, దుర్గా సాయి నగర్ కాలనీలో సీసీ రోడ్డు, SKD నగర్ కాలనీలో సీసీ రోడ్డు, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 కాలనీలో హెచ్ఎండీఏ పార్క్, కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ లైన్లు, చైతన్య నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..

నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ సమస్యను 118 జీఓతో పరిష్కరించినట్లు చెప్పారు. రూ.వేలకోట్లతో ఎల్బీనగర్, సాగర్ రోడ్డులో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు, స్కైఓవర్లు నిర్మాణం చేశామని తెలిపారు. ప్రజలంతా చర్చించుకొని తనను మరోసారి ఆశీర్వదించి.. అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, శ్రీధర్ గౌడ్, ఉమేష్ గౌడ్, శివశంకర్, మువ్వ సతీష్, గడ్డం మల్లేష్, పొగుల రాంబాబు, రాఘవేంద్రరావు, భవాని ఎన్మేవ్ కాలనీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు కే.అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఎం ఎల్లయ్య, సహాయ కార్యదర్శి రమేష్ నాయుడు, కోశాధికారి ఎం తిరుమలేష్, సామ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

అత్యాధునిక సదుపాయాలతో నియోజకవర్గం అభివృద్ధి



నవతెలంగాణ - హస్తినాపురం

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ఎన్నో కాలనీలను అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినా పురం డివిజన్ లోని జయకృష్ణ ఎంక్లేవ్ కాలనీలో రూ.5 కోట్లతో అధునాతనమైన హంగులతో నిర్మించబోయే స్విమ్మింగ్ పూల్‌కు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్, గజ్జల సుష్మ మధు సూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మే రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి, నాగి రెడ్డి, నారాగోని శ్రీనివాస్ యాదవ్, కాలనీ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

ఎల్బీనగర్ అభివృద్ధికి రూ.3,718కోట్లు తెచ్చా..



నవతెలంగాణ - హయత్ నగర్

ఎల్బీనగర్ అభివృద్ధి కోసం రూ.3,718కోట్ల నిధులు తెచ్చామని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్ ఈస్ట్ కాలనీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో 974 కాలనీలు ఉన్నాయని, 365 రోజులు అన్ని కాలనీలకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. ఎన్నో అండర్ గ్రౌండ్ డ్రయినేజీలు వేసినట్లు తెలిపారు. కొత్తగా రూ.4కోట్లతో ట్రంక్ లైన్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. 45రోజులలో అన్ని కాలనీల్లో డ్రయినేజీ, తాగునీటి సమస్యతో పాటు వర్షపునీరు ఎక్కడ కూడా నిలువకుండా పరిష్కరిస్తున్నామని వివరించారు. మరొక్కమారు నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పం పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డి, నరహరి శెట్టి సుమంత్, ఆనంద్ యాదవ్, రామాచారి, రాంకోటి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో మొదటి 'టీ' ఏటీఎం ప్రారంభం





నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో మొట్టమొదటి 'టీ' ఏటీఎం శనివారం ఎల్బీనగర్ బస్‌స్టాప్ పక్కన ఉన్న ఎల్ పిటీ మార్కెట్‌లో ప్రారంభించారు. వెండింగ్ టెక్నాలజీలో కొత్త ఒరవడి సృష్టించిన హైదరాబాద్‌కి చెందిన జెమ్ ఓపెన్‌క్యూబ్ సంస్థ ఇటీవల ప్రపంచంలోని మొట్టమొదటి డబ్ల్యూటీసీ (వాటర్ టీ కాఫీ) మెషీన్‌ని తయారు చేసి సంచలనం సృష్టించిన విషయం విదితమే. వారి సంస్థ నుంచి భారతదేశపు మొట్టమొదటి గోల్డ్ ఏటీఎం రూపొందించిన తర్వాత ఈ డబ్ల్యూటీసీ మెషీన్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకుని వారి స్వయం ఉపాధి కోసం కేవలం రూ.లక్షా 67వేలకే లభ్యమయ్యే కాఫీ, లెమన్ టీ, బాదం పాలు, బిస్కెట్‌లతో సహా మంచి నీటి బాటిల్‌లను అందించే "డిజిటల్ చాయ్" లేదా "చాయ్ ఏటీఎం" గా పిలువబడే వినూత్న యంత్రాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశారు. కృత్రిమ మేధస్సు (ఏ1- ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్)తో రూపొందించిన ఈ డబ్ల్యూటీసీ మెషిన్ సాంప్రదాయ టీ మాస్టర్ అవసరం లేకుండా రోజుకి 24 గంటలు పనిచేస్తూ టీ ప్రియులకు కొత్త శకానికి నాంది పలుకుతుంది. సాంప్రదాయ టీ షాపుల మాదిరిగా కాకుండా ఆటోమేటిక్ పద్ధతిలో కేవలం క్యూఆర్ కోడ్‌పై స్కాన్ చేయడం ద్వారా కష్టమర్లకు టీ అందిస్తుంది. ఈ కార్యక్రమానికి టీఎస్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ వేద రజిని హాజరై, సాంకేతికతను అభివద్ధి చేయడంలో జెమ్ ఓపెన్‌క్యూబ్ ఫార్వర్డ్-థింకింగ్‌ను అభినందించారు. సాంకేతిక ఆవిష్కరణలో ఇది చాలా గొప్పదని వివరిస్తూ, యంత్రం పనితీరును గొప్పగా కొనియాడారు. జెమ్ ఓపెన్‌క్యూబ్ సీఈఓ పి.వినోద్‌కుమార్ నగరంలోని ప్రతి మూలలో డబ్ల్యూటీసీ మెషీన్‌లను విస్తరించేందుకు ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను వెల్లడించారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరిస్తామని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలకు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెమ్ ఓపెన్‌క్యూబ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్ సహా ప్రకాష్ వేలుపుల, సైబర్ సెక్యూరిటీలో గ్లోబల్ లీడర్, త్రిలోచన్ దువా, ప్రముఖ వజ్రాల వ్యాపారి, తారక రంగారెడ్డి, ఎస్2 కనెక్ట్ చైర్మన్, స్వదేశీ నెట్‌వర్క్స్ బొత్స చైర్మన్ వెకంట్రామిరెడ్డి, శ్యామ్, ఇట్స్ ఫర్ యు సీఈఓ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధే రాష్ట్ర సర్కార్ లక్ష్యం

● విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నివాసం ఉండే 35 కుల సంఘాలతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అన్ని కుల సంఘాలకు స్థలం, కుల సంఘాల ఆత్మీయ భవనం నిర్మాణం కోసం రూ.10లక్షల మంజూరు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని కులాల వారి అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్, ఫ్లోర్ లీడర్ అర్జున్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి పెద్దబావి ఆనంద్ రెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లికి 30 పడకల ఆస్పత్రి మంజూరు

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో రూ.10కోట్ల70 లక్షల వ్యయంతో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)ను మంజూరు చేస్తూ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం మంత్రి మాట్లాడుతూ పేదలకు ఖరీదైన ప్రభుత్వ వైద్యం అందించేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. కందుకూరులో మెడికల్ కళాశాలకు ఇటీవలే శంకుస్థాపన చేయగా..మహేశ్వరం సిహెచ్‌సిని 30 పడకల నుండి 50 పడకలుగా సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ల సహకారంతో అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. జంట కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున బస్తీ దవాఖానాలు సైతం ఏర్పాటు అయ్యాయని, నా విజ్ఞప్తి మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు జల్‌పల్లి మున్సిపల్ లో 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేయటం జరిగిందన్నారు.



అభివృద్ధిలో దూసుకు పోతున్న బడంగ్ పేట్..

బడంగ్ పేట్ అభివృద్ధిలో దూసుకుపోతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రూ.50కోట్ల నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.18 కోట్లతో చేపట్టిన పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రూ.2 కోట్ల 40 లక్షలతో 24 కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.9 కోట్ల2లక్షల నిధులతో మున్సిపల్ కార్యాలయం, రూ.4 కోట్ల 25 లక్షలతో ప్రజా భవన్, కుర్మల్ కూర్మల్ గూడ వద్ద రూ.4 కోట్ల 72లక్షలతో డిఆర్సిసి సెంటర్‌ను, నాదర్ గుల్‌లో నూతన ధోబీ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. నూతన కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే జిల్లా లైబ్రరీ, క్రీడా మైదానం, ఆరోగ్య కేంద్రం, ప్రారంభించుకోగా...సమీకృత మార్కెట్, పాఠశాల, చెరువుల సుందరీకరణ పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. నియోజకవర్గ ప్రజలే తన బలం -బలగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుమన్ రావు, డీఈఈలు జ్యోతి, యాదయ్య, ఏఈ వినీల్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ ప్రవేశపెట్టే పథకాలల్లో మానవీయ, సామాజిక కోణం

నవతెలంగాణ - చైతన్యపురి

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టే పథకాలల్లో మానవీయ, సామాజిక కోణాలు కనిపిస్తున్నాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆమె ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ ల 44 చెక్కులను అందజేశారు. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకట్ట వేయడం కోసమే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ ఐదేండ్లలో నియోజకవర్గంలోని 15,000 కుటుంబాలు ఈ చెక్కులు అందుకున్నారని తెలిపారు. బతుకమ్మను గిన్నిస్ బుక్ లో ఎక్కించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అనితా దయాకర్ రెడ్డి, డీసీ రాజేశ్వరి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ బేర బాలకిషన్, లోకసాని కొండల్ రెడ్డి, మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

మీర్‌పేట్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం..

రూ.52.60కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ - మీర్ పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రూ.52.60 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్‌గా, దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని నాలాల అభివృద్ధికి రూ.110 కోట్లు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.210కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. బడంగ్ పేట్, మీర్ పేట్, జల్ పల్లి, తుక్కుగూడల పరిధిలోని 11 చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు రూ.40 కోట్లు కేటాయించామన్నారు. ఇంత మంచి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు అండగా నిలబడి కేసీఆర్ ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం విశాల్ మార్ట్ వద్ద రూ.60లక్షల నిధులతో ఏర్పాటు చెందిన స్ట్రీట్ వెండింగ్ జోన్ ను ఆమె ప్రారంభించారు. మంత్రాల చెరువు వద్ద రూ.2కోట్లనిధులతో నిర్మించే నూతన దోబీ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తర్వాత మీర్ పేట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కమిషనర్ వాణి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిటీ కళాశాలకు ఐఎస్‌వో 21001:2018 గుర్తింపు



నవతెలంగాణ - ధూల్‌పేట్

ప్రభుత్వ సిటీ కళాశాల.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, వారిలో మౌలిక ప్రతిభను వెలికితీసి.. సర్వతోముఖ వికాసానికి కృషి చేస్తున్నదని హిమ్స్ ఇంటర్నేషనల్ సంస్థ సీఈవో ఆలపాటి శివయ్య అన్నారు. అంతర్జాతీయ విద్యాబోధన ప్రమాణాలను మదింపు చేసి కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు గుర్తింపును అందించే ఐఎస్‌వో 21001:2018 ధృవపత్రాన్ని సంస్థ నుండి సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిటీ కళాశాల గతంలో 9001:2015 ప్రమాణాల ప్రకారం గుర్తింపు పొందిందని, ఇప్పుడు అంతర్జాతీయంగా పెంచిన కొత్త ప్రమాణాల ప్రకారం వివిధ విభాగాల ద్వారా కళాశాల అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ధృవపత్రం అందించామని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ధృవపత్రం తమ బాధ్యతను మరింత పెంచుతుందన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధన, అభ్యసనం, పరిశోధన విషయాలలో త్రిగుణాత్మక సేవలందిస్తున్న అధ్యాపక బృందాన్ని, అధికారిక కార్యకలాపాలలో సహకరిస్తున్న ఆఫీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఫంక్షన్ హాల్ పనులు పూర్తిచేయాలి



గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్

నవతెలంగాణ - ధూల్ పేట్

చుడి బజార్‌లోని డాక్టర్ అంబేద్కర్ లోహియా ఫంక్షన్ హాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. ఈ మేరకు శనివారం మాదిగ బంధు మిత్ర సంఘం ప్రతినిధి బృందంతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ లోహియా ఫంక్షన్ హాల్ పనులు నిర్వహిస్తూనే పెండింగ్ పెట్టడం సరికాదన్నారు. బడ్జెట్ విడుదల అయింది, పనులు పూర్తి చేస్తామంటూనే నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందే పనులు పూర్తి చేసి స్థానిక సంఘ ప్రతినిధులకు అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సుమన్ కుమార్, వెంకటేష్, రాములు, నాగరాజు, జనార్ధన్, చిన్న పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



● హోం మంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ - సంతోష్ నగర్

రైతన్న సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. మలక్ పేట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అజిత్ రెడ్డి, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనిత నాయక్, వైస్ చైర్మన్ భూమేష్, సెక్రెటరీ ఉపేందర్ డైరెక్టర్లతో కలిసి హోం మంత్రి శనివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం బిడ్డింగ్ ప్లాట్ ఫామ్ రూ. 20 లక్షలు, రైతు రెస్ట్ రూమ్ రూ. 10 లక్షలు, అర్చ్ షాప్ రూఫ్ రూ. 32 లక్షలలో పూర్తి అయిందని..ఎమ్మెల్యే ఫండ్స్ రూ.53లక్షలతో మార్కెట్ పరిధిలోని డ్రైనేజీ మరమ్మతు, సీసీ రోడ్, విద్యుత్ స్ట్రీట్ లైట్స్, సీసీటీవీ, పైపులైన్ శంకుస్థాపన పనులు ప్రారంభించినట్లు తెలిపారు. తర్వాత మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. హోం మంత్రి తన గన్‌మెన్‌పై చేయి చేసుకున్నాడు. అనంతరం ఆ గన్‌మెన్‌కు మీడియా ముందు సారీ చెప్పారు.

చైర్ పర్సన్ అనితా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. మలక్ పేట్ ఎమ్మెల్యే అభ్యర్థి తీగల అజిత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు రాధా, మాజీ కార్పొరేటర్ తీగల సునీతారెడ్డి, సెక్రెటరీ దామోదర్, డైరెక్టర్లు యాదగిరి, సల్మాన్, విద్యా ఆనంద్, రవికాంత్, ట్రేడ్ యూనియన్ టిటియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మీ శ్రీ, సోషల్ వర్క్ సర్దార్ హరివర్ధన్ కౌర్, డైరెక్టర్ మహిళా విభాగం రాష్ట్ర సెక్రెటరీ లలిత, మార్కెటింగ్ ఆఫ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు, పలు విభాగాల కమిటీ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇద్దరు చైన్‌స్నాచర్లు అరెస్టు

రూ.2.2 లక్షల విలువగల బంగారు ఆభరణాలు స్వాధీనం



నవతెలంగాణ - సిటీబ్యూరో

ఇద్దరు చైన్ స్నాచర్లను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.2.2లక్షల విలువగల 29.7గ్రాముల బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం అదనపు డీసీపీ ఏ.వీ.ఆర్.ఎస్.నర్సింహరావు తెలిపిన వివరాల మేరకు సిద్దిపేట జిల్లా మైలార్‌దేవ్‌పల్లికి చెందిన కూరాకుల రోహిత్, సిద్దిపేట కేసీఆర్ నగర్‌కు చెందిన గొలుసుల అలికేష్ ఆటో, కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు.ఆశించినంత మేరకు డబ్బులు రాకపోవడంతో ఇద్దరు కలిసి కొన్నాళ్లపాటు గంజాయిని సరఫరా చేశారు. ఈ క్రమంలో సిద్దిపేట పోలీసులకు చిక్కడంతో జైలుకెళ్లారు. జైలునుంచి తిరిగొచ్చిన నిందితులు హైదరాబాద్‌కు మకాం మార్చారు. కొన్నాళ్లపాటు నగరంలో ఆటో నడిపించారు. అయినా డబ్బులు సరిపోకపోవడంతోపాటు ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దాంతో సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఒంటరిగా వెళ్లే మహిళలను, వృద్ధులను టార్గెట్ చేస్తున్నారు. అదును చూసి వారి మెడలోని బంగారు ఆభరణాలు, పుస్తెలను లాక్కెళ్తున్నారు. అంబర్‌పేట్, రాజేంద్రనగర్, కూకట్‌పల్లి తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. వీరిపై ప్రత్యేక నిఘా వేసిన టాస్క్‌ఫోర్సు ఇన్‌స్పెక్టర్ టీ.శ్రీనాథ్ రెడ్డి నిందితులను అరెస్టు చేశారు. తదుపరి విచారణ కోసం అంబర్‌పేట్ పోలీసులకు అప్పగించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు సీ.వెంకటేశ్, బీ.అరవింద్ గౌడ్, పీ.నాగరాజు పాల్గొన్నారు.

పేదింటి అడబిడ్డలకు కల్యాణ లక్ష్మీ ఆర్థిక భరోసా

మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు



నవతెలంగాణ-శామీర్ పేట

కల్యాణ లక్ష్మీ పేదింటి అడబిడ్డలకు ఆర్థిక భరోసా అని ఆడపడుచులకు మేన మామా లా అండగా ఉండాలని సీఎం కేసీఆర్ ఈ పథకం అమలు చేస్తున్నారని తూంకుంట మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, కౌన్సిలర్ రాజు యాదవ్, నాయకులు గుంతల క్రిష్టా రెడ్డి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-జవహర్ నగర్

కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ హర్షిత ఎన్ క్లేవ్ వాసులు శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామలింగంను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హరిత ఎన్‌క్లేవ్‌ను త్వరలోనే సందర్శించి మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. కార్పొరేషన్ లో ప్రగతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, సమస్యలు లేని జవహర్ నగర్‌గా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీవాసులు వీధిదీపాలు, డ్రయినేజీ, సీసీరోడ్లు, పార్కులు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్‌కు కతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తారి రుక్మాధర్, లక్ష్మినర్సింహా, శివకుమార్ పాల్గొన్నారు.

కులవృత్తులకు జీవం పోసిన ఘనత సీఎం కేసీఆర్‌ది



- మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ- మేడ్చల్

కులవృత్తులకు పునర్జీవనం పోసిన ఘనతకి సీఎం కేసీఆర్ కు దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు.కార్మికుడు కార్మికుడుగానే మిగిలి పోకుండా యజమానిగా మారాలనే లక్ష్యంతో సీఎం కేసీ ఆర్ బీసీబంధు ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారని వెల్లడించారు.శనివారం మేడ్చల్ మండల పరిధిలోని పలు గ్రామాలకు మంజూరైన బీసీ బంధు చెక్కులను మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్ధి దారులకు పంపిణీ చేశారు.డబిల్ పూర్- 9,గౌడవెల్లి- 7, పూడూరు-3, శ్రీరంగవరం-12 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్,మాజీ చైర్మన్ సత్యనారాయణ,జెడ్పీటీసీ శైలజ విజయానంద రెడ్డి,జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు విజయానందారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి,గోమారం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బాబు యాదవ్,మాజీ సర్పంచ్ లు జగన్ రెడ్డి,రాజమల్లారెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి,భాగ్యరెడ్డి,సింహాలు యాదవ్, వీగపతి,సదానంద్ గౌడ్, విఘ్నేశ్వర్ యాదవ్,శివ మలిగ తదితరులు పాల్గొన్నారు.

ధనిక రాష్ట్రంలో వెయ్యి రూపాయల వేతనమా..?



- సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అశోక్

నవతెలంగాణ- మేడ్చల్

ధనిక రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం ఇస్తే ఎట్లా గడుస్తదని సీఎం కేసీఆర్‌ను సీఐటీయూ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ ప్రశ్నించారు. శనివారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎర్ర అశోక్ మాట్లాడుతూ 20సంవత్సరాల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో వండి విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని తెలిపారు. ప్రతీ నెల బిల్లులు రాక మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాక అప్పులు చేసి కూరగాయలు, గుడ్లు కొని వండి పెడుతున్నారన్నారు. ఒక్కొక్క కార్మికురాలికి రూ. 50వేల నుండి లక్ష రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తెలియజేశారు. వేతనాలు పెంచమని అడిగితే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమ్మె వల్ల పేద పిల్లలు భోజనం లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం వెంటనే రూ.18వేల వేతనం,గుర్తింపు కార్డులు,రెండు కాటన్ చీరలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐటీయూ నాయకులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను మరింత ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత,మండల నాయకులు విజయ, భాగ్యమ్మ,పద్మమ్మ,శ్యామల,నర్సమ్మ,లక్ష్మి పాల్గొన్నారు.

పెరిగిన ప్రయివేటీకరణతో
నష్టపోతున్న పెట్టుబడుదారులు, రుణదాతలు

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఏ సుధాకర్
- కేజీఆర్ కళాశాలలో ఘనంగా జాతీయ సమ్మేళన కార్యక్రమం



నవతెలంగాణ - కీసర

పెరిగిన ప్రయివేటీకరణతో సమాచారం లేక పోవడంతో పెట్టుబడుదారులు రుణ దాతలు నష్ట పోతున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీ మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఏ సుధాకర్ అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి గ్రామంలోని కేజీఆర్ కళాశాలలో కార్పొరేట్ రంగంలో స్వచ్ఛంద వివ రణలు పైకేజీఆర్ కళాశాలతో పాటు ఇండియన్ అకౌం టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సమ్మేళన కార్య క్రమం నిర్వహించారు. కళాశాల చైర్మెన్ కె. గోవింద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి మాట్లా డుతూ పెరిగిన ప్రయివేటీకరణ ద్వారా పెట్టుబడుల పెర గడంతో కార్పొరేట్ రంగంలో సరియైన నమ్మకమైన సమా చారం లేకపోవడంతో పెట్టుబడుదారులు రుణదాతలు నష్టపోతున్నారని తెలిపారు. కంపెనీలు స్వచ్ఛందంగా తమ వ్యవహారాలను వెల్లడించాలన్నారు. ప్రొఫెసర్ అప్పా రావు మాట్లాడుతూ కంపెనీల చట్టం ద్వారా నిర్బంధ సమాచార వితరణతో పాటు స్వచ్ఛంద సమాచార విత రణ తోడైనప్పుడే ఉద్యోగులకు రుణదాతలకు వాటాదా రులకు పూర్తి సమాచార లభ్యతతో మేలు జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో అకౌంటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మూర్తి, ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి రమణ రావు, కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఫార్మసీ విభాగ ప్రిన్సిపల్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం చర్చి కాలనీ పదో డివిజన్‌లో బీఆర్ఎస్ కార్యకర్త పాసాల జ్యోతి భర్త రాయప్పకు యాక్సిడెంట్ జరిగింది. విషయం తెలుసుకున్న బండారి లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా ఆకుల మహేందర్ చేతుల మీదుగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మధుకర్ రెడ్డి, చెన్నారావు, నాగేశ్వరరావు, పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా



- బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ డివిజన్ కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా బండారి లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ఇండస్ట్రీయల్ భూములను కేటీఆర్ సహకారంతో రెసిడెన్షియల్ జోన్‌లోకి తీసుకువచ్చానని అన్నారు. నియోజకవర్గానికి వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయాలని గత కొంతకాలంగా సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తే ఇటీవలె మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మరికొన్ని రోజుల్లోనే కార్పొరేట్ స్థాయిలో అన్ని సౌకర్యాలతో కూడిన అధునాతన హాస్పిటల్ అందుబాటులోకి రానుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దీంతో పాటుగా ఉప్పల్ నియోజకవర్గానికి ఒక జూనియర్ కాలేజ్, ఒక డిగ్రీ కాలేజ్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎర్రకుంట చెరువును మోడ్రన్ లేక్‌గా మారుస్తానని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తానని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గానికి పలుచోట్ల ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేస్తానన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం బీఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, స్థానికంగా ఏ సమస్యలు ఉన్నా నేరుగా తనతో చెప్పుకోవచ్చు అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చెయ్యాలనే దక్పథంతో ముందుకు వచ్చానని, మీరు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడురి శ్రీనివాస్ ,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాయకులు బాల్ రెడ్డి, శివ కుమార్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, కనక రాజ్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, ప్రభు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ధనుంజయ గౌడ్,భాను చందర్,కొల నరేష్, పుష్పాలత,సత్తెమ్మ,లలిత,తదితరులు పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య రంగంలో సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శం

- మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నవ తెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్రం వైద్య, ఆరోగ్య రంగంలో సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శం అయిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్శిటీ అనుబంధ సంస్థ నీలిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలను రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ, యూనివర్శిటీ చైర్మెన్ పల్ల రాజేశ్వర్ రెడ్డి, జెడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రయివేటు యూనివర్శిటీ ఆధ్వర్యంలో వెలసిన మొదటి మెడికల్ కళాశాల అని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు చెప్పారు. విద్య, వైద్యం, విద్యుత్, రవాణా, వ్యవసాయం, ఉపాధి రంగాలన్నిటిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు. రాష్ట్రంలో మంచి పర్యావరణం, అల్లర్లకు తావు లేకుండా పూర్తి భద్రత, అన్ని రకాల సౌకర్యాలు ఉన్నందున దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు మన రాష్ట్రంలోని వైద్య కళాశాలలో చేరుతున్నారని చెప్పారు. దేశంలో ఎక్కువ ఎంబీబీఎస్ సీట్లు తెలంగాణలోనే ఉన్నాయని, ప్రతీ లక్షకు 22 మంది వైద్యులు తయారవుతున్నారని చెప్పారు. కోవిడ్ తర్వాత రాష్ట్రంలో వైద్యులను పెంచి ప్రతీ ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వచ్చే సంవత్సరం నుండి రాష్ట్రంలో 10 వేల మంది డాక్టర్లు తయారవుతారన్నారు. తెలంగాణలో 33 జిల్లాలకు గాను మొత్తం 24 వైద్య కళాశాలలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఎక్కువ ర్యాంక్ వచ్చిన వారికి కూడ తెలంగాణలో డాక్టర్ సీటు దొరుకుతుందన్నారు. ప్రతీ ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు గాను పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలతో పాటుకళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.

ఉక్రేయిన్, చైనా, రష్యా దేశాలలో డాక్టర్ సీట్ల కోసం వెళ్లాల్సిన పని లేదని, రాష్ట్రానికే ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి విద్యార్థులు వచ్చేలా కళాశాలలు పెంచినట్లు పేర్కొన్నారు. నీలిమ మెడికల్ కళాశాల నిర్మాణం, ఏర్పాటు చేసిన పరికరాలు, ప్యాకల్టీల ఏర్పాటు చాలా బాగుందని చెప్పారు. మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతు రాష్ట్రం దేశానికే రోల్ మాడల్ అన్నారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా దేశానికి సరిపడా డాక్టర్లను తెలంగాణ రాష్ట్రం అందించే స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన. విధానం భవిష్యత్ తరాల ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించటమేనన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతు వైద్య విద్యార్థులకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలతో పాటు మంచి విద్యనందించి ఉత్తమ డాక్టర్లుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా కషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి, అనురాగ్ యూనివర్శిటీ సీఈవో సూర్యదేవర నీలిమ, వైస్ చాన్సలర్ రామచంద్రం, అడ్మిన్ డైరెక్టర్ మహిపతి శ్రీనివాస్ రావు, పోచారం మున్సిపల్ వైస్ చైర్మెన్ రెడ్యానాయక్, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గొంగళ్ల బాలేష్, అంజిరెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య మరణం తీరని లోటు

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్ సబిత



నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం పురపాలక సంఘ పరిధిలో అన్న నగర్‌లో కొంతకాలంగా సీపీఐ(ఎం) సీనియర్ సభ్యుడిగా కొనసాగుతున్న వి లక్ష్మయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందటం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పార్టీ మండల కార్యదర్శి ఎన్ సబిత అన్నారు. శనివారం ఆయన నివాసం వద్ద లక్ష్మయ్య మతదేహానికి పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం జరిగిన ఉద్యమాల్లో లక్ష్మయ్య ప్రత్యక్షంగా పాల్గొన్నారని చెప్పారు. ఆయన మరణం సీపీఐ(ఎం)కు ప్రజాఉద్యమాలకు తీరని లోటని చెప్పారు. పార్టీ మండల కమిటీ సభ్యులు ఎన్ దాసు, జి. నాగమణి నరసింహ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితితో
కలిసి పనిచేయడం ఉత్సాహంగా ఉంది

కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్



నవతెలంగాణ-కాప్రా

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితితో కలిసి గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పనిచేయడం చాలా ఉత్సాహంగా ఉందని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం ఉప్పల్ భాగ్యనగర్ ఉత్సవ సమితి కో కన్వీనర్ చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని గంగా ఫంక్షన్ హాల్‌లో కాప్రా సర్కిల్‌లో గణేష్ నిమజ్జనాన్ని విజయవంతం చేసినందుకు సహకరించిన వివిధ శాఖల అధికారులకు సన్మాన కార్యక్రమానికి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, డీఐ సాయి ప్రకాష్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు వివిధ శాఖలకు చెందిన అధికారులను శాలువతో సత్కరించి మెమెంటో అందజేశారు. పురోహితులు శివ కార్తిక్ బందం చే వేదమంత్రోచ్చారణతో అధికారులకు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించినట్టు తెలిపారు.

నవరాత్రి ఉత్సవాలకు
తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో దసరా నవరాత్రి ఉత్సవాలకు రావాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ను కాంగ్రెస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు కలిసి ఆహ్వానించారు. నాగారం మున్సిపాలిటీ లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహిస్తారని ఈసారి 25 వ దేవి నవరాత్రి ఉత్సవాలకు హాజరవుతానని వజ్రేష్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పంగ హరి బాబు, కాంగ్రెస్ నేతలు రఘు యాదవ్ ,శేఖర్ యాదవ్ ,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి

నవతెలంగాణ-మేడ్చల్

వార్డు అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్టుగా మేడ్చల్ మున్సిపల్ పరిధి గిర్మపూర్ 9వ వార్డు కౌన్సిలర్ వంగెటి లావణ్య హనుమంత్ రెడ్డి అన్నారు. శనివారం చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహ రెడ్డితో కలిసి వార్డు పరిధిలో పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ రెడ్డి,నాయకులు హన్మంత్ రెడ్డి,రాజీ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డును సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్ అన్నారు.శనివారం వార్డు పరిధిలో రూ.25లక్షల వ్యయంతో సీసీ రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపాలిటీ చైర్ పర్సన్ దీపికా నర్సింహ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి,చైర్ పర్సన్ దీపికా నర్సింహారెడ్డి సహకారంతో వార్డు సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ త్రిల్లేశ్వర్,రాజు సాగర్,లక్ష్మణ్ గౌడ్, మణి పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-కాప్రా

ప్రజలు ఆశీర్వదించి ఓటు వేస్తే.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ మల్లాపూర్ డివిజన్ విస్తతస్థాయి సమావేశం జరిగింది. స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల మనోభావాల ఆధారంగా పార్టీ జరిపిన సర్వేలో తన పేరు వచ్చిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లకాలం రుణ పడి ఉంటానని తెలిపారు. ఉద్యమకారులందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతీ కార్యకర్త, నాయకులకు కార్యాలయాల్లో పనులు అయ్యే విధంగా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని పారిశ్రామిక వాడలను సీఎం దష్టికి తీసుకెళ్లి నివాసయోగ్య ప్రాంతాలుగా మార్చినట్టు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయించినట్టు వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటుకు కషి చేస్తానన్నారు. కార్యకర్తలందరికీ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు. అశోక్ నగర్‌లో హై టెన్షన్ విద్యుత్ తీయాల సమస్య, డ్రయినేజీ సమస్యలను పరిష్కరించనున్నట్టు హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

8 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె



- సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్ సబిత
- పోచారం మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయూ నేతలు

నవతెలంగాణ - ఘట్కేసర్

వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత ఇతర కీలక 13 డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 8 (నేటి) నుంచి మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్ సబిత తెలిపారు శనివారం పోచారం మున్సిపల్ కమిషనర్ వేమన రెడ్డి కి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పక్కనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రూ. 21 వేల వేతనం ఇస్తుందని, మన రాష్ట్రంలో కూడా ఆ పద్ధతుల్లో వేతనాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. రెండో పీఆర్సీ కమిషన్ సిఫార్సు చేసినట్టుగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా మధ్యంతర భతి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలన్నారు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రిగా ప్రకటించిన విధంగా తక్షణమే క్రమబద్ధీకరణ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షల రూపాయలు, వారసులు లేని వారికి 15 లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కీలక డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 8 నుంచి జరుగుతున్న సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి నాగమణి మున్సిపల్ కార్యదర్శి నల్లవెల్లి దాసు శ్రీరాములు వీరన్న డి సంతోష్ వి నర్సిహ్మ ,రమేష్ జి ఇందిరా రేణుక తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సి పాలిటీలోని వివిధ వార్డులల్లో మున్సిపల్ ఫండ్ రూ. 42 లక్ష లతో సీసీ రోడ్లు, పార్కు ప్రహరీ, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు చైర్మెన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతా మని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పాలకవర్గం కషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బి. మల్లేష్ యాదవ్ , కౌన్సిలర్ లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్ ,పంగ హరిబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-ఉప్పల్

అబివృద్ధి సంక్షేమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని, అభివృద్ధి జరగాలంటే అది బీఆర్ఎస్ తోనే సాధ్యమని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. శనివారం చిల్కానగర్ డివిజన్‌లో రెండు కోట్ల 37 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి శంకుస్థాపన చేశారు. రాఘవేంద్ర నగర్ కాలనీ కల్వర్టుకి రిటైనింగ్ వాల్ కోసం రూ. 21 లక్ష పనులకు, మహిళా భవన్ రేపైర్స్ వర్క్స్ కోసం రూ. 9.60 లక్షలతో బాలాజీ ఎంక్లేవ్ లో సీసీ రోడ్డు కోసం రూ. 19 లక్షలు, కళ్యాణ్ పూరి నుంచి సీతారామ కాలనీ వరకు సీసీ రోడ్డు కోసం 80 లక్షల,బీరప్ప గడ్డ నుండి శ్రీనగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు కోసం 37 లక్షలు 50 వేలు, చిల్కానగర్ పోచమ్మ టెంపుల్ రోడ్, నార్త్ కళ్యాణ్ పూరి, న్యూ రాంనగర్, మొదలగు రోడ్ల కొరకు 51 లక్ష రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ అంటేనే అభివద్ధికి కేరాఫ్ అడ్రస్ అన్నారు. అదేవిధంగా నాణ్యత పాటించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అధికారులు ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి వివిధ కాలనీల అధ్యక్షులు కార్యదర్శులు వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డివిజన్ మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | అక్టోబర్ 08, 2023 | www.navatelangana.com

వాహనాల తనిఖీలో రూ.11.70 లక్షలు స్వాధీనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. గాజుల రామారం రోడ్డులో వాహనాల సోదాలు చేశారు. తనిఖీలో భాగంగా ఎలాంటి ఆధారాలు లేని రూ.11.70 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఎలాంటి పత్రాలు అతని వద్ద లేకపోవడంతో ఇది హవాలా డబ్బా అన్నా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్వాధీనం చేసుకున్న డబ్బు పట్టుబడ్డ వ్యక్తిని ఐటీ అధికారులకు అప్పగించారు.

రింగ్ రోడ్డు ఏర్పాట్లను పరిశీలించిన శంభీపూర్ రాజు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ పరిధి మల్లం పేట్‌లో రింగ్ రోడ్ ఎంట్రీ, ఎగ్జిట్ ప్రారంభోత్సవ ఏర్పాట్ల ను పరిశీలించిన ప్రభు త్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన పిట్టల శ్రీనివాస్



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావుతోనే నా ప్రయాణం కొనసాగుతుందని బీఆర్ఎస్ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. మైనంపల్లి శాసనసభ సభ్యుడిగా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారని, వ్యక్తిగతంగా చాలామందికి సహాయం చేశాడని అన్నారు. ఆయన గెలుపుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనేక కాలనీలు, వార్డుల్లో తన స్వంత నిధులతో అభివృద్ధి పనులు చేశారు. ప్రభుత్వ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వికలాంగులు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళా పెన్షన్లు ఇచ్చారని, సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించారని అన్నారు. మైనంపల్లి సేవలు నియోజకవర్గ ప్రజలకు అవసరమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఆయనను గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ సమేశంలో పిట్టల నాగంరాజు నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధరణి కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు సతీష్, పిట్టల భాస్కర్, సందీప్, బాలరాజు, విజయ్, సయ్యద్ ముకబుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లు రోడ్డుపై వంటా వార్పు

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని గత 13 రోజులుగా సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా శనివారం వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశాలను కార్మికులుగా గుర్తించి ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలన్నారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపి వంటా-వార్పు కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లపై కక్ష సాధింపు ధోరణి మానుకుని వారి సమస్యలను పరిష్కరించాలని, గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశావర్కర్లను క్రమబద్ధీకరిస్తామని వారికి రూ.18 వేల జీతం ఇస్తామని ప్రకటించారని, వాటిని ఇప్పటివరకు అమలు చేయకపోవడంతోనే వారు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వారి న్యాయమైన డిమాండ్లకు సంపూర్ణంగా మద్దతిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వాళ్ళ డిమాండ్లను, సమస్యలను అన్నీ తీరుస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఆశాలకు అత్యధిక వేతనం ఇస్తామన్న కేటీఆర్ మాటలు పచ్చి అబద్ధమని, విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆశాలకు ఫిక్స్ వేతనంగా రూ.10వేల వేతనం ఇస్తున్నారని, తమిళనాడు, కేరళ, కర్నాటక ఈ రాష్ట్రాలలో రూ.12 వేలపైగా ఫిక్స్ వేతనమిస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అబద్ధాలతో ఆశావర్కర్లని మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆశాలతో యూనియన్ నాయకులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో కార్మిక వర్గంగా ఐక్యం చేసి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు సౌభాగ్యమ్మ, పుష్పనీల, సబియా, అనిత, సరళ, మంజుల, ఎస్.విజయలక్ష్మి, పుష్ప పాల్గొన్నారు.





చిన్నారులకు 'వెజిటేబుల్ గార్డెన్' పై అవగాహన



నవతెలంగాణ కుత్బుల్లాపూర్

అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్‌లో శనివారం "వెజిటేబుల్ గార్డెన్" లో అవగాహన కార్యక్రమం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. బుడిబుడి అడుగులు వేస్తూ స్కూల్‌కి వచ్చే ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల మేదస్సుకు పదును పెట్టారు." వెజిటేబుల్ డే " ద్వారా పౌష్టిక పోషక ఆహార విలువలు ఆకుకూరలు, కాయకూరలు వంటి ప్రాముఖ్యత కలిగిన ఆరోగ్యాన్నిచ్చే కూరగాయల వేషధారణ ధరించి వాటి ప్రాముఖ్యత గూర్చి చిన్నారులు తనదైన శైలిలో వివరించడం చూపరులను ఆకట్టుకుంది. అందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందాన్నికి చిన్నారుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. టీవీఆర్ యాజమాన్యం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి చిన్నారులను చైతన్యవంతం చేస్తున్న యాజమాన్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి.కోటి రెడ్డి, అకా డమిక్ డైరెక్టర్ సూరారవిచంద్ర రెడ్డిలు చిన్నారులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మహాదేవపురం పరిధిలో పార్క్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చేయాలని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌ల్లో అన్ని ప్రాంతాల్లో ఏ సమస్య లేకుండా చూడడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం బీఆర్ఎస్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, రాజారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం పేదోడి సొంతింటి కల



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గృహలక్ష్మి పథకం పేదోడి సొంతింటి నిర్మాణ కల అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు .కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి, గాజుల రామారం మహారాజా గార్డెన్స్‌లో కుత్బుల్లాపూర్ మండల పరిధిలో గృహలక్ష్మి పథకం కింద మంజూరైన 764 అర్హులైన లబ్ధిదారులకు శనివారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి ధ్రువపత్రాల ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు గృహలక్ష్మి పథకం ఓ వరమని, పేదల సొంతింటి కల నేరవేర్చిన మహానుభావుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ పథకం ద్వారా శాశ్వత గృహాన్ని పొందేం దుకు అధికారం ఉంటుందన్నారు. మీ శాశ్వత ఇంటిని పొందడానికి అర్హులైన ప్రతి కుటుంబానికి విడుతలవారీగా రూ. 3 లక్షలు పొందవచ్చని లబ్ధిదారులకు సూచించారు. బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆసరా పెన్షన్లు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, దళితబంధు, బీసీబంధు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నా యన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సోమేశ్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్‌లు తంగ లక్ష్మా రెడ్డి, కటకం జయరాం, వివిధ డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు, పుప్పాల భాస్కర్, ఏర్వ శంకరయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం భరోసా కల్పిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుందని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. బాలానగర్ డివిజన్ పరధిలోని ఇందిరానగర్‌లో శనివారం ఎమ్మెల్యే , స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సంక్షేమ సంఘం సభ్యులతో సమస్యల పై చర్చించారు. అనంతరం సుమారు 1300 మందికి రూ.1 కి మంచినీటి నల్లా కనెక్షన్లు మంజూరు చేశారు. తదుపరి ఇందిరానగర్ సంక్షేమ సంఘం సభ్యులు, అధ్యక్షుడు గోవు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఏ రాష్ట్రాల్లో లేవని, ఈ పథకాలను అర్హులైన తెలంగాణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇస్తున్న ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు. డివిజన్‌లో బస్తీ దవాఖాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. పేదింటి బిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లు ప్రవేశపెట్టి వారి అందరిలో ఆనందం నింపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం వెంకటేశ్వర్లు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని రావణుడితో పోల్చుతూ బీజేపీ పోస్టర్ చేయడంపై.. కాంగ్రెస్ పార్టీ నేతలు దేశవ్యాప్తంగా నిరసనల నేపథ్యంలో . కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, టీపీసీసీ ప్రతినిధి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ సేవ కోసమే తమ జీవితాలను పణంగా పెట్టి.. ప్రజల కోసమే తమ ప్రాణాలను అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీపై బీజేపీ ఇలాంటి విషప్రచారాలు చేయడం దౌర్భాగ్యం అన్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీయేనని.. ఆయనను విమర్శించే హక్కు మోదీ, బీజేపీలకు లేదన్నారు. ఓటమి భయంతోనే బీజేపీ ఇలాంటి దారుణాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా.. కేంద్రంలో, తెలంగాణలో కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోర్టుల మంజూరుపై హర్షం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి కోర్టు ఒక్క కోర్టుగా ప్రారంభమై 19 కోర్టులతో వట వృక్షంగా ఏదిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి కోర్టుకు అదనంగా మరో ఐదు కోర్టులు, XIV అదనపు జిల్లా కోర్టు, అదనపు సీనియర్ కోర్టు, 3 అదనపు జూనియర్ కోర్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ న్యాయ కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టులను మంజూరు చేయడం పట్ల కూకట్‌పల్లి బార్ అసోయేషన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ద గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క కోర్టుగా ప్రారంభమై ఇవ్వాలా పంతొమ్మిది కోర్టుల ప్రాంగణంగా మారిందని తెలిపారు. రానున్న రోజుల్లో కూకట్ పల్లి కోర్టు తెలంగాణలోనే పెద్ద కోర్టుగా ఆవిర్భవిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే కూకట్‌పల్లిలో ప్రారంభమవుతున్న నూతన కోర్టు భవనంలోనే మరో ఐదు కోర్టులు ప్రారంభమైతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డి.మల్లేష్, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీ హరిశంకర్ రెడ్డి, కోశాధికారి డేవిడ్ రాజు, లైబ్రరీ సెక్రటరీ హర్ష వర్ధన్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ మధుసూధన్, లేడీ సెక్రటరీ శ్రీలత, కార్యవర్గ సభ్యులు బాలా పీర్ హర్షం వ్యక్తం చేశారు.

డివిజన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం : కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో 51 లక్షల రూపాయల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను, భవని నగర్‌లో రూ. 11 లక్షలతో భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్, డిఈ. లౌక్య, ఏఈ. దివ్య జ్యోతి, వర్క్ ఇన్స్పెక్టర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని 136 డివిజన్‌కి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి 150 మంది నాయకులు స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వీరికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి గడపకు ఏదో ఒక సంక్షేమ పథకం రూపంలో లబ్ధి చేకూరిందని తెలిపారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



- కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ డివిజన్ పర్వత్ నగర్ మినీ ఫంక్షన్ హాల్‌లో మూడు నెలల క్రితం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న వారికి కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ సర్టిఫికెట్లు, కుట్టు మిషన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సొంత నిధులతో ఉచితంగా కుట్టు మిషన్లను మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం శక్తితో ముందుకు కొనసాగాలన్నారు. సొంత నిధులతో మిషన్లను మహిళలకు అందజేయడంతో కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. మహిళలందరూ కూడా ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖార్డు సంస్థ సభ్యులు లక్ష్మన్, పర్వత నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాహేద్ షరీఫ్ బాబా, శ్రీనివాస్ యాదవ్, బద్రి నాయక్, విష్ణు, కొండయ్య, ఇస్మాయిల్, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలు, హక్కులపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

బాలికలను చదివిస్తేనే సాధికారత సాధ్యం అవుతుందని కో-ఆర్డినేటర్ ప్రియాంక అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో, భేటీ పడావో కార్యమంలో భాగంగా విద్యార్థినులు, మహిళలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా బాలికలకు బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, గృహహింస చట్టం, పోక్సో చట్టం, చైల్డ్‌లైన్, సఖి సెంటర్, హెల్ప్ లైన్ నెంబర్ 100, 181, 1098, 14567 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత బృందం సభ్యులు సీడీపీఓ హెప్సిబా, ఏసీడీపీఓ ప్రియాంక, సూపర్‌వైజర్ కృష్ణ ప్రియ, వాసవి, సవిత, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఎంబీసీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన నందికంటి శ్రీధర్ శనివారం బీసీ రాష్ట్ర సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ని కలిశారు. ఈ సందర్భంగా, ఆయనకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోలి రమేష్, ఉదయ్ గౌడ్, వి. శ్రీనివాస్ గౌడ్, వంశీ ముది రాజ్, ఎ.పవన్ కుమార్, రెబ్బ వాసు, మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ- నేరేడ్‌మెట్

రేపు ప్రజావాణి తాత్కాలికంగా రద్దు



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సోమవారం (ఈనెల 9న) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులకు ఎన్నికల శిక్షణా తరగతులు నిర్వహించనున్నందున ప్రజావాణిని రద్దు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజలు దూర ప్రాంతాల నుంచి అవస్థలు పడుతూ ప్రజావాణికి తరలి రావద్దని, ఇందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | అక్టోబర్ 08, 2023 | www.navatelangana.com

ముదిరాజుల ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ ముదిరాజ్ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగే ముదిరాజుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ గారి ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట అయిన సభ పోస్టర్స్ ను విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రతీ ఇంటి నుంచి ప్రతి కుటుంబం నుంచి భారీ ఎత్తున జాతి అభివృద్ధి కోసం జాతి జాగతి కోసం జాతి చైతన్యం కోసం,పిలిస్తే కాదు తెలిస్తే రావాలన్నారు. సంఘాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అందరూ ఒకే వేదిక పైకి వచ్చి గర్జించి ముదిరాజ్ ఐక్యత సత్తా చాటాలని పిలుపునిచ్చారు. భీమ్సేన్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, జగదీష్ ముదిరాజ్, వెంకటేష్, జానకి రామ్, స్వామి, బోయిన ప్రదీప్, సుభాష్, తదితరులు ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు



నవతెలంగాణ-ఓయూ

సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఓయూలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో తెలంగాణ అల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ నాయకులు శనివారం రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేసీఆర్ త్వరగా కోలుకొని రెగ్యులరైజేషన్ ఫైల్ పై సంతకం చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ కాంట్రాక్టు ఆధ్యాపకులకు ఇచ్చిన రెగ్యులరైజ్ హామీని తప్పకుండ నెరవేరుస్తారనే గట్టి నమ్మకం తమకు ఉందన్నారు. ఈకార్యక్రమంలో టీచర్స్ జేఏసీ నాయకులు డాక్టర్ ఎం రామేశ్వర్ రావు, డా.పల్లా రేష్మారెడ్డి,డా. జి వెంకటేశ్వర్లు,డా. వెంకటేష్, డాక్టర్ అజయ్ కుమార్,రాజు,వెంకటేష్ కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

'సనత్‌నగర్'ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- సనత్‌నగర్‌లో పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బేగంపేట్

అభివృద్ధిలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అనిమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు, వసతుల కల్పన కోసం ఎంతో కషి చేస్తున్నట్టు తెలిపారు. శనివారం మోండా మార్కెట్, బన్సీలాల్ పేట, రాంగోపాల్ పేట, బేగంపేట డివిజన్ లలో పర్యటించి రూ. 1.32 కోట్ల అంచనా వ్యయంతో చేపట్ట బోయే వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా బన్సీలాల్ పేట లోని సీ క్లాస్ లో సీవరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం సీసీ నగర్ లో సీవరేజ్ లైన్ పనులు, రామస్వామి కాంపౌండ్ లో సీవరేజ్ లైన్ పనులు, రాంగోపాల్ పేట డివిజన్ లోని ఆవుల మంద లో 12 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న 2 సీవరేజ్ లైన్‌ల పనులను ప్రారంభించారు. మొండా మార్కెట్‌లోని బండి మెట్ లో సీవరేజ్ లైన్ పనులు, బేగంపేట డివిజన్‌లోని పాటిగడ్డ, భగవంతాపూర్, ఓల్డ్ కస్టమ్ బస్తీ లలో సీవరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి, డ్రయినేజీ, వాటర్ సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు. నూతనంగా చేపట్టిన సీవరేజ్, వాటర్ లైన్ పనులు పూర్తయిన వెంటనే రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. భగవంతా పూర్‌లో కాలనీ ప్రజల అవసరాల కోసం నూతన కమ్యునిటీ హాల్‌ను నిర్మిస్తామని తెలిపారు. ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గ పరిధిలో సుమారు 1400 కోట్ల రూపాయలతో అభివద్ధి పనులను చేసినట్లు వివరించారు. ఎవరు ఊహించని రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు హేమలత, మహేశ్వరి, దీపిక, కిరణ్మయి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డీసీ శంకర్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, ఎలెక్ట్రికల్ ఏడీఈ దుర్గాప్రసాద్, హార్టికల్చర్ అధికారి గణేష్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిష్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణ కోసం పాటుపడతాం

- రాష్ట్ర డాక్టర్స్ ఫోరం



నవతెలంగాణ-బంజారా హిల్స్

ఆరోగ్య తెలంగాణ కోసం పాటుపడతామని తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ ఫోరం స్పష్టం చేసింది. తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ)కి జరుగుతున్న ఎన్నికల్లో 13 మందితో కూడిన వైద్యులతో ప్యానల్‌గా ఏర్పడి తాము పోటీ చేస్తున్నట్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు శ్రీనివాసులు తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు చీమ శ్రీనివాస్, గోంగూర వెంకటేశ్వర్లు,లింగం గౌడ్,కీర్తన యాదవ్లు మాట్లాడారు. ప్రభుత్వం వైద్యరంగంలో తీసుకువచ్చే విప్లవాత్మకమైన మార్పులకు సలహాలు సూచనలు ఇచ్చే అత్యంత కీలకమైన (టీఎస్ఎంసీ)కి రాష్ట్ర ఏర్పడినసంతరం మొదటిసారి ఎన్నికల జరుగుతున్నాయని అన్నారు. వద్ధ వైద్యులకు ఉచితంగా రెన్యువల్, టీఎస్ఎంసీకి నూతన భవన నిర్మాణం,ఆరోగ్య సమస్యలపై హెల్ప్ డెస్క్ ఏర్పాటు, రెన్యువల్, రిజిస్ట్రేషన్ ఫీజును తగ్గిస్తామన్న ముఖ్య హామీలతో బరిలో దిగుతున్నట్టు చెప్పారు.48,405 వైద్యులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారని చెప్పారు. నవంబర్ 30వ తేదీ వరకు ఎన్నికలు జరుగుతాయని, వైద్యుల ఇంటి వద్దకే ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తారని చెప్పారు. రాష్ట్ర వైద్యరంగం బలోపేతంతో పాటు పేదలకు ఉచిత వైద్యం అందించే లక్ష్యంతో ముందుకు వెళుతున్న ప్యానెల్ కు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

సెర్చ్ టెక్నిక్స్‌పై ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్



నవతెలంగాణ-ఓయూ

తక్కువ ధరతో ప్రపంచ స్థాయి శాస్త్రీయ పరికరాలను బహిర్గతం చేయడం సుసంపన్నమైన అనుభవం అని సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (సీఎఫ్ఆర్‌డీ) నిర్వహించిన రెండో "ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ఆన్ రీసెర్చ్ టెక్నిక్‌ల" ముగింపు సెషన్‌లో పాల్గొన్న పలువురు అతిధులు అభిప్రాయపడ్డారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. శ్రీరామ్ వెంకటేష్ యువతీయువకులకు పిలుపునిచ్చి ఆవిష్కంర్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. సీఎఫ్ఆర్‌డి డైరెక్టర్ ప్రొ. బి. సందీప్త మాట్లాడుతూ ఆర్జించిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, శాస్త్రీయ పరిణామాలను నిరంతరం అప్‌డేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. సైన్స్‌లో ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్‌లో అపూర్వమైన మార్పులు వస్తున్న నేపథ్యంలో ఇది చాలా కీలకమన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ను సందర్శించి వారం రోజుల పాటు చేపట్టిన కార్యక్రమాలను ఆమె వివరించారు. ఇటువంటి ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు పాల్గొనేవారి ఉపాధి అవకాశాలు పెంచుతాయని ఆమె అన్నారు. బయోకెమిస్ట్రీ విభాగాధిపతి, కోఆర్డినేటర్ ప్రొ.బి.మంజుల మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం పెంపొందించే అంశాల్లో పూర్తి స్పష్టత ఉండాలని, తమ లక్ష్యాలను సాధించేందుకు ఉత్సాహంగా కషి చేయాలని కోరారు. ఓయూలోని మైక్రోబయాలజీ విభాగంలో కోఆర్డినేటర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ హమీదా బీ, ఓయూలోని మైక్రోబయాలజీ విభాగంలో జరగబోయే ప్రోగ్రామ్ గురించి, అక్టోబర్ 11న, పోస్ట్ పాండమిక్ దష్టాంతంపై జరగనున్న జాతీయ సెమినార్ గురించి పాల్గొనేవారికి తెలియజేశారు. వైరస్ పరిశోధన. ఓయూలోని హెచ్‌సీడీసీ కోఆర్డినేటర్ డాక్టర్. పి.మురళీధర్ రెడ్డి కతజ్ఞతలు తెలుపుతూ, తమ కెరీర్ అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాల్సిం దిగా ఆహ్వానించారు.అనేక మంది అధ్యాపకులు, పీహెచ్డీ,యం ఎస్సి, బి ఎస్సి వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



'భారతదేశం సాంప్రదాయాలకు పుట్టినిల్లు'

నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతదేశం సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని నటి మీనాక్షి చౌదరి (గుంటూరు కారం మిర్చి ఫేమ్) అన్నారు. దేశంలోనే అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్' గోయాజ్ స్టోర్‌ను నగరంలోని సుచిత్ర సర్కిల్‌లో శుక్రవారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి యజమానులు రవి ప్రియాంకలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంప్రదా యాలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో సాంప్రదాయంగా లేదా మహిళ ఉన్నతికి నగలు, వస్త్రాభరణాలు ఎంతో ప్రాధాన్యతనిస్తాయని తెలిపారు. ఒకప్పుడు ధనవంతులకే లభించే వస్త్ర ఆభరణాలు అలంకరణలు ఈ భారీ షోరూంలు స్టోర్‌ల ద్వారా సామాన్య ప్రజానీకానికి సైతం అందుబాటు ధరల్లోనే చేరువయ్యాయన్నారు. గోయాజ్‌లో, వెండి ఆభరణాలు 92.5 హాల్‌మార్క్, 22కే బంగారు పూతతో రూపుదిద్దుకుని ఉంటాయి. ఇక్కడ రూ. 50 వేల కంటే ఎక్కువ డిజైన్‌ల నుండి 55 శాతం ప్రత్యేక రిటర్న్ విలువతో ఎంచుకోవచ్చు (మీరు వీటిని జీవితకాలం మార్చుకోవచ్చు). అంతేకాదు,మీకు సౌకర్యవంతంగా ఉండేలా చేయడానికి,విదేశీ క్లయింట్‌ల కోసం(యూఎస్ఏ, కెనడా,ఆస్ట్రేలియా, యూకేకి) ఉచిత డెలివరీ ప్రయోజనం సైతం అందిస్తుందని యజమానులు రవి ప్రియాంకలు తెలిపారు. తెలిపారు. అలాగే షాపింగ్ కోసం వీడియో కాలింగ్ సదుపాయాన్ని సైతం అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని రెండు తెలుగు రాష్ట్ర ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాబోయే ఎన్నికలలో బీఆర్‌ఎస్‌ను బొందపెడదాం



- 10 ఏండ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి సున్నా
- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

రాబోయే ఎన్నికలలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, నియంతత్వ పాలన అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీనీ బొంద పెట్టుటకు పార్టీ కార్యకర్తలంతా క్రియాశీలకగా పని చేయాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ కోరారు. సీపీఐ సికింద్రాబాద్ నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశం నామాల గుండులోని బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పదేండ్లలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. పదేండ్ల క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నాయని అన్నారు. కేవలం ఎన్నికల కోసమే స్థానిక ఎమ్మెల్యే అభివద్ధి పనుల పేరుట శంకుస్థాపనలతో హడావుడి చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధి లేదని అన్నారు. నియోజకవర్గంలో ఎటు చూసినా తవ్విపడేసిన రోడ్లు, ఏరులై పారుతున్న డ్రయినేజీ,కలుషిత జలాలు,ఇరుకైన రోడ్లతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ పదేండ్లలో ఎమ్మెల్యే ఆస్తులు అంతస్తులు పెరిగాయి తప్ప నియోజకవర్గ ముఖచిత్రంలో ఎలాంటి మార్పు రాలేదని ఆరోపించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు డబుల్ బెడ్ రూమ్, దళిత బీసీ మైనార్టీ బంధు నిజమైన పేద వర్గాలకు అందట్లేవని ఉత్తుత్తి సర్వేలు నిర్వహించి పైరవికారులకు, సొంత పార్టీ నాయకులకు ముట్ట చెప్తున్నారని అన్నారు.కావున రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా సమిష్టిగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శిలు ఎండీ ఉమర్ఖాన్, కొమరెల్లిబాబు వివిధ డివిజన్ కార్యదర్శి లు తోకల సోమయ్య,షేక్ లతిఫ్, రషీద్, రాములు, యాదగిరి రమేష్, లక్ష్మణ్, చందర్, నారాయణ, ఖాసిం, సంజు,సత్తయ్య కుమార్, శివ, పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : రెడ్డి ఐక్యవేదిక



నవతెలంగాణ-బంజారాహిల్స్

రెడ్డి సామాజిక వర్గంలో జన్మించి పేదరికాన్ని అనుభవిస్తున్న వారికోసం రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆదుకోవాలని రెడ్డి ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక నాయకులు డి శంకర్ రెడ్డి, నాగిరెడ్డి, మోహన్ రెడ్డిలు మాట్లాడారు. అగ్రకులంగా పేర్కొనబడుతున్న రెడ్డి సామాజిక వర్గంలో కడు పేదరికం అనుభవిస్తున్న ఎన్నో కుటుంబాలు ఉన్నాయన్నది నగ్న సత్యం అన్నారు. ఎంతోమంది మహానగరంలో దినసరి కూలీలుగా, సెక్యూరిటీ గార్డులుగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చి మరిచారని, ఇప్పటికైనా రెడ్డి కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసి నిధులు సమకూర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే గజ్వేల్ నుంచి కామారెడ్డి వరకు నిరసనగా పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. ప్రభా, సులోచన, వెంకట్,సుధాకర్, సునీల్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ సనత్నగర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్ అన్నారు. బన్సీలాల్‌పేట డివిజన్‌లో తన కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల హామీలను ప్రజలకు వివరించారు. ఇచ్చిన ఆరు హామీలను తప్పక నేరవేరుస్తుందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది. అంటే అది తప్పక చేస్తుందని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిగా అవినీతి పాలన కొనసాగుతున్నదని, పేదలను బీఆర్ఎస్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, స్కీంలు కేవలం పార్టీ కార్యకర్తలకే తప్ప ప్రజలకు అందడం లేదని ఆరోపించారు. పాదయాత్రలో ప్రజలు అనేక సమస్యలను వివరిస్తున్నారని, వాటిని అధికారుల దృష్టి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు. జఠలమైన సమస్యలను తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదు రమేష్. సయ్యద్ అలీ, కమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్న పలువురు యువకులు



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

అమీర్‌పేట డివిజన్ బాపు నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై సుమారు 70 మంది యువకులు మాజీ కార్పొరేటర్ శేషు కుమారి ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకొని పార్టీలో చేరారు. రాకేష్ జాదవ్, హరి సింగ్ జాదవ్ ఆధ్వర్యంలో బాపు నగర్ కమ్యూనిటీ హాల్ లో స్థానిక వాసులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శేషు కుమారి హాజరయ్యారు. వారి సమక్షంలో యువ నాయకులు మనోజ్, విశాల్, బంటీ ,తరుణ్, దాదాపు 70 మంది యువకులకు పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. బస్తీ లో మంత్రి చేసిన అభివధిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కొంతమంది బస్తీ వాసులు, ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్న స్థలం కోసం మంత్రి దష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అభివధి పనులు మంజూరు అయిన తరువాత కమిటీ వారు కోర్టు కు వెళ్లడంతో పనులు ఆగాల్సి వచ్చింది , సమస్యని పరిష్కరిస్తారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్థానికులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి తలసానిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. హరి సింగ్ జాదవ్,రాకేష్ జాదవ్, సంతోష్ మని కుమార్, మనోజ్, విశాల్, తరుణ్, సచిన్ రాథోడ్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పాటకు అడుగులు వేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

యూసఫ్ గూడా లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో శనివారం సాయంత్రం సుమారు 4000 మంది మహిళలు డివిజన్ వారీగా, బృందాలుగా ఏర్పడి బతుకమ్మ పాడుతూ నృత్యం చేశారు . వారితోపాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ రాజ్ కుమార్ కలిసి బతుకమ్మ పాటలకు అడుగులు వేశారు. అనంతరం 4000 మంది మహిళలకు బతుకమ్మ కానుకలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అన్ని పండగలను ఘనంగా నిర్వహించుకుంటూ, బహుమతులను అందజేయడం ఆనవాయితీగా వస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ విచారణ

నవతెలంగాణ - బంజారాహిల్స్

డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నట్టు బంజారాహిల్స్ సీఐ నరేందర్ నుంచి ఏసీబీ అధికారులు వివరాలను సేకరిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి సీఐతోపాటు ఎస్సై నవీన్ రెడ్డి హెూంగార్డ్‌ను సుదీర్ఘంగా విచారించారు. దాదాపు రోజంతా విచారణ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ చేరుకున్న ఏసీబీ అధికారులు రాత్రి 8 గంటల వరకు విచారణ సాగించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలోని రాక్వెల్ స్కై లాంజ్ పబ్ నిర్వాహకుడు నీలా రాజేశ్వర లక్ష్మణరావు ఫిర్యాదు మేరకు అవినీతి నిరోధక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. పబ్బు సజావుగా సాగాలంటే తనకు రూ. నాలుగు లక్షల 50 వేలు చెల్లించాలని సీఐ డిమాండ్ చేయగా మూడు లక్షలకు బేరం కుదిరినట్టు ఆరోపణలు వచ్చాయి. డబ్బులు చెల్లించకపోవడంతో పబ్ నిర్వాహకుడిని వేధించినట్టు తెలిసింది. దాంతో సదరు పబ్ నిర్వాహకుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏసీబీ డీఎస్పీ శ్రీకాంత్ ఆధ్వర్యంలోని అధికారుల బందం బంజరాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని పబ్ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఏసీబీ అధికారుల విచారణలో సీఐ, ఎస్ఐ హెూంగార్డులు కేసులో నింది తులుగా ఉన్నట్లు నిర్ధారించి సీఐ నరేందర్, ఎస్సై నవీన్ రెడ్డి, హెూంగార్డ్ హరి లపై కేసు నమోదు చేశారు. కాగా శనివారం వీరిని నాంపల్లి కోర్టుకు తరలించగా ఏసీబీ కోర్టు వీరికి నోటీసులు ఇచ్చి సోమవారం తిరిగి హాజరుకావాలని ఆదేశించింది.

అలంపూర్ బయలుదేరిన ఓయూ విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ వర్గీకరణకు శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ చేస్తున్న పాదయాత్ర అలంపూర్ నుంచి ప్రారంభవుతున్న సందర్భంగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి విద్యార్థులు ప్రత్యేక బస్సు ద్వారా బయలుదేరి వెళ్లారు. ఈ బస్సును ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్సీలలో ఉన్న మాదిగ, ఉప కులాల ప్రజలకు విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో సంపూర్ణ న్యాయం జరగాలనే సంకల్పంతో మంద కృష్ణ మాదిగ పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ మీద మాటలు చెప్పుందే కానీ పార్లమెంటులో బిల్లు పెట్టడం లేదన్నారు. 9 ఏండ్లుగా తెలంగాణలో భర్తీ జరిగిన ఉద్యోగ నియామకాల్లో మాదిగ విద్యార్థులకు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కనుక ఎస్సీ వర్గీకరణను తక్షణమే చేపట్టి మాదిగలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ పాదయాత్రకు అన్ని పార్టీలు సంఘాలు సంఘీభావం తెలిపాలని, ప్రతీ గ్రామంలో పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ సీనియర్ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఇనుముల నర్సయ్య మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారపు శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, ఓయూ సీనియర్ రీసెర్చ్ స్కాలర్స్ డా.ఎర్రం నాగేంద్రం మాదిగ,డా.మాండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ బాలుడు అనుమానాస్పద మృతి





నవతెలంగాణ-బంజారా హిల్స్

దివ్యాంగ బాలుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బాలస్వామి, చంద్ర కళా, దంపతులకు ఇద్దరు సంతానం. 15 ఏండ్ల బాలిక 13 సంవత్సరాల బాలుడు గుణ ఉన్నారు. గడిచిన ఆరు సంవత్సరాల నుంచి శ్రీనగర్ కాలనీ నిఖిల్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న మాఫరస్ ఇష్టిల్లా, అపార్ట్మెంట్లో బాలస్వామి వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు గుణ దివ్యాంగ బాలుడు. కేవలం రెండో తరగతి మాత్రమే చదివి ఇంటి వద్ద తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి 9:40 గంటల సమయంలో ఐదో అంతస్థు నుంచి తల్లిని పిలవడానికి వీల్ చైర్ నుంచి కిందికి వంగి ప్రయత్నిస్తున్న సమయంలో అతడు పూర్తి బలం సరిపోక కిందపడ్డాడు. ఎదురుగా ఉన్న నిఖిల్ ఆస్పత్రిలోకి తీసుకువెళ్లేసరికి మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించడంతో పోలీసులకు సమాచారం అందించారన్నారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం, అపార్ట్మెంట్ వాసులను విచారించగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిపారు.దీనితో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

'బ్రిలియన్స్' ఆభరణాల ప్రదర్శనను ఆవిష్కరించిన జోయాలుక్కాస్



నవతెలంగాణ - బంజారాహిల్స్

అసమానమైన హస్తకళ, సంపన్నమైన ఆభరణాలకు పర్యాయపదంగా ఉన్న జోయాలుక్కాస్ హైదరాబాద్‌లోని పంజాగుట్టలో తన ప్రత్యేకమైన 'బ్రిలియన్స్' జ్యువెలరీ షోతో ఆకర్షణీయమైన వజ్రాలు, అద్భుతమైన ఆభరణాల ప్రపంచానికి తలుపులు తెరిచింది. ఈ ప్రదర్శన గురించి జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ జోయాలుక్కాస్ మాట్లాడుతూ నగల ప్రియులు ముఖ్యంగా వజ్రాభరణాల పట్ల ఆకర్షితులవుతారనీ తెలిపారు. ఈ డిజైన్‌లు ఐకానిక్‌గా ఉంటాయనీ ఈ ఆభరణాలు జాగ్రత్తగా ఎంపిక చేసిన పాలిష్ చేసిన వజ్రాలు,అన్ కట్ వజ్రాలు,స్టోన్స్ విలువైన కలయికలతో రూపొందించబడ్డాయనీ ఈ ప్రదర్శనను చూసి ఆనందించడానికి, ఇప్పటివరకు సష్టించిన అత్యంత అద్భుత ఆభరణాలను కొనుగోలు చేయడానికి నేను ఆభరణాల ప్రియులందరినీ హృదయపూర్వక ఆహ్వానిస్తున్నానని తెలిపారు. అక్టోబర్ 22 వరకు సందర్శకులను ఆకట్టుకునేలా బ్రిలియన్స్ జ్యువెలరీ షో కొన సాగుతుందనీ తెలుగు రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
ఆదివారం | అక్టోబర్ 08,2023 | www.navatelangana.com

మంత్రి కమలాకర్‌ను కలిసిన నందికంటి శ్రీధర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎంబీసీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన నందికంటి శ్రీధర్ శనివారం బీసీ రాష్ట్ర సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డోలి రమేష్, ఉదయ్ గౌడ్, వి. శ్రీనివాస్ గౌడ్, వంశీ ముది రాజ్, ఎ.పవన్ కుమార్, రెబ్బ వాసు, మహమ్మద్ అలీ, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.20లక్షల నగదు సీజ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సరైన పత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న రూ.20లక్షల నగదును ఐఎస్ సదన్ పోలీసులు సీజ్ చేశారు. శనివారం ఇన్‌స్పెక్టర్ ఎం.మహేష్ తెలిపిన వివరాల మేరకు ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డీఎంఆర్ఎల్ ఎక్స్ రోడ్స్‌లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో సిఫ్ట్ డిజైర్ కారులో ఆపారు. అందులో విట్టల్, నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ అనే నలుగురున్నారు. వాహనం చెక్ చేయడంతో భారీ ఎత్తున నగదను గుర్తించిన పోలీసులు వివరాలను అడిగారు. తాము 'తాము 101 ఎకరాస్ రియల్ ఎస్టేట్' సంస్థలో పనిచేస్తున్నామని తెలిపారు. అయితే రూ.20లక్ష నగదుకు సంబంధించిన సరైన పత్రాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసిన పోలీసులు వారిని అరెస్టు చేశారు.

అల్పాహారమే మధ్యాహ్న భోజనం....!

అల్వాల్ బాలికల పాఠశాలలో ఘటన
వివాదాస్పదంగా మధ్యాహ్న భోజనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' పథకాన్నే కొందరు ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకంగా మార్చేస్తున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తే విద్యలో ఏకాగ్రత పెరుగుతుందని భావించిన సర్కార్ రెండు రోజుల క్రితమే 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రోజుకో వెరైటీ చొప్పున అల్పాహారం అందించాల్సి ఉంటుంది. ఈ పథకం, మధ్యాహ్న భోజన పథకానికి ఎలాంటి సంబంధం లేదు. ఈ రెండు పథకాలనూ వేర్వేరుగా అమలు చేయాలి. కానీ అల్వాల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో అలా జరగలేదు. ఉదయం మిగిలిన అల్పాహారాన్నే మధ్యాహ్న భోజనంగా వడ్డించడం వివాదానికి దారి తీసింది. అల్వాల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో దాదాపు 500 విద్యార్థినులు ఉంటారు. వీరికి ముఖ్యమంత్రి అల్పాహారం పథకం కింద శనివారం ఉదయం సాంబారుతో కూడిన పొంగల్ లేదా వెటిజేబుల్ పొలావ్, రైటా, ఆలూ కుర్మా పెట్టాల్సి ఉంటుంది. కానీ మధ్యాహ్న భోజన సమయంలో ఉదయం మిగిలిపోయిన అల్పాహారం పొంగల్‌నే వడ్డించారు. దీంతో ఉదయం వండిన పొంగలే నచ్చక పడేశారనీ, ఉదయం తినగా.. మిగిలిన పొంగల్‌నే మధ్యాహ్న భోజనంగా వడ్డిస్తే ఎలా తింటారని విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

సహకరించిన ప్రధానోపాధ్యాయురాలు

ఉదయం తినగా మిగిలిన అల్పాహారాన్ని మధ్యాహ్న భోజనంగా వడ్డించడాన్ని ఆపాల్సిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చోద్యం చూస్తే ఉండిపోయారు. ఎప్పుడో ఉదయం వండిన అల్పాహారం ఎలా తింటారు..? ఎలా వడ్డిస్తారు..? అని ప్రశ్నించాల్సిన స్కూల్ హెచ్ఎం మధ్యాహ్న భోజనంలో ఉదయం మిగిలిన పొంగల్‌ను వడ్డిస్తుంటే సహకరించడమేంటని విద్యార్థినుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఉదయం వంటనే కొన్ని మధ్యాహ్నం వరకు మంచిగా ఉండదని, అలాంటిది తమ పిల్లలకు ఉదయం ఎప్పుడో వండిన అల్పాహారాన్ని మధ్యాహ్న భోజనం కింద ఎలా పెడతారని తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

ఉదయం 5 గంటలకే అల్పాహారం తయారు

ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రభుత్వం 'మన్న' ట్రస్ట్‌కు అప్పగించింది. మొదటి రోజులో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నియోజకవర్గానికో స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం అల్వాలల్‌లోని బాలికల పాఠశాలలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ అల్పాహారం ఆయా స్కూల్స్‌కి సమయానికి చేరాలంటే ఉదయం 5 గంటలకే తయారు చేయాల్సి ఉంటుంది. మన్న ట్రస్ట్ సెంట్రల్ ఆఫీసు ఉప్పల్‌లో ఉంది. ఇక్కడ వండిన అల్పాహారాన్ని ఉదయం 7:30 నిమిషాల వరకు సంబంధిత పాఠశాలకు చేరవేయాల్సి ఉంటుంది. ఇక మధ్యాహ్నం 12 :30 నిమిషాలకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తారు. అంటే అల్పాహారం తయారు చేయడానికి మధ్యాహ్న భోజనానికి మధ్య దాదాపు 8 గంటల తేడా ఉంది. ఎప్పుడో ఉదయం వండిన అల్పాహారాన్ని విద్యార్థినులకు మధ్యాహ్నం భోజనంతో కలిపి ఎలా వడ్డిస్తారని విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అల్పాహారం రుచిగానే ఉంది

సంధ్య, ప్రధానోపాధ్యాయురాలు, అల్వాల్ బాలికల పాఠశాల

ఉదయం తీసుకొచ్చిన అల్పాహారం రుచిగానే ఉంది. మేం కూడా తిన్నాం. విద్యార్థినుల ఇష్టంతో వారికి మధ్యాహ్నం వడ్డించాం. కొందరు అల్పాహారం తింటే.. మరికొందరు పొంగల్ తిన్నారు. విద్యార్థినులెవరూ భోజనం, అల్పాహారం పడేయలేదు.

మధ్యాహ్నం భోజనమే పెట్టలేదు

వేణుగోపాల్, విద్యార్థిని తండ్రి

అల్వాల్ బాలికల స్కూల్‌లో మధ్యాహ్నం భోజనమే పెట్టలేదు. ఉదయం మా పాపకు పొంగల్ నచ్చకపోవడంతో తినలేదు. మధ్యాహ్నం కూడా పొంగలే వడ్డించడంతో తినకుండా ఇంటికి వచ్చి కండ్లు తిరిగినట్టు చెప్పింది. విషయం కనుక్కోగా మధ్యాహ్నం కూడా పొంగలే పెట్టినట్టు తెలిసింది. అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతుండటంతో స్కూల్ మధ్యాహ్నం వరకే ఉంది. అదే సాయంత్రం వరకు ఉంటే మా పాప పరిస్థితి ఏంటి. ఇది సరికాదు. వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.

స్కూల్ హెడ్‌మాస్టర్‌పై చర్యలు తీసుకోవాలి.

ఉదయం అల్పాహారం మధ్యాహ్నం పెట్టడం సరికాదు

రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి

ప్రభుత్వ పాఠశాలల్లో పేద, బడుగు బలహీన విద్యార్థులకు ఉదయం అల్పాహారాన్నే మధ్యాహ్నం భోజనంగా పెట్టడం సరికాదు. ఉదయం వండిన పొంగల్ మధ్యాహ్నం వరకు ఎలా బాగుటుంది. అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకాలు రెండూ వేర్వేరు అనే విషయం స్కూల్ హెడ్‌మాస్టర్‌కు తెలియదా..? వెంటనే విద్యాశాఖ అధికారులు కల్పించుకుని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలి.

సమాజంలో నిజమైన ప్రజా సేవకులు రక్షక భటులు



యువ నాయకులు తలారి దినకర్

నవతెలంగాణ-ముషీరాబాద్

సమాజంలో నిజమైన ప్రజా సవకులు ఎవరంటే ముమ్మాటికి అది పోలీసులే అని యువ నాయకులు తలారి దినకరన్ అన్నారు. వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ పండగలను శాంతియుతంగా నిర్వహించినందున ముషీరాబాద్ పోలీసులను యువ నాయకుడు తలారి దినకరన్ ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాత్రనకా పగలనకా ఎండనక వాననక నిత్యం ప్రజల రక్షణ కొరకు లా అండ్ ఆర్డర్ అదుపు తప్పకుండా ఉండడానికి అనునిత్యం కషి చేస్తుంటారు పోలీసులు అన్నారు. అటువంటి పోలీసుల వ్యవస్థ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనన్నారు. ఇటీవల సర్వ మత సమ్మేళనానికి నిలువెత్తు నిదర్శనంగా ఒకటే రోజు వినాయక నిమజ్జనం మిలాద్-ఉన్-నబి పండగలు రాగా ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో పండగలను ప్రశాం తంగా నిర్వహించా రన్నారు. అందుకు పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలీసులు ఎదుర్కొంటున్న సమ స్యల పైన ఎప్పట ికప్పుడు వాటి పరిష్కా రానికి ముందుండి పోరాటం చేస్తానని.. పోలీసు అన్నలు మీ సేవలు మరువ లేనివి తెలిపారు.

మహరాజ శ్రీ కర్నూలు ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
I.A.No.63/2023
in
O.S.No.137 / 2014

మిట్నాల శ్యామలాదేవి వాగైరా
.....వాదులు/అర్జీదారులు
(ఎదురి)
కాలపాటపు వెంకట సుబ్రమణ్య శర్మ వగైరా
....ప్రతివాదులు/రెస్పాండెంట్లు

"2"వ రెస్పాండెంటుకు ఆర్డర్ 26 రూలు 18 **C.P.C** ప్రకారం నోటీసులు

2.కాలపాటపు రాజేశ్వర రావు,తండ్రి లేట్ విజయ రామారావు,ప్లాటు నం.23 వెస్ట్ మారుతీ నగర్ కాలనీ.నిమిషాంబ దేవాలయం దగ్గర,బోడుప్పల్,ఉప్పల్,హైదరాబాద్. తెలంగాణ.

పై నంబరు దావాలో 31-01-2022వ తేదీన కాబడిన ప్రిలిమినరీ డిక్రీని ఫైనల్ డిక్రీ కోరి అర్జీదారులు అర్జీదాఖలు చేసినారు. ఇందులో"2"వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 09-11 -2023వ తేదీ పగలు 10;30గంIIలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
H.K. జలంధర్ రావు
వాదులు/అర్జీదారులు పరం
అడ్వకేటు,కర్నూలు

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.160/2019

Between :
M/s. Merridian Promoters Pvt. Ltd.,
A registered company under Indian Companies Act., 1956, Rep. by its Managing Director Sri P.S. Mangapathiraju ...Plaintiff
And
M/s. Sri Harini & Co., a registered Partnership firm, Rep. by its Managing Partner Sri K.E.V. Naga Kumar & another...Defendants

SUMMONS

To,
1st Defendant:
M/s. Sri Harini & Co., a registered Partnership firm, Rep. by its Managing Partner K.E.V. Naga Kumar, Regd. Office at Flat No.31, 3rd Floor, Block No.11, Rama Raju Nagar, Suchitra, Bowenpally, Secunderabad-500 055.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of money and other reliefs costs etc., and the matter stands posted to **18-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **18-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
ALAJANGI RAMMOHAN, Advocate
Main Road, Gopalapatnam,
Visakhapatnam, **Cell: 9440119620**

పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే కష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై పథకం ఫేజు - 2లో గున్‌గల్ నుంచి సాహెబ్ నగర్ వరకు ఉన్న 2200 ఎంఎం డయా ఎంఎస్ గ్రావిటీ మెయిన్ పైపు లైనుకు రాగన్నగూడ వద్ద భారీ లీకేజీ ఏర్పడింది. లీకేజీ మరమ్మతు పనులు చేపడుతున్నారు. దాంతో 11వ తేదీ బుధవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా 12వ గురువారం ఉదయం 6 గంటల వరకు ఈ పనులు జరగనున్నాయని జలమండలి అధికారులు తెలిపారు. ఈ క్రమంలో 24 గంటలపాటు పలు డివిజన్ల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదన్నారు.

దుండిగల్ యూత్ నాయకులు నాగరాజు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణని కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు, శ్రీశైలం యాదవ్, యూత్ నాయకులు మోర హరీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

'గెలుపోటములు ఓర్వలేకే పహిల్వాన్ల మధ్య గొడవ'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన 'మోడీ కేసరి కుస్తీ పోటీలు' రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. ఈ కుస్తీ పోటీల్లో భాగంగా ఇరువురు పహిల్వాన్లు గెలుపు, ఓటములు ఓర్వలేకే వారి మధ్య గొడవకు దారి తీసిందని మిగతా పోటీదారులు చెప్పారు.పాతబస్తీకి చెందిన సలీం పహిల్వాన్, జాఫర్ పహిల్వాన్ల మధ్య కొనసాగిన ఆధిపత్య పోరులో భాగంగా ఇరువురు రెచ్చిపోయారు.వీళ్ళిద్దరూ సొంత మామ, అల్లుళ్లు కావడం గమనార్హం. పహిల్వాన్లు ఒకరినొకరు రెచ్చిపోయి అక్కడి కుర్చీలతో కొట్టుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. అనంతరం నిర్వాహకులు ఇరువురి మధ్య గొడవను అడ్డుకుని సద్దుమణించారు.

బహుముఖీన ప్రతిభాశాలి అడవి బాపిరాజు



నవతెలంగాణ-కల్చరల్

కవిగా కథకుడుగా, నవలా కర్త గా పత్రికా సంపాదకునిగా అడవి బాపిరాజు బహుముఖీన ప్రతిభాశాలి అని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా అడవి బాపిరాజు సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా దామోదర్ పాల్గొని బాపి రాజు గొప్ప చిత్రకారుడు కూడా అని ఆయన రచనలకు బొమ్మలు తానే వేసుకునే వారని గుర్తుచేశారు. స్వాతంత్ర పోరాట సమయంలో మీజాన్ పత్రికా సంపాదకునిగా ప్రజలను జాగతం చేసే వ్యాసాలు రాశారని వివ రించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు,కళా పోషకులు వెంకట రెడ్డి, తోట శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహరాజ శ్రీ కర్నూలు ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
I.A.No.64/2023
in
O.S.No.137 / 2014

మిట్నాల శ్యామలాదేవి వాగైరా
.....వాదులు/అర్జీదారులు
(ఎదురి)
కాలపాటపు వెంకట సుబ్రమణ్య శర్మ వగైరా
....ప్రతివాదులు/రెస్పాండెంట్లు

"2"వ రెస్పాండెంటుకు ఆర్డర్ 26 రూలు 13 **C.P.C** ప్రకారం నోటీసులు

2.కాలపాటపు రాజేశ్వర రావు,తండ్రి లేట్ విజయ రామారావు,ప్లాటు నం.23 వెస్ట్ మారుతీ నగర్ కాలనీ.నిమిషాంబ దేవాలయం దగ్గర,బోడుప్పల్,ఉప్పల్,హైదరాబాద్. తెలంగాణ.

పై నంబరు దావాలో వాదులు/అర్జీదారులు ప్రిలిమినరీ డిక్రీని ఫైనల్ డిక్రీగా చేయమని కోరుతూ అర్జీదాఖలు చేస్తూ ఇందులో డిక్రీ షెడ్యూలు దాఖలా ఆస్తికి కమీషనర్ వేసి భాగ పరిష్కారం చేయమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు చేసినారు. ఇందులో"2"వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 09-11 -2023వ తేదీ పగలు 10;30గంIIలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
H.K. జలంధర్ రావు
వాదులు/అర్జీదారులు పరం
అడ్వకేటు,కర్నూలు

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE CUM IIIMM AT: L. B. NAGAR
OS No. 292 of 2022

Between:
1.K. VINOD KUMAR S/o Late Lingam Aged about 39 years, Occ pvt employee, R/o Block No.3 flat No. 3106 Janapriya Mahanagar colony,Meerpet Saroor Nagar, Ranga Reddy District.
AND
1. K. Vijay Kumar S/o Late Lingam Aged about 48 years, Occ: Business,R/o Block No.3 flat No. 3204 Janapriya Mahanagar colony, Meerpet Saroor Nagar, Ranga Reddy District.
2. Kale Uma Maheshwari W/o k. Anand kumar Aged about 42 years, Occ pvt employee, R/o H.No. 8-4-369/402 Banjara Nagar Borabanda Hyderabad,
3. Thasildhar Balapur Mandal, Ranga Reddy District.
4.All concers ......Defendants

NOTICE

Whereas the above named plaintiff have filed above said suit for partition of the suit against the above named defendants to pass the decree in favor of the plaintiff, the Hon'ble court issued the notices previously to the defendants but the defendantsNo.1and 2 are appeared, and defendant No.3and 4 not appear hence the defendants No. 3and 4 may be appear before this Hon'ble III addl Junior civil judge on 20-10-2023 at 10.30 AM, either in person or through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the Court//
K. Swapna
Advocate
Phone No.6281375209,
Plot no. 10, New Gayathrinagar,
Jillella guda Ranga Reddy, 500079

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE JAGTIAL
L.A. No. of 2023
In
O.S. NO.145 of 2019

Between:-
Musku Raja Reddy
... Petitioner/Plaintiff.
And
Banothu Somani, S/o.Mydas, Age: 50 years, Occ: Proprietor. Trinetra Detectives and Security Services, R/o.H.No.23-754/1/c. Tulasinagar, Golnaka, Amberpet, Hyderabad-500013.
....Respondent/Defendant.

NOTICE

Whereas the above named petitioner has filed suit for recovery of money against sole defendant and the same is posted to **16.10.2023.**

That you the Respondent/defendant is avoiding to take notice, as such the Hon'ble Court was ordered to issue publication of notice addressed to you.

Therefore, you are hereby called upon through this notice to attend before this Court on the date above mentioned **on 16.10.2023 at 10.00 a.m.** either in person or through a pleader failing which the matter will be decided ex parte.

//By order of the Court//
Sd/-
P.LAXMINARAYANA
ADVOCATE,
JAGTIAL.

IN THE COURT OF THE HON'BLE, II JUNIOR CIVIL JUDEGE, AT: CCC HYDERABAD.
O.S.NO. 5489 OF 2022

BETWEEN:
SRI.KOKKONDA SIVA NAGARAJA RAO S/o. Narsimha Rao, Aged about: 40 years, Occ: Govt. Employee,R/o. H.No. 12-1-275, Lala pet,Secunderabad, Hyderabad– 500017
. ... PLAINTIFF
A N D
MISS. MADAS AISHWARYA D/o. Madas Kondal Reddy, Aged about: 26years, Occ: Business,R/o. H.No. 18-8-396, Narahari Nagar,Uppuguda, Hyderabad-500053.
... DEFENDANT

NOTICE

Please take notice that the Plaintiffs herein have filed the above petition seeking declaration &consequential injunction which is posted to 19/10/2023 by the Hon'ble Court to receive the objections of persons opposing.

If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief they may put forth their objections before the Hon'ble court on 19/10/2023 at 10:30 a.m. either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence this Notice.

(BY THE ORDER OF THE COURT)
SHEKHAR
ADVOCATE
#PLOT NO.13, Dhawodkhan guda,
Badangpet, Hyderabad.
9032070498.

PUBLIC NOTICE

The general public hereby informed that of **DAYALA PETHAMBER S/O.LATE.D.ASHANNA** aged about 50 years, Occ: Business R/o. Flat.No.3/8, Pedda Amberpet Village, Abdullapurmet, Ranga Reddy Dist., has approached the Shriram Finance Ltd., Ameerpet Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **DAYALA PETHAMBER 8/0.LATE.D.ASHANNA** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY-A

First Legal Opinion in respect of all that the Piece and Parcel of the Open Plot No.91, admeasuring 200.00 Sq.Yds., in Sy.No. 209, "LAKSHMIPRIYA NAGAR" situated at Abdullapur Village and Grampanchayat, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy Dist., and bounded by:-
NORTH: Plot No.90, SOUTH: Plot No. 92 ,EAST: Plot No.110, WEST: 30' Wide Road .

R. VENKATESHWAR RAO
B.A., L.L.B.,
Advocate, & Panel Advocate of SHRIRAM Finance Ltd.
5-3-29, Near Ramlayam Temple,
Kukatpally, Hyderabad – 72.
Cell.:9391093566, 8519985749 Email
Id: Venkateshwarraoadv@gmail.com

గౌరవనీయ III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు
O.S. NO. 603 OF 2023

Between:
శ్రీ చంద్రిక ప్రశాంత్ & ఇతరులు
...వాదులు
మరియు
శ్రీ గట్టోజు దీపక్ & ఇతరులు.
... ప్రతివాదులు

నోటీసు

To,
1. శ్రీమతి గట్టోజు స్వాతి D/o Late భానుమోహన్, వయస్సు 33 సంIIలు
2. శ్రీమతి గట్టోజు స్వరుపారాణి W/o Late జి. జగన్‌మోహన్, వయస్సు 56 సంIIలు
3. శ్రీ గట్టోజు నవీన్‌కుమార్ S/o Late జి. జగన్‌మోహన్, వయస్సు 38 సంIIలు

పై అదనపు R/o H. No. 1-145/1/503, విజయరాఘవ చాంబర్స్ చందానగర్, హైదరాబాద్ తెలంగాణ - **500050**

పైకేసు మీ హాజరు కొరకై తేది **30/10/2023** న ఉదయం **10.30** లకు కోర్టునందు వాయిదా కలదు. మీరు హాజరుకానియెడల మీకు వ్యతిరేకముగా తీర్పు చేయబడును.

// కోర్టు ఆదేశానుసారం //
P. జైపాల్ రెడ్డి
అడ్వకేట్
సంగారెడ్డి
సెల్ : 9440003620.

IN THE COURT OF THE HON 'BLE MACT CUM XXVI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDETRABAD
M.V.O.P. NO, 1669 OF 2018

BETWEEN:
K. Nagaraju
..Petitioner
AND
Janaki Ram B. V. and Others
.....Respondents

To,
1. Janaki Ram B.V. S/ o. Venkat Rao, Aged about: Major, Occ: Business, (Owner of the vehicle bearing No. Ap H2079 R/ o. H. No. A-13, West & Apartment Mallapur, Medchal, Malkajgiri, District, T.S. (Respondent No.1)
2. CH.Ramu, S/o. CH.Sitha Ramulu, Aged : Major, Occ: Driver, Rio. H.No. 4-47/A, Mazeedpur, Peerlagudem, Hyathanagar, R.R. District. (Respondent No.3)

Take notice that the above O.P petitioner had filed for compensation against respondents, the Hon'ble court was ordered service the notice to respondent No.1 & 3 by way of paper publication and above O.P. stand posted to 16-10-2023 at 10.30 am for your appearance on the said date, the court will be heard and decided against you in your absence.

(By order of the Court)
Sd/-
S. JAGADISH KUMAR
M.com, L.L.B
Advocate
#1-8-724/34/2, Nallakunta,
Hyderabad-44,
Cell No. 9885694540

IN THE COURT OF HON BLE SENIOR CIVIL JUDGE :MEDCHAL RANGA REDDY DISTRICT- AT: MEDCHAL
O.S NO 45 OF 2015.

Between:
Chililcuri.Rajaiah,(Died per LRs)and others ....PETITIONER PLAINTIFFS
Vs.
B. Sai Kumar Goud and others.
.....RESPONDENTS/ DEFENDANTS

NOTICE

To.
7- Sri C.Narsimhachari S/o C Pandu Ranga Chari Aged about 43 years, Occ:Busines ,R/o H.No. 8-1-136,Old Bownpally Near Hanumanpet Secndurabad
8.Sri.Pyla Venkata Ramana, S/o late PylaKarri Patrudu,Aged About 53 years,Occ:Private Service, R/o.H.No.10-26-161,Fathe Nagar,Hyderabad-500018.
.. DEFENDANT No .7&8

Sir,
Please take notice that the plaintiff has filed Suit No.45 of 2015 in the above suit For Pertition and Separate Possession against by respondents in respect of suit house plot bearing No.82, adm.200 sq yards Sy.No.74 and 76, situated at pet Basheerabad Village, Qutubullapur Tahsil Mandal, Medchal - Malkajigiri District and the same is posted i to 16-10-2023 for your appearance on the file of above mentioned Court. 16-10-2023 Therefore make it convenient to be present eitheryourself in prson or through authorized agent before the above mentioned Court at 10.30 A.M.e on 16-10-2023. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
(N.DURGA REDDY)
Advocate
COUNSEL FOR PLAINTIFFS.
Office: 12-13483/1/3,ST No,I, TARNAKA,SECUNDERABAD,
Cell No.9246279129

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి సూర్యాపేట కోర్టు నందు
H.M.OP.No.50/2023

బిట్వీన్:
Didigam @ Padmavaru Santhoshi Rupa ....పిటిషనర్
మరియు
Padmavaru Sai Kiran
....రెస్పాన్‌డెంట్

టు,
పద్మవారు సాయి కిరణ్ తండ్రి: సుధాకర్, వయస్సు:30 సంIIలు, వృత్తి: సర్వీస్ ఇంజనీర్, నివాసం: ఇం.నెం.2-9-30/ఎ/2, న్యూ భారత్‌నగర్ కాలనీ, ఉప్పల్, జిల్లా మేడ్చల్.

నోటీసు

పైన తెలిపిన పిటిషనర్ పై కోర్టులో విడాకుల కొరకు కేసు వేసినారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిన అవి వాపసు వచ్చుచున్నవి. పైన తెలిపిన కేసు వాయిదా ది.01.11.2023న కలదు. కావున మీరు పైన తెలిపిన కోర్టు నందు ది. 01.11.2023 న ఉదయం గంII 10.30 నిIIలకు మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరు కాగలరు.లేని యెడల కేసు మీ పరోక్షములో తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)
ఇట్లు
SHAIK THAJ M.A.,LL.B.
Advocate & Notary
Suryapet. Cell:9849319113.
స్థలం: సూర్యాపేట
తేది:07.10.2023.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 101 of 2023

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch.
...Disputant
And
Vishal Pirangi & Others
...Opponents

TO,
1. Pirangi Vishal, S/o. Satyanarayana, Age : 28yrs., Occ: Night – Patroller Operations, O/o. Walsons Services Pvt. Ltd., Hyderabad, R/o. H.No: 1-7-1022/8/2, Hari Nagar, Near Abba Saimansion, Ramnagar, Hyderabad- 505001, Cell No. 7780136123.
3. Raasuri Krishna Kanth, S/o. Ramchander, Age: 32yrs, Occ:Police Consistable -2844, Hyderabad, R/o. H.No: 1-9-18/4/B/1/2, Ramnagar, Musheerabad, Hyderabad-500020, Cell No. 9885304944.
4. Necknaapur Kiran Kumar, S/o. Krishna Chary, Age: 28yrs., Occ: Associate-Claims, Hyderabad, O/o. Legato Health Technologies, Vill: Kokapet, Mdl: Gandipet, Dist: Rangareddy, R/o. H.No: 1-7-131/6/A/1/1, Zamistanpur, Musheerabad, Hyderabad-500020, Cell No: 8801961293.
5. Narsini Krishna Kanth, S/o. Bhageshwar, Age: 27yrs, Occ: Associate-Claims, Hyderabad, O/o. Legato Health Technologies, Vill: Kokapet, Mdl: Gandipet, Dist : Rangareddy, R/o. H.No: 1-7-572/6/2/A/B, Gemeni Colony, Zamistanpur, Musheerabad, Hyderabad-500020, Cell No: 8801591888.
...Opponent No. 1, 3, 4, 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD.
O.S No. 2721 OF 2021

BETWEEN:
M/s. K.M. Electronics
...Plaintiff
AND
Mr. Mir Munawer Ali and another
...Defendants

To,
Mr. Mohd. Ibrahim, S/o. Mohd. Ismail,Aged about 45 years, Occ: Business,R/o. 19-4-81369, Al Jabail Colony,Falaknuma, Hyderabad-500 053. ...D2

Please take notice that the above named Plaintiff filed suit against you for recovery of money. The said suit is posted to 18.10.2023 for your ap-pearance. You are hereby summoned to appear either in person or through an advocate with your defence if any at 10.30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT
Sd/-
K.V.V. PRASAD,
Advocate,
Flat No.103, 1st Floor, Sri Sai Krupa Apts.,
Opp: SBI Alkapuri Br.
SRK Puram, Saroornagar (M),
Hyderabad-102. Cell: 9949954829

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S. No. 352 Of 2020

BETWEEN:
Sri Jakkidi Yadi Reddy
...PLAINTIFF
AND
Sri Baddem Mohan Reddy
...DEFENDANT

To
Sri.Baddem Mohan Reddy son B.Laxma Reddy,Aged about 44 years, Occ: Business,R/o. H.No.1-8-199, Soap Factory Area Bagh Lingampally, Hyderabad.

NOTICE

Please take notice in above said suit, that the Plaintiff has filed the above suit for Permanent Injunction by restraining you or your henchmen or any other person or persons acting on your behalf from interfering with the Plaintiff's peaceful possession and enjoyment over the Suit Schedule Property i.e., Open Land admeasuring 4840 Square yards or equivalent to 4046.72. Square Meters in Survey no. 644, Situated at TURKAYAMJAL Revenue Village and Gram Panchayath, Hayathnagar Mandal, Rangareddy district, Bounded by:- North :Open Land of Narsimha Reddy, South: Road and Neighbours Plots, East: Road and Neighbours Plots and West: Neighbours Plots and it is posted on 13-10-2023 for your appearance and written statement and this Hon'ble Court is directed you to appear personally or through your Advocate on 13-10-2023 before the Hon'ble Court, if you failed to appear on that day the ex parte orders will be passed against you.

// BY ORDER OF THE COURT //
Counsel for Plaintiff
M/s. B.Narender Goud
L.Maheshwar
Advocates
D.No.9-33/48, Lingala Complex,
3 rd Floor, Dilsukhnagar,
Hyderabad
Cell No. 8074022916.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అందుకు అధికారులు దృష్టి సారించాలని కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బురుజు గల్లీలో సిమెంట్ రోడ్డు పనులను కార్పొరేటర్ జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బురుజు గల్లీలో సిమెంటు రోడ్డు పనుల పనులను తొందరగా పూర్తి చేయాలని అదేవిధంగా నాణ్యతతో మంచిగా రోడ్లను వేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని,డివిజన్ లోని పెండింగ్ లో ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, కంచే మహేష్, మిరియాల శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

'జి.కిషన్ రెడ్డిని రాజకీయ సమాధి చేస్తాం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో చేస్తామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాదిగలకు చెప్పడం అవివేకమని, ఆయన వైఖరిని మార్చుకోకపోతే తెలంగాణలో మాలలు ఆయన రాజకీయ సమాధి కడతారని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మళ్లీ తెలంగాణలో తీసుకొచ్చే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. దేశంలోని మెజార్టీ రాష్ట్రాలు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, రాజకీయ పార్టీలు అన్నింటికీ మించి భారత న్యాయస్థానం వ్యతిరేకించిన ఎస్సీ వర్గీకరణను జి.కిషన్ రెడ్డి తీసుకొస్తామనడం అవివేకమన్నారు. బీజేపీ కపట నాటకాలు మాదిగలు నమ్మవద్దని, రిజర్వేషన్లు పెంచుకోవడానికి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుండడానికి మాలలతో కలిసి ఐక్య ఉద్యమాలకు కలిసి రావాలని ఆయన సూచించారు.

లెక్క తప్పొద్దు....

- నగరంలో 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల వ్యయం మానిటరింగ్
- అకౌంటింగ్ అధికారుల నియామకం



నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలు పక్కాగా నిర్వహిం చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ నేతృత్వంలో ఎన్నికల ప్రక్రియపై ప్రత్యేక నిఘా వేశారు. ఇప్పటికే పోలీస్ శాఖతోపాటు అన్ని ప్రభుత్వ శాఖలను అప్రమత్తం చేశారు. తాజాగా నియోజకవర్గాల వారీగా ఎన్నికల వ్యయాన్ని మానిట రింగ్ చేయడానికి అకౌంటింగ్ అధికారులను నియమించారు. జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అకౌంటింగ్ వ్యయాన్ని మానిటరింగ్ చేయనున్నారు. ఇందు కోసం టీమ్‌లను ఏర్పాటు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గానికి చార్మినార్ జోన్ ఆడిట్ సెక్షన్ సూపరింటెండెంట్ మిర్జా రాజా అలీ, జూనియర్ అసిస్టెంట్ అజయ్ కుమార్, జీపీఎఫ్ సెక్షన్ హెడ్ ఆఫీస్‌కి చెందిన అజయ్ కుమార్‌లను నియమించారు. ఇక మలక్ పేట్ నియోజ కవర్గానికి కూకట్ పల్లి జోన్ ఆడిట్ సెక్షన్ సూపరింటెండెంట్ రామ్మోహన్, ఖైరతాబాద్ జోన్ జూనియర్ ఆడిటర్ అనిల్ కుమార్‌లను నియమించారు. అంబర్ పేట్ నియోజకవర్గానికి కూకట్ పల్లి జోన్ ఆడిట్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ ఆడిటర్ కె.నరేందర్ లను నియమించారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి కూకట్ పల్లి జోన్ ఎఫ్.ఏ సెక్షన్ సూపరి ంటెండెంట్ రాజు, ఖైరతాబాద్ జోన్ ఆడిట్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ బాబులను నియమించారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గానికి ఖైరతాబాద్ జోన్ ఎఫ్.ఏ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్, ఎఫ్.ఏ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కుమార స్వామి లను నియమించారు. సనత్ నగర్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ జోన్ ఆడిట్ సెక్షన్ సూపరింటెండెంట్ పద్మజ రాణి, ఆడిట్ సెక్షన్ జూనియర్ ఆడిటర్ భరత్‌లను నియమించారు. నాంపల్లి నియోజకవర్గానికి శేరిలింగంపల్లి జోన్ ఎఫ్.ఏ సెక్షన్ సూపరింటెండెంట్ లెనిన్ బాబు, ఖైరతాబాద్ జోన్ ఆడిట్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ ఫర్జానా బేగంలను నియమించారు.

కార్వాన్ నియోజకవర్గానికి ఖైరతాబాద్ జోన్ ఆడిట్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, కూకట్ పల్లి జోన్ ఆడిట్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ భారతిలను నియమించారు. గోషామహల్ నియోజకవర్గానికి పి.డి.ఎస్.జెడ్ -11 సూపరింటెండెంట్ ముబీన్ ఫాతిమా, పి.డి.ఎస్.జెడ్ -11 జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌లను ఏర్పాటు చేశారు. ఇక చార్మినార్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ జోన్ ఎఫ్.ఏ సెక్షన్ సూపరింటెండెంట్ సయ్యద్ జియా ఉల్ల హుస్సేన్, చార్మినార్ సర్కిల్ హెల్త్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎం.డి ఖాదిర్ అలీ ఖాన్ లను నియమించారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చార్మినార్ జోన్ ఎఫ్.ఏ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ ముభాషిర్ హుస్సేన్ ఖాన్, ఎఫ్.ఏ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ సాగర్ సక్సేన్‌లను నియమించారు. యాకత్ పుర నియోజకవర్గానికి సికింద్రాబాద్ జోన్ ఎఫ్.ఏ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ రమేష్ యాదవ్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ లను నియమించారు. బహదూర్ పుర నియోజకవర్గానికి ఎల్.బి నగర్ జోన్ ఎఫ్.ఏ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమోహన్, జూనియర్ అసిస్టెంట్ బావ్మాతి లను నియమించారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి ఎల్.బి నగర్ జోన్ ఎఫ్.ఏ సెక్షన్ సూపరింటెండెంట్ సంజన, జూనియర్ అసిస్టెంట్ స్రవంతి లను నియమించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ ఆడిట్ సెక్షన్ సిడిఓ పరమేశ్వరి, ఎఫ్.ఏ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ సురేష్ లను నియమించారు.

ఇక హెడ్ ఆఫీస్ ఎఫ్.ఏ సెక్షన్ సూపరింటెండెంట్ యాదమ్మ, హెడ్ ఆఫీస్ ఎఫ్.ఏ సెక్షన్ కార్మోన్ ఫసి అహ్మద్, హెడ్ ఆఫీస్ ఎఫ్.ఏ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ పవన్ కుమార్, హెడ్ ఆఫీస్ ఎఫ్.ఏ సెక్షన్ కార్మోన్ సురేష్ కుమార్, హెడ్ ఆఫీస్ ఎఫ్.ఏ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ సుభాష్, హెడ్ ఆఫీస్ ఆడిట్ సెక్షన్ జూనియర్ ఆడిటర్ మనోజ్, హెడ్ ఆఫీస్ ఆడిట్ సెక్షన్ సీనియర్ ఆడిటర్ చంద్రకాంత్, హెడ్ ఆఫీస్ ఆడిట్ సెక్షన్ సీనియర్ ఆడిటర్ గోపి, హెడ్ ఆఫీస్ ఆడిట్ సెక్షన్ జూనియర్ ఆడిటర్ రాజు, హెడ్ ఆఫీస్ ఆడిట్ సెక్షన్ జూనియర్ ఆడిటర్ ధనుష్, ఖైరతాబాద్ జోన్ ఆడిట్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ మదుసూధన్, ఎల్.బి నగర్ జోన్ ఆడిట్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ అరవింద్ బాబులను రిజర్వుగా నియమించారు.

ప్రజారోగ్యం మెరుగుకు డిజిటలైజేషన్ ప్రక్రియ దోహదం



- ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయశ్రీ రంజన్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వైద్యరంగంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియ ఎంతో దోహదం చేస్తుందని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్ అన్నారు. మూడు రోజులుగా ఉస్మానియా మెడికల్ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైద్య ఆరోగ్య రంగంలో కూడా డిజిటలైజేషన్ ప్రక్రియ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఈ ప్రక్రియను ఉపయోగిం చడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యంలో డ్రోన్ టెక్నాలజీ, నవజాత శిశు వుల ఆరోగ్య పరిరక్షణ ఆయుష్మాన్ భారత్ ఆధునిక యంత్రాల ద్వారా ఆరోగ్య పరిరక్షణ డిజిటలైజేషన్ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. దీని ద్వారా ఎన్ వ్యాధులను ముందే గుర్తించడం టెలీ మెడిసిన్ వంటి సేవలను ఇప్పటికే రాష్ట్రంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్‌లలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి 400 మంది ప్రొఫెసర్లు అసిస్టెంట్ అసోసియేట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొని రీసెర్చ్ పేపర్స్ ప్రజెంటేషన్ చేశారు. కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ డాక్టర్ కె. భవాని ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సదస్సులో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పబ్లిక్ హెల్త్ నిష్ణాతులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్మయి అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ అహ్మద్, జె కిరణ్మయి, ఉమారాణి అనుపమ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆనంద్, మిషా, శ్రీలత, విజయ శ్రీ, మారుతి రెడ్డి, ఎంపీహెచ్ఓ వేణుగోపాల్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, బాబురావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనను ఓడించడానికి సమాయత్తం కావాలి



- ప్రొఫెసర్‌లు కోదండరాం, హరగోపాల్, డీ నరసింహారెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలతో నిండిన పాలనను అంతమొందించడానికి తెలంగాణ ప్రజలు సమాయత్తం కావాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదం డరాం, ప్రొఫెసర్ హరగోపాల్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆర్థికవేత్త డి. నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో 'తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పౌర సమాజ కర్తవ్యం' పేరుతో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాసిందన్నారు. తెలంగాణ ఉనికిని అర్థం లేకుండా చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజల అష్ట కష్టాలు పడుతున్నారని, ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ పాలనను అంతమొందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం అత్యంత ఫాసిస్టు పద్ధతుల్లో వ్యవహ రిస్తున్నదని తెలిపారు. తాజాగా న్యూస్ క్లిక్ జర్నలిస్టులను యూఏపీఏ పేరుతో అక్రమంగా అరెస్టు చేయడం ఇందుకు పరాకాష్ట అన్నారు. 10 ఏండ్ల పాలనలో దేశ ప్రజల మధ్య, ముఖ్యంగా ముస్లిం ప్రజలకు వ్యతిరేకంగా విద్వేషాలను రెచ్చ గొడుతూ, అధికారం చెలాయిస్తూ, ఆచరణలో కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెడుతు న్నదని విమర్శించారు. బీజేపీ పాలనను ఓడించకపోతే దేశంలో రాజ్యాంగం మిగలదనీ, కనీస ప్రజాస్వామిక హక్కులు కూడా మిగలవనీ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఆర్థిక వేత్త డి.నరసింహా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల నిజమైన ఆదాయాలు పెరగడం లేదని, రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రతినిధుల సదస్సులో కో కన్వీనర్లు అంబంటి నాగయ్య, కనగంటి రవి, మైస శ్రీనివాస్ కరుణాకర్ దేశాయి , సంజయ్, ప్రొఫెసర్ సమున్నత, సలీం పాషా, ప్రొఫెసర్ విజయబాబు, రాష్ట్ర కమిటీ నాయకులు అన్నిశెట్టి శంకర్, కొండల్ రెడ్డి వేణుగోపాల్ గురువారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-ముషీరాబాద్

భోలక్‌పూర్ డివిజన్ గంగపుత్ర సంఘం వద్ద రూ. 23 నిధుల అంచనా వ్యయంతో చేపట్టనున్న సివరేజీ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ గౌసుద్దీన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భోలక్‌పూర్ డివిజన్ లో ఉన్న సమస్యలను శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘం నాయకుడు ముఠా జై సింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు. నాయకులు షరుపుద్దీన్, కల్యాణ్, శంకర్ గౌడ్, ప్రవీణ్, అతికుర్ రెహ్మాన్, కృష్ణ, ఉమకాంత్, గోవింద్, వాహబ్ తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బులతో బోర్ వేయించిన ఎమ్మెల్యే

అడిక్‌మెట్ డివిజన్ సత్య నగర్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు సొంత డబ్బులతో ఎమ్మెల్యే ముఠా గోపాల్ శనివారం బోర్ వేయించారు. ఈ సందర్భంగా



పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు తాను ముందు ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జై సింహ, బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడప సురేందర్, రాంనగర్ రామాలయం చైర్మెన్ రవి యాదవ్, మేడి సత్యనారాయణ, ఖలీల్, అబ్బు, సత్యా కాలనీ అధ్యక్షుడు గిరి, దశరథ్, శివ, రాజేందర్, ప్రసాద్, పుష్ప, సుశీల్, లత తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా ఉంటా



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

మైనార్టీలకు అన్ని విధాలు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మహిళామణులకు సీఎం కేసీఆర్ స్వయం ఉపాధి కల్పించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిం చడం పాటుగా సమాజంలో గౌరవం కూడా పెంచుతున్నారని అన్నారు. శనివారం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబర్ పేట, అజాద్ నగర్ లోని తజ్వీదుల్ ఖురాన్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ కుమార్ గౌడ్ బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ బి. పద్మ వెంకట రెడ్డితో కలిసి మైనారిటీలకు 400 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం తాము కట్టుబడి పనిచేస్తునామని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే తమ లక్ష్యం అని అన్నారు. సందర్భంగా లబ్దిదారులు, సీఎం కేసీఆర్ కి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కి కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, తమకు అందించిన కుట్టు మిషన్ల సాయంతో మంచి ఉపాధిని కలిగించుకొని జీవితాలను మెరుగుపర్చుకుంటామన్నారు.

'ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఓమ్ని హాస్పిటల్'



- ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ వేద్ ప్రకాష్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

నగర ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాల స్పెషలిస్ట్ హెల్త్‌కేర్‌ను తీసుకురావడానికి ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వేద్ ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ 49వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. నగరం నడిబొడ్డున ఆరో పెడిక్స్‌లో ఎక్సలెన్స్ సెంటర్‌గా ఉదయ్ ఓమ్ని మల్టీస్పె షాలిటీ హాస్పిటల్ పేరుగాంచిందన్నారు. మొదట్లో ఉదయ్ క్లినిక్‌గా పిలవబడినప్పటికీ, 1974లో వ్యవస్థాపకులు, చైర్మెన్ డాక్టర్ వేద్ ప్రకాష్ తన తండ్రి ఉదయ్ భానుజీ గౌరవార్థం హాస్పిటల్‌కు పేరు పెట్టినట్టు పేర్కొన్నారు. సూర్య పుల్లగం ఆధ్వర్యంలోని ఓమ్ని గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌తో అధికారికంగా విలీనం చేయబడిం దన్నారు. 150 పడకలు, 24 బై 7 ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్, కష్టపడి పని చేసే వైద్యుల బందంతో నగరంలో ఆశాజ్యోతిగా నిలబడటం పట్ల గర్వంగా ఉందన్నారు. డాక్టర్ వేద్ ప్రకాష్, ఇందుమతి ప్రకాష్ లు ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ సమాజానికి స్పష్టమైన విలువను జోడిం చిందన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి



- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర

నవతెలంగాణ-హిమాయత్ నగర్

అక్టోబర్ 29, 30వ తేదీలలో హైదరాబాద్ జిల్లాలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర 2వ మహా సభలను జయప్రదం చేయాలని ఏఐవై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర పిలుపు నిచ్చారు.శనివారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్య నారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర విస్తత స్థాయి సమావేశంలో మహా సభలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కె.ధర్మేంద్ర మాట్లాడుతూ విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరు సాగిస్తుందని, పాలకులు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఏఐవై ఎఫ్‌కు ఉందని గుర్తు చేశారు.నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఈ మహా సభలలో నిర్దిష్టంగా చర్చలు జరగనున్నాయని, త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ మహా సభలు ప్రాచుర్యాన్ని సంతరించుకోనున్నట్టు ఆయన తెలిపారు.పాలకులకు ఉపాధి అంశాల పట్ల నిర్దిష్టంగా అవగాహన లేమితో వ్యవహరిస్తున్నారని, విద్యార్థులు పూర్తికాగానే ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపిం చారు.అందుకే ఉద్యమాలకు కొలువైన హైదరాబాద్ లో రాష్ట్ర మహా సభలకు వేదిక కానుందని, ఈ మహా సభలను యువత, మేధావులు, సమాజ నిర్మాణ చోదకులు పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ఆఫీస్ బేరర్స్ నేర్లకంటి శ్రీకాంత్, లింగం రవి, వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు టి.సత్య ప్రసాద్, సల్మాన్ బేగ్, మాజీద్, మొగిలి లక్ష్మణ్, చిలక రాజు, చేపూరి కొండల్, శ్రావణ్, సురేష్, భాస్కర్, మస్కు సుధీర్, ఇమ్రాన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల చలో సెక్రటరియేట్ ఉద్రిక్తం



- ఇందిరాపార్కుకు వచ్చిన వారిని అరెస్టు చేసిన పోలీసులు
- స్పృహ తప్పి పడిపోయిన ఏఎన్ఎంలు

నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు ఎఎన్ఎంలు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌కు చేరకున్న ఏఎన్ఎంల నిరసన కార్యక్రమానికి పోలీసుల అనుమతి లేదంటూ వారిని అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఇందిరాపార్కు వద్దకు చేరుకున్న ఏఎన్ఎంలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేయడంతో కొద్ది సేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు, ఆందోళన కారుల మధ్య తోపులాటలో ఓ ఏఎన్ఎం స్పృహ తప్పి పడిపోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇందిరాపార్కు ధర్నా చౌక్ చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఎఎన్ఎంలను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. అనుమతి లేకపోవడంతో ఏ.ఎన్ఎంల ఆందోళన కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు ఇందిరాపార్కు ధర్నా చౌక్ ఇరువైపులా పూర్తిగా రాకపోకలు నిలిపివేశారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండో ఎన్ఎంల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, తమ విధులను క్రమబద్ధీకరించాలని, వయోపరిమితి సడలించాలని తమ పూర్తి స్థాయి బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ మెడికల్ వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు



సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై బహిరంగంగా బులిటెన్ విడుదల చేయాలి



- కేటీఆర్ సీఎం అవ్వాలని కేసీఆర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ
- బీజేపీలో చేరిన చీకోటి ప్రవీణ్

నవతెలంగాణ-అంబర్‌పేట

సీఎం కేసీఆర్ ఆరోగ్యం బాగాలేకున్నా దాన్ని గాలికి వదిలేసి సీఎం పదవి కోసం మంత్రి కేటీఆర్ ఆరాటపడుతున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. శనివారం బర్కత్‌పురాలోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మ రక్షణ సమితి అధ్యక్షుడు చికోటి ప్రవీణ్‌ను వారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు సమక్షంలో ఈ కార్యక్రమం జరగగా ముఖ్యఅతిథిగా డీకే అరుణ మాట్లాడారు. కేసీఆర్‌కు ఆరోగ్యం బాగాలేదని వెల్లడించిన కేటీఆర్ ఆయనకు ఎక్కడ ఏ విధమైన చికిత్స అందుతుందో తెలపడం లేదన్నారు. సీఎం కేసీఆర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలన్నారు. కేటీఆర్ సీఎం అవ్వాలని కేసిఆర్ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కేటీఆర్ సీఎం అవ్వడానికి ఆయనను ఎం చేస్తారో అని భయంగా ఉందన్నారు .సీఎంకు ఇంత అనారోగ్యంగా ఉంటే ఆస్పత్రిలో చేర్చాలని కానీ ఫామ్ హౌస్‌లో ఎందుకు చికిత్స అందిస్తున్నారు అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాల్లో బావ బావమరిది మాత్రమే పాల్గొంటున్నారన్నారు. ఆదరబాదరాగా శంకుస్థాపనలు చేస్తున్నారని తెలిపారు. ఓట్ల కోసమే ఇదంతా చేస్తున్నారు తప్ప తెలంగాణపై చిత్త శుద్ధి లేదని విమర్శించారు. కానిస్టేబుల్ రిజల్ట్స్ ప్రకటించారు అందులో కూడా అభ్యర్థులకు నష్టం జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు.

హ్యాట్రిక్ కొట్టేవాళ్ళు అయితే ఇంత ఆదరబదరాగా ఎందుకు ఉరుకుతున్నారని ప్రశ్నించారు. రెండు రోజుల్లో షెడ్యూల్ వస్తది వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ కొడతారా లేదా అనేది తెలుస్తది అన్నారు. బీజేపీ గురించి మాట్లాడే నైతిక హక్కు హరీశ్‌రావుకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర సీనియర్ నాయకులు కేశబోయిన శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

'స్థానికులైన బీసీ అభ్యర్థులకే సనత్ నగర్ టికెట్ కేటాయించాలి'



- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్యూరి విజయవర్ధన్ నాయుడు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్ ను స్థానికులైన బీసీ అభ్యర్థులకే కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్యూరి విజయవర్ధన్ నాయుడు కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి గుంటి సుధీర్ కుమార్, సీనియర్ నాయకులు డాక్టర్ శివకుమార్ లతో కలిసి కల్యూరి విజయవర్ధన్ నాయుడు మాట్లాడుతూ ఈ విషయంలో పలుమార్లు పార్టీ అధిష్టాన వర్గం ఏఐసీసీ, టీపీసీసీ నేతలకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. సనత్ నగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో అత్యధిక శాతం బీసీ ఓటర్లు ఉన్నారని, పార్టీ అధిష్టాన వర్గం బీసీలకే సీటు కేటాయిస్తే సునాయాసంగా విజయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఇటీవల ఓసీ సామాజిక వర్గానికి చెందిన కొందరూ కోట నీలిమా, మర్రి ఆదిత్య రెడ్డి సనత్ నగర్ టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, వారికి టికెట్ కేటాయించరాదని కోరారు.ఏఐసీసీలో పని చేస్తున్న పవన్ కోరా తన భార్య కోట నీలిమాకు టికెట్ వచ్చిందని సనత్ నగర్ నియోజవర్గంలోని ఓటర్లకు, నాయకులకు మాయమాటలు చెబుతూ ప్రచారం చేసుకుంటున్నారని, వారి మాయ మాటలను ప్రజలు, ఓటర్లు నమ్మడం లేదన్నారు. గతంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి, ఆయన కుమారుడు మర్రి శశిధర్ రెడ్డికి బీసీలు ఓట్లు వేసి గెలిపించారని, ఇప్పుడు కొత్తగా ఆయన కొడుకు ఆదిత్యరెడ్డి పోటీకి సిద్ధమయ్యారని, ఇలా అగ్రవర్ణాలను గెలిపించుకుంటా పోతే దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీలో సేవలు అందిస్తున్న బీసీ నాయకుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న మర్రి శశిధర్ రెడ్డి బీజేపీని తీవ్రంగా విమర్శించి, ఇటీవల ఆయన బీజేపీలో చేరి కాంగ్రెస్ పార్టీని, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ నేత రేవంత్ రెడ్డిని నిశితంగా విమర్శించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడానికి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కారణమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిత్య రెడ్డి తెలంగాణ జన సమితి పార్టీ నుంచి వికారాబాద్ లో పోటీ చేసి అది తమ తాత నియోజకవర్గమని గొప్పలు చెప్పుకున్నారని, నేడు ఆయన సనత్ నగర్ నియోజకవర్గంలో ప్రచారం చేసుకుం టున్నారని విమర్శించారు. కోట నీలిమ, ఆదిత్య రెడ్డికి సీటు కేటాయించరాదని, స్థానికులైన బీసీలకు మాత్రమే అధిష్టాన వర్గం సీటు కేటాయించాలని వారు కోరారు.

చైనాలోని హాంగ్జౌ నగరంలో ఈ ఏడాది ఆసియా క్రీడలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఎప్పటిలాగానే మహిళా క్రీడాకారులు ఇక్కడ కూడా తమ సత్తా చాటుకున్నారు. దేశానికి పతకాల వర్షం కురిపించారు. ఆసియా దేశాలు అబ్బుర పడేలా చేశారు. మన మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. దేశానికి తొలి స్వర్ణం అందించారు. కొందరు ప్రపంచ రికార్డు కొట్టారు. మన హైదరాబాదీ ఈషా సింగ్ షూటింగ్‌లో మెరిసింది. రెండు పతకాలు అందుకుంది. ఈ క్రీడల్లో మహిళలు సాధించిన విజయాల గురించి నేటి మానవిలో...

క్రికెట్ జట్టుకు తొలి స్వర్ణం



ఆసియా క్రీడలు 2023 మహిళల క్రికెట్ జట్టు తమ ఆటను అద్భుతంగా ప్రదర్శించారు. ఫైనల్స్‌లో శ్రీలంక జట్టుతో తలపడ్డారు. బోర్డ్‌లో 116 పరుగుల మోస్తరు టోటల్‌ను నమోదు చేసినప్పటికీ, మన జట్టు మహిళలు స్వర్ణాన్ని కైవసం చేసుకోవడానికి ఆట రెండవ భాగంలో సమిష్టి కృషి చేశారు. తొలుత టాస్ గెలిచిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాటింగ్ ఎంచుకుంది. 9 పరుగుల వద్ద షఫాలీ వర్మ ఔట్ కావడంతో భారత్ ఆరంభంలోనే వికెట్ కోల్పోయింది. స్మృతి మంధాన, జెమిమా రోడ్రిగ్స్ రెండో వికెట్ భాగస్వామ్యంలో మెరిసి బోర్డుకు పరుగులు జోడించారు. వీరిద్దరూ మినహా మరే ఇతర బ్యాటర్లు రెండంకెల స్కోరు చేయలేకపోయారు. టెయిలెండర్ల వికెట్లను రాజేశ్వరి గయక్వాడ్ చేజార్చుకోవడంతో మ్యాచ్ చివరి ఓవర్ వరకు కొనసాగింది. దీంతో శ్రీలంక ఎనిమిది వికెట్లు కోల్పోయి 97 పరుగుల వద్ద నిలిచింది. ఇది మొత్తం జట్టు ప్రయత్నం. వీరి కృషి ఈ ఏడాది క్రికెట్‌లో టీమ్ ఇండియాకు బంగారు పతకాన్ని అందించింది.

రికార్డులు బద్దలు కొట్టారు

72 ఏండ్ల తర్వాత షాట్‌పుట్‌లో కాంస్యం



మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో కిరణ్ బలియన్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. భారతదేశం అనేక క్రీడలలో పతకాలు సాధించింది. అయితే ఈ కాంస్యానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇది కిరణ్‌కు చారిత్రాత్మక ఘట్టాన్ని అందించడమే కాకుండా ఏడాది ఆసియా క్రీడల్లో భారతదేశానికి మొదటి అథ్లెటిక్స్ పతకాన్ని అందించింది. షాట్‌పుట్‌లో 72 ఏండ్ల సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న లోపాన్ని భర్తీ చేసింది. 1951లో న్యూ ఢిల్లీలో జరిగిన ప్రారంభ ఎడిషన్‌లో బార్బరా వెబ్‌స్టర్ భారతదేశానికి చివరిసారిగా ఆసియా గేమ్స్‌లో మహిళల షాట్‌పుట్‌లో పతకాన్ని కైవసం చేసుకుంది. 24 ఏండ్ల కిరణ్ ఇండియన్ గ్రాండ్ ప్రి 5లో 17.92 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోను నమోదు చేసింది. ఈ ఆసియా క్రీడల్లో ఆమె అద్భుతమైన ప్రదర్శనకు వేదికగా నిలిచింది. ఆమె మొదట్లో జావెలిన్ త్రో క్రీడాకారిణి అయినప్పటికీ కుటుంబం, కోచ్ సలహాతో షాట్‌పుట్‌కు మారింది. ఆమె తండ్రి సతీష్ బలియన్ ఉత్తరప్రదేశ్ ట్రాఫిక్ పోలీసులో హెడ్ కానిస్టేబుల్. తన బిజీ షెడ్యూల్లో కూడా కూతురి శిక్షణకు ప్రాధాన్యం ఇచ్చేవాడు. ఈ ఆసియా క్రీడల్లో కిరణ్ సాధించిన కాంస్య పతకం కేవలం క్రీడా విజయం మాత్రమే కాదు ఆమె అంకితభావానికి చిహ్నం.

వుషులో నౌరెమ్ రోషిబినా దేవి



ఆసియా క్రీడలు 2023లో మన దేశానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు వీసాలు పొందలేక అనేక సవాళ్ళు ఎదుర్కొన్నారు. ఈ వీసా వివాదాల మధ్యనే నౌరెమ్ రోషిబినా దేవి తన ఆటను కొనసాగించింది. మణిపూర్‌కి చెందిన ఆమె వీసా కోసం చాలా ఇబ్బంది పడింది. మహిళల 60 కేజీల విభాగంలో ఫైనల్స్‌కు చేరుకుంది. రోషిబినా ఆ విభాగంలో ప్రస్తుత ఛాంపియన్ చైనాకు చెందిన వు జియావోయ్‌తో పోరాడాల్సి వచ్చింది. ఆమె Xiaoweiని అధిగమించలేక పోయినప్పటికీ రోషిబినా ప్రయత్నాలు అభినందనీయం. ప్రారంభ రౌండ్లలో అద్భుతమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. గేమ్‌లో సజీవంగా ఉండేందుకు తన శాయశక్తులా కృషి చేసింది. ఆమె గతంలో జకార్తాలో జరిగిన 2018 ఆసియా క్రీడలలో కాంస్య పతకాన్ని, ఈ ఏడాది ఆసియా క్రీడలలో రజతం సాధించింది. దాంతో ఉషు రంగంలో ప్రముఖ వ్యక్తిగా నిలిచింది. రోషిబినా తన పతకాన్ని అవకాశాన్ని కోల్పోయిన ముగ్గురు వుషు అథ్లెట్లకు అంకితం చేసింది. మణిపూర్‌లో నెలకొన్న భయానక పరిస్థితుల రీత్యా తిరిగి ఇంటికి ఎప్పుడు వెళుతుందో తెలియక కన్నీళ్ళు పెట్టుకుంది.

సమ్రా గోల్డ్ మెరిసింది

ప్రతిభ, సంకల్పం కలగలిసిన అద్భుతమైన ప్రదర్శనలో పంజాబ్‌కు చెందిన భారత యువ షూటర్, సిఫ్ట్ కౌర్ సమ్రా మహిళల 50 మీటర్ల రైఫిల్ 3-పొజిషన్ వ్యక్తిగత ఈవెంట్‌లో బంగారు పతకంతో తన పేరును సుస్థిరం చేసుకుంది. 417.2 స్కోరుతో ప్రపంచ రికార్డు సృష్టించింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ టీమ్ ఈవెంట్‌లో సామ్రా రజత పతకాన్ని కైవసం చేసుకుంది. టీంలో ఇంకా ఇద్దరు ఉన్నప్పటికీ సామ్రా వ్యక్తిగత ప్రదర్శన అందరి దృష్టిని ఆకర్షించింది, ప్రేక్షకులను విస్మయానికి గురి చేసింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 594 స్కోరుతో ఆమె వ్యక్తిగత ఫైనల్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. జాతీయ రికార్డును నెలకొల్పింది. ఇదే ఈవెంట్‌లో భారత్‌కు చెందిన ఆషి చౌక్సీ కాంస్యం సాధించి దేశానికి రెట్టింపు ఆనందాన్ని అందించింది. చౌక్సే అద్భుతమైన ప్రదర్శన చివరి షాట్‌తో మాత్రమే దెబ్బతింది. అయినప్పటికీ ఆమె కాంస్య పతకం సాధించింది.





తొలి మహిళా గోల్ఫర్

ఆసియా క్రీడలకు కేవలం ఒక వారం మాత్రమే సమయం ఉంది. వేదిక కార్యకలాపాలతో సందడిగా ఉంది. పచ్చని గోల్ఫ్ మైదానం నిశ్శబ్దంగా కనిపి స్తుంది. అయితే అదితి మాత్రం చారిత్రాత్మక పతకం తో ఉద్భవించింది. ఈ ఏడాది ఆసియా క్రీడలో చరిత్ర సృష్టించేందుకు అదితికి ఇది వేదికయింది. సెవెన్ స్ట్రోక్ ఆధిక్యంతో ఫైనల్ మ్యాచ్‌లోకి అడుగుపెట్టిన ఆమె దేశ ఆశలను తన భుజాలకెత్తుకుంది. అయితే చివరి రోజు మాత్రం ఈమెకు కొంత సవాలుగా మారింది. ఎదురుదెబ్బలు తగిలినప్పటికీ అదితిలో అలుపెరగని స్ఫూర్తి కనిపించింది. అదే ఆమెకు రజత పతకాన్ని అందించింది. 13 ఏండ్ల వయసులో అదితి గోల్ఫింగ్ రంగంలోకి ప్రవేశించింది. 2012 నుండి 2014 వరకు వరుసగా జాతీయ జూనియర్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. అయితే ఆమె జూనియర్ సర్క్యూట్‌కే పరిమితం కాలేదు. సీనియర్ టైటిళ్లను కూడా కైవసం చేసుకుంది. 2014లో జూనియర్, సీనియర్ టైటిల్స్ రెండింటినీ ఏకకాలంలో సాధించిన గొప్ప గోల్ఫర్ ఆమె. ఆమె అసాధారణ నైపుణ్యాలకు ఇది నిదర్శనం.

షూటింగ్‌లో పాలక్ గులియా, ఈషా సింగ్



హోరాహోరీగా జరిగిన ఉత్కంఠభరితమైన పోటీలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో భారతదేశ షూటర్లు పాలక్ గులియా, ఈషా సింగ్ దేశం కోసం అద్భుత ప్రదర్శన కొనసాగించారు. జకార్తా ఏషియాడ్ తర్వాత తన షూటింగ్ కెరీర్‌ను ప్రారంభించిన పాలక్ ఓ సంచలనంగా ఉద్భవించింది. ఆట ప్రారంభం నుండి చివరి వరకు ముందుకు సాగిన ఆమె ఫైనల్‌లో 242.1 పాయింట్ల అద్భుతమైన ప్రదర్శనతో ఆసియా క్రీడల రికార్డును అందించింది. ఆసియా క్రీడల్లో ఈషాకు నాల్గవ పతకాన్ని అందుకుంది. వ్యక్తిగత విజయాలకు ముందు పాలక్,ఈషా దివ్యతో కలిసి పోటీకి దిగి రజతం సాధించారు. వీరిద్దరు సాధించిన పతకాలతో ఆసియా క్రీడల్లో మన పతకాల సంఖ్య ఎనిమిది స్వర్ణాలు, 11 రజతాలు, 11 కాంస్య పతకాలతో మొత్తం 30కి చేరుకుంది.

సుతీర్థ ముఖర్జీ, అహికా ముఖర్జీల డైనమిక్ ద్వయం



భారత టేబుల్ టెన్నిస్ చరిత్రలో తమ పేర్లను చెక్కుకున్నారు. ఈ చిన్ననాటి స్నేహితులు ఒక కాంస్య పతకాన్ని సాధించడానికి అద్భుతమైన సంకల్పాన్ని ప్రదర్శించారు. ఆసియా క్రీడల్లో మహిళల టేబుల్ టెన్నిస్ విభాగంలో భారత్‌కు ఇది తొలి పతకం. వారి కుటుంబ పరిస్థితుల్లో ప్రస్తుత ఛాంపియన్‌లను గెలవడం అంత తేలికైన విషయం కాదు. ముఖర్జీల సెమీ ఫైనల్ పోరు ఉత్తర కొరియాకు చెందిన సుయోంగ్ చా, సుగ్యోంగ్ పాక్‌ల బలీయమైన జంటతో తలపడింది. ప్రారంభ ఆటలో 4-0 ఆధిక్యంలో ఉన్నారు. మొదటి గేమ్‌ను 11-7తో ముగించారు. రెండవ గేమ్‌ను 11-8తో ముగించి ఉత్తర కొరియన్లతో తమ పోటీని సమం చేశారు. మూడో గేమ్‌లో సుతీర్థ, అహిక మరోసారి తమ సత్తాను ప్రదర్శించారు.



షూటింగ్‌లో స్వర్ణం

నైపుణ్యం, టీమ్ వర్క్‌తో మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్‌లో మన దేశం నుండి తలబడుతున్న మను భాకర్, ఎస్ ఈషా సింగ్, రిథమ్ సాంగ్వాన్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయం షూటింగ్ క్రీడలలో మన దేశ పరాక్రమాన్ని ఉదహరిం చడమే కాకుండా ఈ యువ షూటర్ల అద్భుతమైన ప్రతిభకు చిహ్నం. అంతర్జాతీయ వేదికపై అసాధారణ ప్రదర్శనను, దేశానికి కీర్తిని తీసుకురావడానికి యువ భారత జట్టు సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఆషి చౌక్సే, మణిని కౌశిక్, సిఫ్ట్ కౌర్ సమ్రా రజత పతకాన్ని సాధించారు. మొత్తం నాలుగు స్వర్ణాలు, ఐదు రజతాలు, ఏడు కాంస్య పతకాలతో మొత్తం 16 పతకాలను కైవసం చేసుకున్నారు.

జావెలిన్ క్వీన్ అన్నూ రాణి

మహిళల జావెలిన్ త్రోలో స్వర్ణం గెలవడమంటే అంత సులభం కాదు. అన్నూ రాణి ఒక అథ్లెట్‌గా గుర్తించబడటానికి ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంది. 31 ఏండ్ల ఈ క్రీడాకారిణి ఈ ఆసియా క్రీడల్లో బంగారు పతకాన్ని సాధించేందుకు ఎంతో కృషి చేసింది. తన నాల్గవ ప్రయత్నంలో 62.92 మీటర్ల అద్భుతమైన త్రోతో మహిళల జావెలిన్ త్రోలో దేశానికి మొదటి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. హాంగ్‌జౌలో మన దేశానికి వచ్చిన 15వ బంగారు పతకం ఇది. మహిళల జావెలిన్ త్రో ఫైనల్స్‌లో 56.99 మీటర్ల త్రోతో తన సత్తాను ప్రారంభించి, అద్భుతమైన ప్రదర్శనకు వేదికగా నిలిచింది. ప్రతి త్రోతో దూరాన్ని మెరుగుపరుచుకుంటూనే ఉంది. రెండవ ప్రయత్నంలో ఆమె 60 మీటర్ల మార్కును దాటగలిగింది. పతకం కోసం ఆమెను పోటీలో నిలబెట్టింది. చరిత్రలో ఆమె పేరును సుస్థిరం చేసింది.



సేకరణ : సలీమ

కమీషన్ ఇవ్వలేదని రోడ్డు తవ్వేశాడు

(మొదటిపేజీ తరువాయి)

చేశాడంటూ ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇంతకీ ఆ రోడ్డుపై ఆయనకు ఎందుకు అంత కోపం వచ్చిందో తెలుసా? రోడ్డు వేసిన కాంట్రాక్టర్ 'ఆమ్యామ్యా' సమర్పించలేదట. ఎమ్మెల్యే అనుచరుడి నిర్వాకంపై రోడ్డు నిర్మాణ కంపెనీ మేనేజర్ రమేష్ సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయకుండా నిరోధించే చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే ప్రతినిధినని చెప్పుకుంటున్న జగ్‌వీర్ సింగ్ సదరు నిర్మాణ కంపెనీ సిబ్బందిని గతంలో అనేకసార్లు బెదిరించాడు. తనకు ఐదు శాతం కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. కంపెనీ ఇందుకు అంగీకరించకపోవడంతో అర కిలోమీటరు మేర వేసిన రోడ్డును ఈ నెల 2న బుల్‌డోజర్లతో తవ్వించాడు. నవాడా మీదుగా జైతిపూర్ నుండి బుదౌన్ జిల్లాకు ఈ రోడ్డును నిర్మించారు. జగ్‌వీర్ సింగ్ 15-20 మంది మనుషులను తీసుకొని రోడ్డు నిర్మాణ ప్రదేశం వద్దకు వచ్చాడని, కర్రలతో కంపెనీ కార్మికులపై దాడి చేసి కొట్టారని, ఆ తర్వాత రోడ్డును తవ్వించారని ఫిర్యాదులో తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీస్ సూపరింటెండెంట్ చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ప్రజా పనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను పూర్తి సమాచారం అడిగామని, దీనిపై విచారణ జరిపేందుకు ఓ బృందాన్ని ఏర్పాటు చేశామని అదనపు జిల్లా మెజిస్ట్రేట్ సంజయ్ కుమార్ పాండే తెలిపారు. నివేదిక అందిన తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అంటూ రోడ్డు నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యాయని, కార్మికులకు రక్షణ కల్పించాల్సిందిగా పోలీసులను ఆదేశించామని చెప్పారు. కాగా నిందితుడు తన సహచరుడు కాదని చెబుతూనే అతను బీజేపీ కార్యకర్తేనని ఎమ్మెల్యే అంగీకరించారు.

ఏజెన్సీ విధానం రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. దీంతో వెంటనే (సోమవారం నుంచి) నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్టు ఏకగ్రీవంగా ప్రకటించారు. నేడు అన్ని జిల్లాల్లో ప్రెస్‌మీట్లు పెట్టి అధికారులకు సమాచారమిచ్చి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించాలనీ, 104 ఏఎన్ఎంలను రెండో ఏఎన్ఎంలుగా గుర్తించి రెగ్యులర్ చేయాలనీ, ఉద్యోగులను వారిచ్చిన ఆప్షన్ ప్రకారం సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. హెల్త్ కార్డు లేదా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలనీ, 35 క్యాజువల్ లీవులు, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు అమలుచేయాలనీ, డేటా ఎంట్రీ ఆపరేటర్లను కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వ్యవస్థ రద్దవుతుందని హామీ ఇచ్చి సీఎం కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. తొమ్మిదన్నరేండ్లలో ఒక్కరిని కూడా క్రమబద్ధీకరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ 80 రోజుల సమ్మె తర్వాత వీఆర్ఏలు తమ డిమాండ్‌ను సాధించుకుని రెగ్యులర్ అయ్యారని తెలిపారు. తొమ్మిదేండ్ల ఓపిక తర్వాత 104 ఉద్యోగులకు పోరాటంతోనే హక్కులు సాధించుకోవచ్చని అర్థమైందన్నారు. శిక్షణ పొంది అర్హత కలిగిన 104 ఉద్యోగులు ఆర్ఓఆర్ పద్ధతిలో ఎంపికై జాబ్‌ఛార్ట్ ప్రకారం విధులు నిర్వహిస్తున్నారనీ, వారినెందుకు రెగ్యులర్ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ జీతాలిస్తున్నారని తెలిపారు. హక్కులు సాధించుకునేంత వరకు పోరుబాట వదలొద్దని సూచించారు.

సంఘీభావం

104 ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు జె.వెంకటేష్ హాజరై పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేటీఆర్ జిల్లాల పర్యటన అవసరం లేదనీ, అర నిమిషం సమయం కేటాయిస్తే 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించవచ్చని తెలిపారు. వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగుల ఓట్లు అవసరం లేదన్నట్టుగా బీఆర్ఎస్ సర్కారు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. 104 ఉద్యోగులు ప్రజల వద్దకే వెళ్లి బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. టీఆర్ఎస్కేవీ నాయకులు ప్రకాష్ మద్దతు ప్రకటించారు. ఆరోగ్యమిత్ర నాయకులు గిరియాదవ్ 104 ఉద్యోగుల పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీయుఎంహెచ్ఇయు రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.బలరాం, 104 నాయకులు వి.విజయవర్ధన్ రాజు, నవీన్, వెంకన్న, సుభాష్ చందర్, పొలయ్య, శ్రీనివాస్, మన్మథరావు, తుకారాం, ప్రకాష్ గౌడ్, బీచుపల్లి, సాయిరాం, మహేందర్, శ్రావణ్, గాదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌క్లిక్ పారదర్శకం

(మొదటిపేజీ తరువాయి)

కథనం ఆధారంగా అమాయకులను అరెస్టు చేశారని విమర్శించారు. భారతదేశ చట్టం ప్రకారం దేశంలో విదేశీ పెట్టుబడులు పెట్టడం సురక్షితమేనా? అనే ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నమవుతోందని పేర్కొన్నారు.

బీహార్ తరహాలో కులగణన

జైపూర్ : బీహార్ తరహాలోనే రాజస్థాన్‌లో కూడా కులగణన చేపడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ప్రకటించారు. రాజస్థాన్‌లో ఈ సంవత్సరం చివరలో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గెహ్లాట్ చేసిన ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. జైపూర్‌లో శుక్రవారం రాష్ట్ర పీసీసీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కులగణనపై చర్చించారు. ఇందులో గెహ్లాట్‌తో పాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సుఖ్‌జిందర్ రణధావా, పీసీసీ అధ్యక్షుడు గోవింద్ సింగ్ దొతాస్రా తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం గెహ్లాట్ విలేకరులతో మాట్లాడుతూ కులగణనపై ప్రకటన చేశారు. కులగణన జరగాలని, దానిని బట్టి ఆయా కులాల భాగస్వామ్యాన్ని పెంచాలని పార్టీ అగ్రనేత రాహుల్ భావిస్తున్నారని చెప్పారు. పార్టీ నిర్ణయానికి అనుగుణంగానే రాష్ట్రంలో కులగణన జరపాలని నిర్ణయించామని తెలిపారు.

'దేశంలో అనేక కులాలు ఉన్నాయి. వివిధ మతాలకు చెందిన వారు జీవిస్తున్నారు. ఒక్కో కులం వారు ఒక్కో పని చేస్తుంటారు. ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారి కోసం ప్రణాళికలు రూపొందించుకోవచ్చు. అప్పుడు కులాల వారీగా పథకాలను తయారు చేసుకోవచ్చు' అని గెహ్లాట్ వివరించారు.

పిల్లలను అడ్డంపెట్టుకుని రాజకీయాలా?

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆయన బహిరంగ లేఖ రాశారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాల్లేవనీ, మధ్యాహ్న భోజన కార్మికులకు సక్రమంగా బిల్లులు చెల్లించడం లేదని విమర్శించారు. పెరిగిన ధరలకనుగుణంగా వంట నిర్వహణ ఖర్చులు చెల్లించడం లేదని తెలిపారు. గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయకపోవడంతో కట్టెల పొయ్యిలపైనే వంట చేస్తున్నారనీ, రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం అమలవుతున్న తీరు ఇదని పేర్కొన్నారు. సవాలక్ష సమస్యలతో మధ్యాహ్న భోజన పథకం అభాసు పాలవుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా సీఎం అల్పాహారమంటూ హడావుడి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో సమస్యలను పట్టించుకోకుండా చదువుకుంటున్న పిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసే స్థితికి దిగజారారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచడంతోపాటు పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశంతో చేపట్టిన మధ్యాహ్న భోజన పథకం ఈ ప్రభుత్వంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని తెలిపారు. మార్కెట్‌లో ధరలు భగ్గుమంటుంటే ప్రభుత్వం పెరిగిన ధరలకనుగుణంగా బడ్జెట్ పెంచాల్సి ఉండగా వాటిని సవరించడం లేదని పేర్కొన్నారు. మెనూలో మార్పులు చేయడం వల్ల వంట కార్మికులకు ఆర్థిక భారంతోపాటు పనిభారం పెంచుతోందని విమర్శించారు. చాలా పాఠశాలల్లో వంట గదులే సక్రమంగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నిర్మించినా ఇరుకుగా ఉండడం, శిథిలావస్థకు చేరడం వంటి కారణాలతో ఆరు బయట, చెట్ల కింద వంటలు కొనసాగుతున్నాయని వివరించారు. దీనివల్ల అక్కడక్కడ మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురైన సందర్భాలున్నాయని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలంటూ మధ్యాహ్న భోజన కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పెంచిన జీతాన్ని విడుదల చేయాలనీ, నూతన మెనూకు బడ్జెట్ పెంచాలనీ, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనీ, జీవోనెంబర్ ఎనిమిది ప్రకారం పెరిగిన వేతనాలను బకాయిలతో సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు, యూనిఫారాలివ్వాలనీ, నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సరిగ్గా అమలు చేయడం లేదనీ, సీఎం అల్పాహార పథకాన్ని ప్రచార ఆర్భాటానికి పాల్పడుతూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

బీజేపీ కూటమిని ఓడించడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, కచ్చితంగా ఈసారి కేంద్రంలో, రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో అనేక సమస్యల మీద ప్రజలు బయటికి వచ్చి ఉద్యమాల్లో పాల్గొంటున్నారని, ఈ ఉద్యమాల ప్రభావం కచ్చితంగా ఎన్నికల్లో ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయడానికి పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి సమస్య మీద రాజీలేని పోరాటం చేయాలని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, భూక్య వీరభద్రం, వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, సుదర్శన్‌రెడ్డి, కొమ్ము శ్రీను, గుడవర్తి నాగేశ్వరరావు, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, మండల కార్యదర్శులు ఎడవల్లి రమణారెడ్డి, బోడపట్ల సుదర్శన్, ఎండి గౌస్, బాపట్ల సత్యనారాయణ, అంజయ్య, నాయకులు పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, తమ్మినేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

23నే దసరా సెలవు

(మొదటిపేజీ తరువాయి)

సెలవును ప్రకటించింది. వాస్తవానికి దసరా పండుగ విషయంలో కొంత సందిగ్ధ పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలో తెలంగాణ విద్వత్ సభ ఈనెల 23న దసరా పండుగను నిర్వహించుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవును ఈనెల 24న కాకుండా 23కు మార్చింది. రాష్ట్రంలో ఈనెల 23, 24 తేదీల్లో దసరా పండుగ సందర్భంగా సాధారణ సెలవులుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దసరా పండుగ నేపథ్యంలో పాఠశాలలకు ఈనెల 13 నుంచి 25 వరకు 13 రోజులుపాటు విద్యాశాఖ సెలవులిచ్చింది. జూనియర్ కళాశాలలకు ఈనెల 19 నుంచి 25 వరకు ఏడు రోజులు సెలవులు ప్రకటించింది. ఈనెల 26 నుంచి పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో తరగతులు పున:ప్రారంభమవుతాయి.

తాండూర్ వార్

(మొదటిపేజీ తరువాయి)

పట్నంకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడంతో చల్లబడ్డారు. కానీ, పట్నంకు టికెట్ ఇవ్వకపోవడాన్ని పట్నం క్యాడర్ జీర్ణించుకోలేకపోతోంది. రాబోయే ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి గెలిస్తే మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని పార్టీ క్యాడర్ భావిస్తోంది. పట్నంకు భవిష్యత్‌లో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇక రాకపోవచ్చని అతని అనుచరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పట్నం అనుచరులు పైలెట్ రోహిత్‌రెడ్డికి వ్యతిరేకంగా గ్రూపు రాజకీయాలకు తెరలేపుతున్నారు. ఇది ముదిరితే బీఆర్ఎస్‌కు తాండూర్‌లో గడ్డుకాలం తప్పదు.

భయంతో బతుకుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

కోసం పాటుపడుతుంటే, వారికి వస్తున్న నిధులను బీజేపీ సర్కారు రద్దు చేసిందని విమర్శించారు. దీంతో 6622 సంస్థలు మూతపడ్డాయని తెలిపారు. ప్రజా స్వామ్యంపై బీజేపీ దాడి చేస్తోందన్నారు. ప్రజాస్వా మ్యం, స్వాతంత్ర్యం చెరువుల్లో నీళ్లలా ఇంకిపోతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యధికంగా క్రైస్తవులు, ముస్లింలు హింసించబడుతున్నారని తెలిపారు.పౌర హక్కులకు ప్రజాస్వామ్యం కవచ ంలాంటిందని, దాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చా రు. ఆదివాసీ, గిరిజనుల కోసం జీవితాన్ని అంకితం చేసిన స్టాన్ స్వామిని అరెస్టు చేసి జైల్లో పెట్టారనీ, కనీసం బెయిల్ కూడా ఇవ్వలేదన్నారు. చివరకు ఆయన జైల్లో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రుల్లో 79 మంది ఉంటే, అందులో ఒక్కరే క్రిస్టియన్ మంత్రి ఉన్నారని తెలిపారు. 34 మంది సుప్రీం కోర్టు జడ్జిల్లో క్రిస్టియన్ జడ్జి లేరని గుర్తు చేశారు. క్రిస్టియన్లు దేశ పౌరులేననీ, రాజ్యాంగబద్ధంగా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేయాలన్నారు. కానీ ప్రభుత్వాన్ని చూసి ప్రజలు భయపడే పరిస్థితి దేశంలో దాపురించిందని చెప్పారు. మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్రిస్టియన్ మైనార్టీల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. డిమాండ్లను అమలు చేయాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రంలో హంగ్ వస్తే కలవబోయేది బీజేపీ, బీఆర్ఎస్ అని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రే, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అనిల్ థామస్, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

నాలుగు రైళ్లు పొడిగింపు

- 9 నుంచి అమల్లోకి...

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ ప్రాంతంలో నాలుగు రైలు సర్వీసులను పొడిగిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈనెల 9న వీటిని కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి జెండాఊపి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆరోజు నుంచే ఈ పొడిగింపు సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. హడప్సర్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను కాజీపేట వరకు , జైపూర్ - కాచిగూడ ఎక్స్‌ప్రెస్‌ను కర్నూలు సిటీ వరకు , నాందేడ్ - తాండూరు ఎక్స్‌ప్రెస్‌ను రాయచూర్ వరకు, కరీంనగర్ - నిజామాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను బోధన్ వరకు పొడిగించినట్టు వివరించారు. ఈ రైళ్లలోని సేవలు పొడిగించిన ప్రాంతాల వరకు అన్నీ తరగతుల్లో బుకింగ్స్ ప్రారంభమైనట్టు తెలిపారు.

కాంగ్రెస్ డకౌట్..బీజేపీ రనౌట్..

(మొదటిపేజీ తరువాయి)

సమాలోచనలు చేస్తున్నారని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లా చెన్నూర్, హాజీపూర్ మండలాల్లో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో ఆయన మాట్లాడారు. సొంత రాష్ట్రంలోనే బీజేపీని గెలిపించుకోలేని నడ్డా ఆటలు ఇక్కడ సాగవన్నారు. డిపాజిట్లు దక్కించుకునే కమిటీ వేసుకుంటే కనీసం పరువైనా దక్కుతుందని విమర్శించారు. బీజేపీ చేరికల కమిటీ అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. రాష్ట్రంలో హంగ్ ఏర్పడదని బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ డకౌట్.. బీజేపీ రనౌట్ అవుతాయని.. బీఆర్ఎస్ మాత్రం సెంచరీ కొడుతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు దక్కవన్నారు. రేవంత్‌రెడ్డి మారని పార్టీ లేదని, అలాంటి వ్యక్తిని ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. వృద్ధాప్య పింఛన్ పెంచే ఆలోచనలో సీఎం కేసీఆర్ ఉన్నారని చెప్పారు. ప్రాణహిత, గోదావరి నదుల తీర ప్రాంతాల్లో కరకట్టలు నిర్మించి.. మునిగిపోయిన పంట పొలాలను రీసర్వే చేయించి రైతులకు నష్టపరిహారం అందించే ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. చెన్నూర్ అభివృద్ధి ఆగకూడదంటే మళ్లీ బాల్క సుమన్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

కామారెడ్డిలో కేసీఆర్ గెలుపు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో టీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తులో.. కామారెడ్డి నియోజకవర్గంలో ప్రచారానికి కేసీఆర్‌ను పిలిచారని గుర్తుచేశారు. తెలంగాణ ఎన్నికల కోసం మహారాష్ట్ర ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మెన్లు తెలంగాణ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేస్తున్న పథకాలు అమలు చేసే నాయకుడు వారి రాష్ట్రానికి కూడా కావాలని మహారాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

ఆసియా క్రీడల్లో టీమ్ ఇండియా సెంచరీ కొట్టింది. ఇంచియాన్‌లో 57, జకర్తాలో 70 పతకాలు సాధించిన భారత్.. ఇప్పుడు హాంగ్జౌలో ఏకంగా 100 మార్క్ దాటేసింది. అన్ని క్రీడాంశాల్లోనూ పతక పోటీలో నిలిచిన భారత్.. వంద మెడల్స్ టార్గెట్‌ను క్రీడల చివరి రోజు అందుకుంది. కబడ్డీ ఉమెన్స్, మెన్స్ జట్లు బంగారు ప్రదర్శనతో మెరువగా.. సాత్విక్, చిరాగ్ జోడీ గోల్డ్ మెడల్ కొట్టింది. క్రికెట్‌లో భారత్ చాంపియన్‌గా నిలిచి పసిడి ముద్దాడగా.. ఆర్చరీలో ఒకే ఈవెంట్‌లో గోల్డ్, సిల్వర్ లభించాయి. 2023 ఆసియా క్రీడలను భారత్ 107 పతకాలతో ముగించింది. 28 పసిడి, 38 రజతాలు, 41 కాంస్యాలతో పతకాల పట్టికలో భారత్ నాల్గో స్థానం సాధించింది.





పతక శతకం

- 107 మెడల్స్‌తో భారత్ సెంచరీ
- కబడ్డీ జట్ల బంగారు ప్రదర్శన
- సాత్విక్, చిరాగ్ సహా క్రికెట్‌లో స్వర్ణం

హాంగ్జౌ ఆసియా క్రీడలు 2023

నవతెలంగాణ-హాంగ్జౌ

కబడ్డీలో భారత్ బంగారు కూత. ఇటు అమ్మాయిలు, అటు అబ్బాయిలు పసిడి పతకాలతో అదరగొట్టారు. తొలుత అమ్మాయిల జట్టు 26-25తో చైనీస్ తైపీపై సాధికారిక విజయం నమోదు చేసింది. ఫైనల్లో చైనీస్ తైపీ నుంచి మనోళ్లకు గట్టి పోటీ ఎదురైంది. ప్రథమార్థంలో 14-9తో భారత్ ఐదు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. కానీ ద్వితీయార్థంలో చైనీస్ తైపీ గట్టిగా పుంజుకుంది. చైనీస్ తైపీ సెకండ్ హాఫ్‌లో 16 పాయింట్లు సాధించింది. ఇదే సమయంలో భారత్ విరామం అనంతరం 12 పాయింట్లు మాత్రమే సాధించింది. ఆఖర్లో ఉత్కంఠకు దారితీసినా.. ఒక్క పాయింట్ తేడాతో అమ్మాయిలు పసిడి పతకం సొంతం చేసుకున్నారు. చైనీస్ తైపీ సిల్వర్ మెడల్‌తో సరిపెట్టుకుంది. ఇక వివాదాస్పదంగా మారిన మెన్స్ కబడ్డీ ఫైనల్లో భారత్ 33-29తో ఇరాన్‌పై విజయం సాధించింది. మరో నిమిషంలో మ్యాచ్ ముగుస్తుందనగా..భారత్ నుంచి రైడర్ పవన్ షెరావత్ కూతకు వెళ్లాడు. చావోరేవో తేల్చుకోవాల్సిన రైడ్‌లో పవన్ షెరావత్..ఇరాన్ డిఫెండర్లను టచ్ చేయకుండానే సైడ్‌లైన్ వద్ద నియంత్రణ కోల్పోయాడు. దీంతో ఐదుగురు ఇరాన్ డిఫెండర్లు పవన్ షెరావత్‌ను కోర్టు ఆవలకు నెట్టేందుకు అతడికిపైకి దూసుకెళ్లారు. తొలుత ఫీల్డ్ అంపైర్ ఇరాన్‌కు ఓ పాయింట్ ప్రదానం చేశారు. కానీ భారత ఆటగాళ్ల అంపైర్లు, టీవీ అంపైర్‌తో వాగ్వివాదానికి దిగారు. దీంతో టీవీ రిఫరల్ అనంతరం కొత్త, పాత రూల్స్‌ను అనుసరించి భారత్‌కు నాలుగు పాయింట్లు అవార్డ్ చేశారు. అంపైర్ నిర్ణయం పట్ల ఇరాన్ ఆటగాళ్లు తీవ్ర నిరసన తెలిపారు. దీంతో వివాదం నడుమే టీమ్ ఇండియా కబడ్డీ పసిడి పతకం సొంతం చేసుకుంది. ప్రథమార్థంలో భారత్ 17-13తో మనోళ్ల ఆధిక్యంలో నిలువగా..విరామం అనంతరం మరో 17 పాయింట్లు సాధించారు. ద్వితీయార్థంలో ఇరాన్ 16 పాయింట్లు సొంతం చేసుకుంది. నువ్వా నేనా అన్నట్టుగా సాగిన కబడ్డీ ఫైనల్లో భారత్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. మహిళల, పురుషుల జట్లు బంగారు పతకాలు సాధించి..కబడ్డీలో పసిడి క్లీన్‌స్వీప్ చేశారు.

గురి తప్పని బాణం

ఆర్చరీలో భారత పతక వేట ఆటల చివరి రోజు సైతం కొనసాగించింది. తొలుత ఆల్ ఇండియన్ కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో పసిడి, రజతాలు సొంతమయ్యాయి. పసిడి పోరులో అభిషేక్ వర్మ, ప్రవీణ్ ఓజాస్‌లు ముందే భారత్‌కు పసిడి, రజత పతకాలు ఖాయం చేశారు. 149-147తో అభిషేక్ వర్మపై ప్రవీణ్ ఓజాస్ విజయం సాధించాడు. 30-30, 60-59, 90-87, 119-117, 149-147తో సహచర ఆర్చర్ అభిషేక్‌ను ప్రవీణ్ ఓడించాడు. పసిడి పతకం ప్రవీణ్ ఓజాస్ సొంతమవగా.. అభిషేక్ వర్మ రజత పతకం కైవసం చేసుకున్నాడు. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో సైతం భారత్‌కు రెండు పతకాలు లభించాయి. తెలుగు తేజం వెన్నం జ్యోతి సురేఖ పసిడి పతకంతో మెరిసింది. పసిడి పోరులో జ్యోతి సురేఖ 149-145తో దక్షిణ కొరియా ఆర్చర్‌ను ఓడించింది. 29-30, 59-58, 89-87, 119-116, 149-145తో జ్యోతి సురేఖ గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. కాంస్య పతక పోరులో అదితి స్వామి గోపీచంద్ 146-140తో ఇండోనేషియా ఆర్చర్‌పై విజయం సాధించింది. బ్రాంజ్ మెడల్ సొంతం చేసుకుంది. రికర్వ్ విభాగంలో మెన్స్, ఉమెన్స్ సహా మిక్స్‌డ్ జట్లు సైతం బంగారు పతకాలు సాధించిన సంగతి తెలిసిందే.

చెస్‌లో సిల్వర్ షో

చదరంగంలో భారత్ సత్తా చాటింది. బంగారు పతకాలు ఆశించిన భారత చెస్ గ్రాండ్‌మాస్టర్లకు రజత పతకాలు దక్కాయి. మహిళల జట్టు చివరి రౌండ్లో నాలుగు విజయాలు నమోదు చేసి భారత్ సిల్వర్ మెడల్‌తో మెరిసింది. దక్షిణ కొరియాపై భారత్ 4-0తో గెలుపొందింది. భారత మహిళల జట్టు తరఫున ద్రోణవల్లి హారిక, రమేశ్ బాబు వి, అగర్వాల్ వి, భాస్కర్ ఎస్ఎస్‌లు రాణించారు. చైనా బంగారం, కజకిస్థాన్ రజతం సొంతం చేసుకున్నాయి. పురుషుల జట్టు విభాగంలోనూ భారత్‌కు సిల్వర్ మెడల్ లభించింది. చివరి రౌండ్‌లో ఫిలిప్పిన్స్‌పై 3.5-0.5తో భారత్ గెలిచింది. భారత గ్రాండ్‌మాస్టర్లు పి రమేశ్ బాబు, విఎస్ గుజరాతీ, ఎకె ఎరిగైసి, పి హరికృష్ణలు రాణించారు.

సాత్విక్, చిరాగ్ 'గోల్డ్'

భారత బ్యాడ్మింటన్ డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు చరిత్ర సృష్టించారు. పురుషుల డబుల్స్‌లో విభాగంలో భారత్‌కు తొలిసారి ఆసియా పసిడి పతకం అందించారు. భారత బ్యాడ్మింటన్‌లో ఎన్నో చారిత్రక విజయాలు సాధించిన సాత్విక్, చిరాగ్‌లు.. ఇప్పుడు ఆసియా క్రీడల్లో బంగారు పతకం సొంతం చేసుకున్నారు. మెన్స్ డబుల్స్‌లో దక్షిణ కొరియా జోడీపై మనోళ్లు 2-0తో అదరగొట్టారు. 21-18, 21-16తో సాత్విక్, చిరాగ్‌లు ఏకపక్ష విజయం నమోదు చేశారు. తొలి గేమ్‌ను 29 నిమిషాల్లో ముగించిన సాత్విక్, చిరాగ్‌లు.. రెండో గేమ్‌ను 27 నిమిషాల్లోనే గెల్చుకున్నారు. పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్ ప్రణయ్ కాంస్య పతకంతో మెరువగా.. మెన్స్ డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్‌లు ఏకంగా పసిడి చరిత్ర సృష్టించారు.

దీపక్ రజత పట్టు

రెజ్లింగ్‌లో భారత్‌కు మరో మెడల్ లభించింది. పురుషుల 86 కేజీల ఫ్రీస్టయిల్ విభాగం ఫైనల్స్‌కు చేరుకున్న దీపక్ పూనియా.. పసిడి పోరులో అంచనాలను అందుకోలేదు. ఇరాన్ రెజ్లర్ హసన్ 10-0తో దీపక్ పూనియాపై గెలుపొందాడు. పసిడి పట్టులో దీపక్ పూనియా స్కోరు చేయలేకపోయాడు. అయినా, ఫైనల్లో పోరాట పటిమతో దీపక్ పూనియా సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు.

క్రికెట్‌లో పసిడి

క్రికెట్‌లో టీమ్ ఇండియా పసిడి క్లీన్‌స్వీప్ చేసింది. మహిళల జట్టు ఇప్పటికే బంగారం సాధించగా, ఇప్పుడు పురుషుల జట్టు సైతం గోల్డ్ గెల్చుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో తొలుత అఫ్ఘనిస్థాన్ బ్యాటింగ్ చేసింది. 18.2 ఓవర్లలో 5 వికెట్లకు 115 పరుగులు చేసింది. అఫ్గాన్ బ్యాటర్లలో షాహిదుల్లా (49 నాటౌట్, 43 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), గుల్బాదిన్ నయిబ్ (27 నాటౌట్, 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించారు. అఫ్గనిస్థాన్ ఇన్నింగ్స్ 18.2 ఓవర్ల సమయంలో వర్షం అంతరాయం కలిగించింది. నిలకడగా వర్షం కురవటంతో మళ్లీ మ్యాచ్ పున ప్రారంభం కాలేదు. టాప్ సీడ్‌గా ఆసియా క్రీడలకు వచ్చిన భారత్.. మెరుగైన సీడింగ్‌తో పసిడి పతకం సొంతం చేసుకుంది. అఫ్గనిస్థాన్‌కు సిల్వర్ మెడల్ దక్కింది.

సఫారీ పరుగుల సవారీ

డికాక్, మార్క్‌రామ్, డుసెన్ శతకాలు



న్యూఢిల్లీ : దక్షిణాఫ్రికా ప్రపంచకప్ రికార్డులను తిరగరాసింది. డికాక్ (100), డుసెన్ (108), మార్క్‌రామ్ (106) శతకాలతో చెలరేగటంతో శ్రీలంకతో మ్యాచ్‌లో సఫారీలు ఏకంగా 428 పరుగులు చేశారు. ఐసీసీ ప్రపంచకప్ చరిత్రలో ఇదే ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరు. ప్రపంచకప్‌లో ఓ ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు నమోదు కావటం సైతం ఇదే ప్రథమం. టాస్ నెగ్గిన శ్రీలంక తొలుత బౌలింగ్ ఎంచుకుంది. కెప్టెన్ బవుమా (8) నిరాశపరిచినా.. డికాక్, డుసెన్‌లు రెండో వికెట్‌కు 204 పరుగులు జోడించారు. డికాక్, డుసెన్ శతక జోరుకు మార్క్‌రామ్ సైతం జత కట్టడంతో శ్రీలంక బౌలర్లు తెల్లబోయారు. డికాక్ 83 బంతుల్లో, డుసెన్ 103 బంతుల్లో సెంచరీలు కొట్టగా.. మార్క్‌రామ్ ఏకంగా 34 బంతుల్లో శతక్కొట్టాడు. క్లాసెన్ (32), మిల్లర్ (39 నాటౌట్)లు రాణించారు. 50 ఓవర్లలో 5 వికెట్లకు దక్షిణాఫ్రికా 428 పరుగులు చేసి రికార్డులు బద్దలుకొట్టింది.

బంగ్లాదేశ్ గెలుపు

ధర్మశాల : ఐసీసీ ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ బోణీ కొట్టింది. ధర్మశాలలో శనివారం అఫ్గనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గనిస్థాన్ 37.2 ఓవర్లలో 156 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా స్పిన్నర్ మెహిది హసన్ (3/25), షకిబ్ (3/30) మాయ చేశారు. స్వల్ప లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 4 వికెట్లు కోల్పోయి 34.4 ఓవర్లలోనే ఛేదించింది. మెహిది హసన్ (57) ఆల్‌రౌండర్ షోతో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా.. నజ్ముల్ (59 నాటౌట్)అజేయ అర్ధ సెంచరీతో మెరిశాడు.

ఇక మన వేట

- భారత్, ఆస్ట్రేలియా పోరు నేడు
- మధ్యాహ్నం 2 నుంచి

నవతెలంగాణ-చెన్నై



సొంతగడ్డపై ఆడుతున్న అనుకూలత. వంద కోట్ల అభిమానుల అంచనాలు, ఆశలు మోస్తూ ఓ జట్టు. ప్రపంచకప్‌లు సరదాగా సొంతం చేసుకునే జట్టు మరోవైపు. ఐసీసీ 2023 ప్రపంచకప్‌లో ఆతిథ్య భారత్, ఆస్ట్రేలియాలు నేడు తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. టైటిల్ రేసులో నిలిచిన రెండు అగ్రజట్లు తమ తొలి మ్యాచుల్లో ఢీకొడుతుండగా.. ఇరు జట్ల శిబిరాలకు ఇది కఠిన పరీక్షగా మారింది. ఆస్ట్రేలియా, భారత్ పోరు చెపాక్‌లో నేడు మధ్యాహ్నం 2 గంటలకు ఆరంభం.

గిల్ ఆడేనా?!

ఈ ఏడాది వన్డేల్లో సూపర్ ఫామ్‌లో ఉన్న బ్యాటర్ శుభ్‌మన్ గిల్. గత 4 వన్డేల్లో గిల్ ఏకంగా రెండు సెంచరీలు, ఓ అర్థ సెంచరీ నమోదు చేశాడు. ఇటీవల ఆసీస్‌తో సిరీస్‌లో గిల్ శతక మోత మోగించాడు. ఇప్పుడు డెంగీ జ్వరంతో బాధపడుతున్న గిల్.. నేడు మ్యాచ్‌కు అందుబాటులో ఉండేది అనుమానంగా మారింది. గిల్ లేకుంటే.. అతడి స్థానంలో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా రానున్నాడు. కిషన్ సైతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఓపెనర్‌గా, మిడిల్ ఆర్డర్‌లో విలువైన పరుగులు జోడించిన అనుభవం అతడి సొంతం. ఆసీస్‌తో మ్యాచ్‌లో రవిచంద్రన్ అశ్విన్, హార్దిక్ పాండ్య కీలకం కానున్నాడు. స్పిన్ అనుకూలిత చెపాక్‌పై అశ్విన్‌కు తిరుగులేని రికార్డుంది. జట్టుకు బ్యాట్‌తో, బంతితో హార్దిక్ సమతూకం తీసుకొస్తాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్నారు. సొంతగడ్డపై మళ్లీ ప్రపంచకప్ సాధించాలనే సంకల్పం డ్రెస్సింగ్‌రూమ్‌లో కనిపిస్తుంది. బుమ్రా, సిరాజ్ పేస్‌తో.. కుల్దీప్, జడేజా, అశ్విన్ స్పిన్‌తో ఆసీస్‌ను మాయ చేసేందుకు సిద్ధమవుతున్నారు.

కాస్త కంగారు!

ఆస్ట్రేలియా అనగానే ఎప్పుడూ బలమైన జట్టే. కానీ 1999, 2003, 2007, 2015 ప్రపంచకప్‌లు సాధించిన జట్టు తరహా ఆసీస్ కాదు ఇది. కమిన్స్ సేన పరిపూర్ణ జట్టు కాదు, ప్రతి విభాగంలోనూ బలహీనతలు ఉన్నాయి. కానీ ఐసీసీ ఈవెంట్లలో ఆసీస్‌ను ఎప్పుడూ తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. లోపాలు ఉన్నప్పటికీ సెమీస్ ఫేవరేట్‌గా బరిలో నిలిచిన ఆస్ట్రేలియా.. నేడు ఆతిథ్య భారత్‌ను ఎదుర్కొనుంది. స్పిన్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్‌పై కంగారూలు ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. మిడిల్ ఓవర్లలో ఇటు బంతితో, అటు బ్యాట్‌తో మాక్స్‌వెల్ ప్రదర్శన ఆసీస్‌కు కీలకం. డెవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్ స్టీవ్ స్మిత్, కామెరూన్ గ్రీన్‌లు ఫామ్‌లో ఉన్నారు. మిడిల్ ఓవర్లలో స్మిత్, లబుషేన్ స్ట్రయిక్‌రొటేషన్‌పై ఇంకా అనుమానాలు ఉన్నాయి. మిచెల్ స్టార్క్, జోశ్ హాజిల్‌వుడ్‌తో కలిసి కమిన్స్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. మాక్స్‌వెల్ తోడుగా జంపా మాయజాలం చేయనున్నాడు.

చెపాక్ స్టేడియం స్పిన్‌కు అనుకూలం. ఇక్కడ 300 పరుగులు చేసినా.. గెలుపుపై ధీమాగా ఉండొచ్చు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. చెపాక్ ఎనిమిదో ప్రపంచకప్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంది.

నవచిత్రం



క్యాథలిన్ గౌడ, శివ కంఠమనేని, బాబీ, మల్లి

ఒక ఊరిలో జరిగే కథ

శివ కంఠమనేని హీరోగా నటిస్తోన్న హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామా చిత్రం 'మధురపూడి గ్రామం అనే నేను'. కళ్యాణ్ రామ్ 'కత్తి' ఫేమ్ మల్లి దర్శకత్వం వహించారు. క్యాథలిన్ గౌడ హీరోయిన్‌గా నటించగా, మణిశర్మ సంగీతం సమకూర్చారు.

ముప్పా వెంకయ్య చౌదరి సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఈనెల 13న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను డైరెక్టర్ బాబీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ థియేట్రికల్ ట్రైలర్ చాలా బావుంది. దర్శకుడు మల్లి నాకు బాగా కావాల్సిన వ్యక్తి. నా సొంత మనిషి. నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో ఒకే బైక్ మీద తిరిగేవాళ్లం. అప్పట్లో నాకు మోరల్ సపోర్ట్‌గా ఉండేవారు. అప్పుడప్పుడు ఫైనాన్షియల్ సపోర్ట్ కూడా చేసేవారు. నా కెరీర్‌లో ఫస్ట్ కథ ఇచ్చిన శ్రీహరి 'భద్రాద్రి' సినిమాకు మల్లినే దర్శకులు. అప్పటి నుండి ఇప్పటి దాకా మా రిలేషన్ అలాగే ఉంది. చాలా రోజుల తర్వాత ఒక మంచి సినిమా చేశారు. ట్రైలర్‌తోపాటు సినిమా కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఒకే ఊరిలో జరిగే కథ. రా అండ్ రస్టిక్‌గా ఉంటూనే ఎమోషన్స్‌తో నిండి ఉంది. మరో గొప్ప విషయం ఏంటంటే మణిశర్మ సంగీతం అందించడం. గౌతమ్ రాజు ఎడిటర్‌గా చేయటం మరో విశేషం. ట్రైలర్లో హీరో శివ కంఠమనేని చాలా బాగా యాక్ట్ చేశారు. ఆయన ఆ క్యారెక్టర్‌కి పర్‌ఫెక్ట్ యాప్ట్ అనిపించారు. అలాగే హీరోయిన్ క్యాథలిన్ గౌడ, మిగతా ఆర్టిస్టులు చక్కగా చేశారు' అని తెలిపారు.

యూనిక్ ఎంటర్‌టైనర్



మీనాక్షి, సూర్య తేజ ఏలే

'దొరసాని' ఫేమ్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో సూర్య తేజ ఏలే హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'భరతనాట్యం'. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. శనివారం మేకర్స్ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా హీరో సూర్య తేజ ఏలే మాట్లాడుతూ,'ఇందులో పాత్రలన్నీ అదిరిపోతాయి. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. నా మొదటి సినిమాకి వివేక్ సాగర్ మ్యూజిక్ ఇవ్వడం ఆనందంగా ఉంది. ఆర్ఆర్ అద్భుతంగా ఉంది. టెక్నీషియన్స్, నటీనటులు అందరూ చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్‌తోనే సినిమా ఇంత అద్భుతంగా వచ్చింది' అని అన్నారు.

"దొరసాని' సినిమా నాకు దర్శకుడిగా చాలా మంచి పేరు తీసుకొచ్చింది. దాని తర్వాత 'భరతనాట్యం'లాంటి యూనిక్ ఎంటర్‌టైనర్‌తో రావడం ఆనందంగా ఉంది. ఇది రెగ్యులర్ సినిమా కాదు. క్రైమ్ కామెడీ జోనర్‌లో చాలా కొత్త ఎలిమెంట్‌తో, ఇప్పటివరకూ తెలుగు ప్రేక్షకులు చూడని సరికొత్త ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది' అని దర్శకుడు కేవీఆర్ మహేంద్ర చెప్పారు. నిర్మాత పాయల్ మాట్లాడుతూ,'ఈ సినిమా మా వారి కల. ఈ సినిమాతో పరిశ్రమలోకి అడుగుపెడుతున్నాం. ఈ సినిమా ప్రయాణం అద్భుతంగా జరిగింది. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రంలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు' అని తెలిపారు. ధని ఏలే మాట్లాడుతూ,'మా అబ్బాయికి ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు, టీం అందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

ఏమయ్యిందో ఏమిటో...?



అజ్మల్ అమీర్, పాయల్ రాజ్‌పుత్

అజయ్ భూపతి దర్శకత్వంలో వస్తున్న సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్‌పుత్ ఓ ప్రధాన పాత్రలో నటించారు. 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ మరో ప్రధాన పాత్రధారి. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నవంబర్ 17న ఈ సినిమా విడుదల కానుంది.

ఈ చిత్రాన్ని ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ.ఎం నిర్మిస్తున్నారు. శనివారం మేకర్స్ 'ఏమయ్యిందో ఏమిటో...' పాటను విడుదల చేశారు. పాన్ ఇండియా హిట్ 'కాంతార', తెలుగులో 'విరూపాక్ష' సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న బి. అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు. ఆయన ఇచ్చిన బాణీకి చైతన్య ప్రసాద్ సాహిత్యం అందించగా, హర్షిక ఆలపించారు.

నిర్మాతలు స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎం మాట్లాడుతూ, 'అజయ్ భూపతి తెరకెక్కించే పాటలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ఈ పాట కూడా కథలో భాగంగా, కీలక సందర్భంలో వస్తుంది. పాయల్ నేపథ్యానికి, ఈ పాటకు చాలా సంబంధం ఉంటుంది. తొలి పాటకు మంచి స్పందన లభించింది. ఈ సాంగ్ కూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు వచ్చాయి. త్వరలో ట్రైలర్ విడుదల తేదీ వెల్లడిస్తాం. నవంబర్ 17న భారీ ఎత్తున సినిమా విడుదల చేస్తాం' అని అన్నారు.

సైలెంట్ కాదు.. వైలెంట్ ఆర్టిస్ట్



సంతోష్ కల్వచెర్ల, క్రిషిక పటేల్

సంతోష్ కల్వచెర్ల, క్రిషిక పటేల్ హీరో, హీరోయిన్లుగా ఎస్‌జెకె ప్రొడక్షన్స్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్న సినిమా 'ఆర్టిస్ట్'. రతన్ రిషి దర్శకుడు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమా త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ఫస్ట్ గ్లింప్స్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. డైరెక్టర్ రతన్ రిషి మాట్లాడుతూ, 'ప్రతి ఒక్కరిలో కళ ఉంటుంది. అది టైమ్ వచ్చినప్పుడు బయటపడుతుంది. అందరి ఆర్టిస్టుల్లాగే నేనొక ఆర్టిస్టును పరిచయం చేశాను. అయితే అతను వైలెంట్‌గా ఉంటాడు. మా సినిమా గ్లింప్స్ చూస్తే ఇది థ్రిల్లర్ అనుకుంటారు గానీ ఇందులో లవ్, ఎమోషన్, కామెడీ వంటి అన్ని షేడ్స్ ఉంటాయి. డార్క్ కామెడీలా సీన్స్ ఉంటాయి' అని తెలిపారు. 'ప్రొడ్యూసర్‌గా ఇది నా సెకండ్ మూవీ. ఫస్ట్ 'నువ్వు తోపురా' అనే మూవీ చేశాను. గీతా ఆర్ట్స్ ద్వారా ఆ సినిమాను యూఎస్‌లో కూడా రిలీజ్ చేశాం. ఈ మూవీ గురించి యాక్టర్ ప్రభాకర్ నాతో చెప్పారు. సినిమా మంచి కాన్సెప్ట్ అని అన్నారు. అలా మరికొందరు నాకు ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పారు. దాంతో కథ కూడ వినకుండా మూవీ ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చా. సెట్‌లో డైరెక్టర్ వర్కింగ్ స్టైల్ చూశాక..ఇతను గ్యారెంటీగా పెద్ద డైరెక్టర్ అవుతాడని అనిపించింది. ఈ సినిమాతో ఒక మంచి హీరోని ఇండస్ట్రీకి ఇవ్వబోతున్నాం' అని ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ కొమ్ము చెప్పారు.

అదే టైగర్.. ప్రత్యేకత

రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్స్. ఈనెల 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన గాయత్రి భరద్వాజ్ మీడియాతో ఈ సినిమా విశేషాలను షేర్ చేసుకున్నారు.

'2018లో మిస్ యునైటెడ్ కాంటినెంట్స్ టైటిల్ గెలిచాను. 'దిన్డొర' పాటు మరో రెండు వెబ్ సిరీస్‌లు చేశాను. ఒకరోజు దర్శకుడు వంశీ నుంచి కాల్ వచ్చింది. నా పాత్ర గురించి చెప్పినప్పుడు కన్నీళ్లు వచ్చేశాయి. చాలా ఎమోషనల్‌గా ఉండే పోర్షన్ కూడా ఉంది. కథలో చాలా ఎత్తుపల్లాలు ఉంటాయి. రవితేజ ప్రాజెక్ట్‌లో భాగం కావడం చాలా ఆనందంగా అనిపించింది. ఇందులో నా పాత్ర పేరు మణి. విలేజ్ క్యారెక్టర్‌లో టామ్ బాయ్‌గా కనిపిస్తా. నా పాత్ర చాలా రా, రస్టిక్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉంటుంది. 70-80లో జరిగే కథ ఇది. రవితేజ సెట్స్‌లో చాలా హిలేరియస్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉంటారు. ఆయన కామిక్ టైమింగ్ అద్భుతం. దొంగలు గురించి ఎవరూ పెద్దగా మాట్లాడుకోరు. అయితే టైగర్ నాగేశ్వరరావు గురించి దేశం అంతా మాట్లాడుతుంది. అదే ఆయన ప్రత్యేకత. ఆయన ఢిల్లీతో పాటు అనేక నగరాల్లో దొంగతనాలు చేశారు. ఇందులో ఇందిరాగాంధీ ఎపిసోడ్ కూడా ఉంది. అది ఏమిటనేది సినిమా చూసినప్పుడు తెలుస్తుంది. ఈ కథ కోసం దర్శకుడు దాదాపు మూడేళ్ళు పాటు రీసెర్చ్ చేశారు. ఇందులో ఎవరూ ఊహించిన హై ఎనర్జీ, యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి' అని తెలిపారు.



గాయత్రి భరద్వాజ్

ప్రేక్షకుల్ని థ్రిల్ చేస్తోంది



మదనపల్లెలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం 'ది గ్రేట్ ఇండియన్ సూసైడ్'.

ఈనెల 6 నుంచి ఆహాలో ప్రసారం ప్రారంభమైంది. ఈ సినిమాకు విప్లవ్ కోనేటి దర్శకత్వం వహించారు. హెబ్బా పటేల్ ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో నరేష్ వీకే, పవిత్రా లోకేశ్, జయప్రకాశ్ కీలక పాత్రలు పోషించారు.

'ఆహా'లో ఈ సినిమా స్ట్రీమింగ్ స్టార్ట్ అయిన సందర్భంగా దర్శకుడు విప్లవ్ కోనేటి మాట్లాడుతూ, 'సినిమాకి మంచి స్పందన లభిస్తోంది.

ఈ సందర్భంగా సినిమాకు పనిచేసిన టెక్నీషియన్స్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నరేష్ తక్కువ సీన్స్ చేసినా అది సినిమా సక్సెస్‌పై ఎక్కువ ఇంపాక్ట్ చూపించింది. ఈ సినిమాలో పవిత్ర లోకేష్ క్యారెక్టర్ చూస్తే బయట ఇలాంటి లేడీస్ ఉంటారా అనిపిస్తుంది. మీరొక డిఫరెంట్ హెబ్బాను చూస్తారని నేను ఏదైతే చెప్పానో అది ప్రేక్షకుల విశేష ఆదరణతో నిజమైనందుకు ఆనందంగా ఉంది' అని తెలిపారు.

'ఓ డిఫరెంట్ కాన్సెప్ట్ ఇది. నా పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమాలను ఎంకరేజ్ చేస్తున్న ప్రేక్షకులకు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు' అని హీరోయిన్ హెబ్బా పటేల్ అన్నారు. హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ, 'ఇదొక ప్రత్యేకమైన జోనర్ సినిమా. ప్రేక్షకులు బాగా థ్రిల్ ఫీలవుతున్నారు' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ప్యాడి ఫిల్లింగ్ మిషన్‌పై రాజన్న సిరిసిల్ల విద్యార్థి పేటెంట్

కృషి, పట్టుదల ఉంటే చాలు వయసుతో సంబంధం ఏముంది.. సరికొత్త ఆవిష్కరణలు సృష్టించవచ్చు అని ఒక బాలుడు నిరూపించాడు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి తన ఆవిష్కరణకు పేటెంట్ పొందాడు. మరిపెల్లి అభిషేక్ అనే బాలుడు తన తండ్రి లక్ష్మీరాజం పేరు మీద తయారు చేసిన వరి నింపే యంత్రానికి పేటెంట్ హక్కు పొందాడు. రాజన్న సిరిజిల్లా జిల్లాకు చెందిన హనుమాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అభిషేక్ ఐకేపీ కేంద్రాల్లో గన్నీ సంచుల్లో వడ్లు నింపేందుకు తన తండ్రి పడుతున్న ఇబ్బందులను చూసి ధాన్యం నింపే యంత్రాన్ని తయారు చేశాడు. 2019లో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్‌లో మొదటి బహుమతిని గెలుచుకుంది ఈ యంత్రం. వరంగల్‌లోని మడికొండలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌లో మెరిట్ పాయింట్లు సాధించి జాతీయ స్థాయి ఈవెంట్‌కు ప్రమోషన్ పొందింది.



వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేటకు చెందిన విద్యార్థి మరిపల్లి అభిషేక్ రూపొందించిన ప్యాడి ఫిల్లింగ్ మిషన్ కేంద్ర ప్రభుత్వం పేటెంట్ హక్కు జారీ చేసింది. హన్మాజీపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2019లో 8వ తరగతి చదివే సమయంలో అభిషేక్ ధాన్యాన్ని సంచులలో సులభంగా నింపే యంత్రాన్ని తయారు చేశారు.

రాజవ్వ, లక్ష్మీరాజం రాజన్న సిరిసిల్ల జిల్లా హనుమాజీపేట్ గ్రామంలోని వడ్లకల్లంలో కూలీలు. గోనె సంచులలో వడ్లు నింపడమే వారి పని. వారే కాదు ఎంతో మంది ఆ పని చేస్తున్నారు. గన్నీ సంచులలో ధాన్యం నింపడానికి కనీసం ముగ్గురు వ్యక్తులు కలిసి గంటల సమయం పడుతుంది. ఇది దుర్భరమైన పని, కానీ రాజవ్వ వంటి కార్మికులకు పట్టుదల తప్ప వేరే మార్గం లేదు. ఎనిమిదో తరగతి చదువుతున్న వారి కుమారుడు మర్రిపెల్లి అభిషేక్ తల్లిదండ్రులు కష్టం చూస్తూ పెరిగాడు. ఆరు నెలల క్రితం తండ్రి ఉపాధి కోసం దుబాయ్ వెళ్లాడు. తన తల్లిదండ్రుల వంటి హమాలీలకు (కార్మికులకు) గోనె సంచులను వేగంగా, తక్కువ శ్రమతో నింపడంలో సహాయపడే యంత్రాన్ని తయారు చేయాలని అతనికి ఆలోచన. 13 ఏండ్ల చిరుప్రాయం లోనే తన మదిలో మొలకెత్తిన ఆలోచనకు రూపం ఇచ్చే ప్రయత్నం మొదలుపెట్టాడు. వర్కింగ్ మోడల్ను రూపొందించడానికి అతనికి మార్గదర్శకత్వం అవసరం. అక్కడే జెడ్పి పాఠశాలలో ఉపాధ్యాయుడు వెంకటేశం ఈ యువ ఆవిష్కర్తకు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.

కొన్ని ట్రయల్స్, ఎర్రర్ల తర్వాత, అభిషేక్ మాన్యువల్ లేబర్ని తగ్గించి, తద్వారా కూలీల పనిని సులభతరం చేసే వరిని నింపే పరికరాన్ని రూపొందించాడు. రెండు చక్రాలు, ఇనుప షీట్, ఇనుప పైపు కడ్డీలు, తూకం వేసే యంత్రం రూ. 5000-7000 మధ్య ఖరీదు చేసే యంత్రాన్ని రూపొందించాడు. మెటల్తో తయారు చేసిన వరి నింపే యంత్రానికి ఒక వైపు ఓపెనింగ్ ఉంటుంది. ఒక లివర్కు అనుసంధానించబడిన ఇన్లెట్ ప్రాంతం దానిలో వరిని సేకరించడానికి అనుమతిస్తుంది. గింజలు ఇతర వైపునకు జారిపోయేలా లివర్ పూర్తిగా వంగి ఉంటుంది. నింపడానికి ఇక్కడ ఒక గోనె సంచి జతచేయబడింది. ఒక గోనె సంచిలో సాధారణంగా దాదాపు 42 కిలోల వరిధాన్యం ఉంటుంది. దానిని నింపడానికి ఎంత శ్రమ పడుతుందో ఊహించవచ్చు. అభిషేక్ 2019 ఇన్స్పైర్ ఎగ్జిబిషన్‌లో 8వ తరగతి విద్యార్థిగా ఉన్నప్పుడు ఈ యంత్రాన్ని రూపొందించారు. వరంగల్లోని మడికొండలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌లో జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని, మెరిట్ అవార్డుతో గుర్తింపు పొందాడు. IIT-ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ (NLISE)లో పాల్గొనే అవకాశం వచ్చినప్పుడు, జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అభిషేక్, తన తల్లి కష్టాలను తగ్గించేందుకు తాను రూపొందించిన యంత్రంతో పాల్గొనాలని నిర్ణయించుకున్నాడు. NLISEలో తృతీయ స్థానంలో నిలిచాడు. రూ.10 వేల నగదు బహుమతితో పాటు ల్యాప్‌టాప్‌ను అందుకున్నాడు. వైజ్ఞానిక ప్రదర్శన అనంతరం తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ కమిషనర్ సబర్వాల్ అభిషేక్ ను కలిశారు. యువ విద్యార్థి తయారు చేసిన యంత్రం ఐపీఎస్ అధికారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఆయన దానిని మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయంతో ప్రోత్సహించారు.

అభిషేక్ తరపున పేటెంట్ పొందే ప్రక్రియను ప్రారంభించాలని కమిషనర్ సంబంధిత అధికారులను కోరారు. పరికరానికి వరి అభిషేకం అనే పేరును కూడా సూచించాడు. ఐపీఎస్ అధికారి సబర్వాల్ ఏప్రిల్లో కొన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో నమూనాను పరీక్షించాలని యోచిస్తున్నారు. ప్రయోగం విజయవంతమైతే, రాష్ట్రం ఈ యంత్రాన్ని కొనుగోలు చేసి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 4000 కేంద్రాల్లో ఉపయోగిస్తుంది.

పేటెంట్ హక్కును జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం జిల్లాలో ఓ విద్యార్థికి దక్కిన మొట్ట మొదటి పేటెంట్ ప్యాడి ఫిల్లింగ్ మిషన్‌కే జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు.

వ్యవసాయాన్ని ఆర్థికంగా ఆదుకునే రాష్ట్రం తెలంగాణ. అందువల్ల, సాధారణ ఆవిష్కరణలు కూడా హమాలీలకు ఆశీర్వాదంగా వస్తాయి. వరి, మొక్కజొన్న రాష్ట్రంలోని ప్రధాన పంటలు మరియు పొలాల్లో పనిచేసే రైతులు లేదా తృతీయ రంగంలో పనిచేసే కూలీలు అయినా, వరి అభిషేకం వంటి ఆవిష్కరణలు కార్మిక ఉత్పాదకతను మెరుగుపరుస్తాయి.

హన్మాజీపేట జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థి అభిషేక్ మర్రిపెల్లి ప్రాసెస్ చేసిన ధాన్యాన్ని సంచుల్లో నింపి సీల్ చేసే యంత్రం రూపకల్పనకు పేటెంట్ హక్కులు పొందారు. అతని తండ్రి లక్ష్మీరాజం పేరు మీద పేటెంట్ హక్కులను మంజూరు చేయడం ద్వారా ప్రభుత్వం ఈ ఆవిష్కరణను గుర్తించింది.

ప్రస్తుతం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

ఇందిరా క్రాంతి పథం (ఐకెపి) కేంద్రాలలో ధాన్యాలను మాన్యువల్ గా సంచుల్లో నింపే తన తండ్రి, ఇతరుల పనిని గమనించడం ద్వారా వరి నింపే యంత్రాన్ని రూపొందించడంలో అభిషేక్ ప్రేరణ పొందాడు. అతను తన ఆవిష్కరణ ద్వారా ఈ ప్రక్రియను సరళీకృతం చేయడానికి ప్రయత్నించాడు. ఈ విజయం తర్వాత, అభిషేక్ NIT వరంగల్లో రోబోటిక్స్ లో నెల రోజుల శిక్షణా కార్యక్రమాన్ని కొనసాగించాడు. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఎగ్జిబిషన్ నుంచి అవార్డు గెలుచుకున్న ఇతర విద్యార్థులతో కలిసి రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతిని కలిసే అవకాశాన్ని కూడా పొందాడు. అదనంగా, అభిషేక్ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (NIF) సహాయంతో జపాన్లోని సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్కు ఎంపికయ్యాడు.

ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐడిఓసిలో అభిషేక్ , గైడ్ టీచర్ వెంకటేష్, ప్రధాన ఉపాధ్యాయులను అభినందించారు.

ఇప్పటికే ఈ ఆవిష్కరణకు పలు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు వచ్చాయి. ఈ యంత్రానికి అభిషేక్ తండ్రి లక్ష్మీరాజం పేరుపై పేటెంట్ హక్కులు కల్పిస్తూ ఇటీవల భారత ప్రభుత్వం పేటెంట్ హక్కు జారీ చేయడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న అభిషేక్ జపాన్ లో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక అయ్యారు. **- జోష్ టీం**






పేక ముక్కలతో కోటలు కట్టి గిన్నిస్ రికార్డు కొట్టాడు

సోషల్ మీడియా వచ్చినప్పటి నుంచి ఎన్నో వింతలూ, విచిత్రాలకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. సాంగ్స్, డ్యాన్స్, సాహసకృత్యాలు, వినూత్న ప్రయోగాలు చేస్తూ తమ ప్రతిభను చాటుకుంటూ వీడియోలు అప్ లోడ్ చేస్తున్నారు. అవి కాస్త క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. దీంతో రాత్రి రాత్రే పాపులర్ అవుతున్నారు. తాజాగా ఓ కుర్రాడు పేక ముక్కలతో ఏకంగా గిన్నీస్ రికార్డు సృష్టించాడు. వివరాల్లోకి వెళితే..

సాధారణంగా ఎవరైనా ఏదైనా అందరూ హర్షంచే ప్రయోగం చేయాలనుకుంటే.. గాల్లో పేక మేడలు కడుతున్నావా అంటూ హేళనగా మాట్లాడుతుంటారు. కానీ ఓ కుర్రాడు నిజంగా పేక ముక్కలతో ఏకంగా గిన్నీస్ రికార్డే సృష్టించాడు. ఈ ఘనత సాధించిన కుర్రాడి వయసు పదిహేడు సంవత్సరాలు. కోల్‌కొతాకు చెందిన అర్నవ్ డాగా.. స్థానిక పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి ఎన్నో సృజనాత్మక ప్రయోగాలు చేస్తూ అందరిచే శభాష్ అనిపించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పేక ముక్కలతో ఓ బిల్డింగ్ కట్టాడు అర్నవ్.



ఓ వైపు స్కూల్లో పాఠాలు చదువుతూ.. హూంవర్క్ చేస్తూ ఇంట్లో ఉన్న పేక ముక్కలతో ఏదైనా వినూత్న ప్రయోగం చేయాలని అనుకున్నాడు అర్నవ్. ఈ క్రమంలోనే పేక ముక్కలతో చిన్న చిన్న మేడలు కడుతూ ప్రాక్టీస్ చేస్తూ వచ్చాడు. గత ఏడాది రికార్డు కోసం ప్రయత్నించి విఫలం అయ్యాడు. కానీ పట్టువదలకుండా పేక ముక్కలతో 11 అడుగులకు పైగా ఎత్తు, 16 అడుగుల వెడల్పు, 40 అడుగుల పొడవుతో నాలుగు నిర్మాణాలు ది అతిపెద్ద నిర్మాణం కట్టి రికార్డు క్రియేట్ చేశాడు. దీనికోసం ఏకబిగిన 41 గంటల పాటు శ్రమించినట్లు అర్నవ్ తెలిపాడు.



గతంలో పేక ముక్కలతో బ్రయాన్ బెర్గ్ అనే వ్యక్తి 34 అడుగుల 1 అంగుళం పొడవు, 9 అడుగుల 5 అంగుళాల ఎత్తు, 11 అడుగుల 7 అంగుళాల వెడల్పుతో మూడు మకావు హూటళ్ల ప్రతిరూపాలు క్రియేట్ చేసి రికార్డు సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు అర్నవ్ రూపొందించిన పేక మేడలతో బ్రయాన్ రికార్డు చెరిగిపోయింది. ప్రస్తుతం అర్నవ్ చేసిన పేక మేడలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

గీతలు



కులం లేదు
మతం లేదు
వాడొక గీత గీశాడు
అందులో నిన్ను నన్ను తిప్పుతున్నాడు
ఇంకొకడు మరో గీత గీశాడు
అది నచ్చి నువ్వా బాట వెళ్తే
ఈ బాటలో నాతో ఇంకొందరు
ఆ బాటలో నీతో మరికొందరు
ఆ గీతకి లేని గొప్పని నువ్వంటగడితే
ఈ గీతకి లేని మహిమను నేను వంటబట్టిచ్చాను
ఆ కొందరు ఈ కొందరు వంత పాడారు
నా దారి గొప్పంటే నా దారి గొప్పంటు
నీ గీత కంటే నా గీత గొప్పంటు
నువ్వో కత్తి నేనో కత్తి
ఆ కొందరొక కర్ర ఈ కొందరొక కర్ర
గిరి గీసుకు బతికే బతుకుల్లో పొట్లాట
సర్కస్ జంతువుల్లా
ఎవడో చూపించిన రింగు దారిలోనే
దూకుల్లాటజి
నిన్ను చూసి నీ కొందరు
నన్ను నా చూసి నా కొందరు
నువ్వు నేను
ఆ గీత గీసిన వాడిని దేవుణ్ణి చేసి
స్వేచ్ఛా జీవితానికి సంకెళ్ళేసి
దేనికోసమో తెలియని పోరాటం చేస్తూ చస్తున్న
ఏదో ఒక జాతి కానీ జాతి మనుషులం
మనుషులం......!!

- సురేంద్ర, 9346704966

ఓటే వజ్రాయుధం



భారత రాజ్యాంగం
సర్వ మానవాళికి ఓటు హక్కు
కల్పించడం గొప్ప అవకాశం

గన్ను- పెన్ను కన్న బలమైనది ఓటు
ఓటు వేసే ముందు ఒక ఇంత ఆలోచించు
ఒనరు-నెనరుతొ ఒడిసిపట్టి
సరైన వ్యక్తికి ఓటు వేద్దాం


నేడు కుటుంబ పాలనకు
పట్టం కడుతున్నారు
వర్గ రాజకీయంతో వల విసురుతున్నారు
వలలో చిక్కిన చేపల కాకుండా
వల విసిరే చేయిని పసిగట్టి
ఓటు అనే వజ్రాయుధంతో
సమాధానం ఇద్దాం

పూటకో పార్టీ మార్చే నాయకులు
స్వార్థంతో అధికార దాహంకై
ఆరాటపడుతున్నారు
గెలిపే ముఖ్యమని ప్రజల శ్రేయస్సు
మరుస్తున్నారు

ఇక చెల్ల వ్ ఈ కథలు
పనిచేసే వాడికే పట్టాభిషేకం

ఆర్కల రాజేష్, 9177909700

నడిచే కాగడా



మనసు ఒంటరి తనాన్ని కోరుతుంది
గోడమీద బల్లిలా మాటేసిన పులిలా
మెదడు ఆలోచన గుహల్లోకి జారుతూ
మరేదో ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది
నన్ను స్వతంత్రున్ని చేస్తుంది
సామూహిక సంకెళ్ళ విముక్తిన్ని చేస్తుంది

నిశ్శబ్దం!
చెవిటి చెవులకు గుండె శబ్దాన్ని వినిపిస్తుంది
వడగాల్పుల ఊపిరి ఛాతిని పలకరిస్తుంది
నాలో ప్రశ్నల రణం ప్రభంజనం
పుట్టిస్తుంది
సందేహాల శిలలపై నివృత్తిని పరిష్కరిస్తుంది

నిశ్శబ్దమ్!
నిన్నటి నన్ను ఎదురుగా నిలబెడుతుంది
నా ఎదుగుదలను నిలదీస్తుంది
సమాధి స్థితినని పరిహాసిస్తుంది
భవిష్యత్తును ఛాతిమీద
చెమట చుక్కైగర్జిస్తుంది

నిశ్శబ్దం!
నన్ను నాకు పరిచయం చేస్తుంది
నా ఆశయాన్ని వెన్ను తట్టి గుర్తు చేస్తుంది
నేను నడిచే కాగడానని గుర్తుచేస్తుంది

- శివయ్య, 9676097519
సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్